Pubilshed from Tirupathi
PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




తిరుపతి TIRUPATHI | సంపుటి : 01 | సంచిక : 146 | శనివారం | ఫిబ్రవరి 7, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ
Vol.No : 01 | Issue No :146 | Saturday | 7 FEBRUARY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## కలలు కనకపోవడం నేరం

» మోడీ



న్యూఢిల్లీ : కలలు కనకపోవడం నేరం అని ప్రధాని మోడీ విద్యార్థుల కు చెప్పారు. పెద్ద కలలు కనాలి. ఆ కలల సాకారం చేసుకోవడానికి కార్యాచరణ ఉండాలని మోడీ విద్యార్థులకు సూచించారు.

సిబిఎస్ఇ, ఐఎస్సిఇ, ఇతర బోర్డ్ ఎగ్జామ్స్ సమీపిస్తున్న తరుణంలో 'పరీక్షా పే చర్చ' 9వ ఎడిషన్ సందర్భంగా మోడీ ఎగ్జామ్ వారియర్స్‌తో సంభాషించారు. మోడీతో వివిధ రాష్ట్రాల విద్యార్థులు ముచ్చటించారు. గుజరాత్‌లోని దేవ్‌మోగ్రా, కోయంబత్తూరు, రారుపూర్, గౌహతిల నుంచి వచ్చిన విద్యార్థులతో ఆయన సంభాషణలు జరిగాయి.

2 లో

## గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్..

» ముగ్గురు మావోయిస్టులు మృతి



ఛతీస్‌గఢ్ : మహారాష్ట్ర- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని గడ్చిరోలిలో మరోసారి ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. గురువారం నుంచి భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరుగుతున్న ఈ ఎదురుకాల్పుల్లో ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఎన్‌కౌంటర్ గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రికార్డుల ట్యాంపరింగ్‌కు ప్రయత్నిస్తే జైలుకే



### భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీ

- 2027 డిసెంబరు నాటికి అందరికీ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకం
- 14 విశిష్ట భద్రతా ఫీచర్లతో పాస్ పుస్తకం.
- తాడేపల్లి వద్ద హెలిపాడ్ కోసం ప్రైవేటు భూమిని 22ఏలో పెట్టారు
- కర్నూలు జిల్లా కలుగొట్లలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో సీఎం చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి/కర్నూలు : ఆంధ్రప్రదేశ్‌ను భూవివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. 2027 డిసెంబరు నాటికి సర్వే పూర్తి చేసి రాష్ట్రంలో రైతులు, భూ యజమానులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. శుక్రవారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని కలుగొట్ల గ్రామంలో మీ భూమి- మీహక్కు కింద పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. భవిష్యత్ లో ఎవరూ ట్యాంపరింగ్ చేయకుండా, ఒక్క పైసా అవినీతికి తావు లేకుండా రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్ తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎవరైనా ట్యాంపరింగ్ కు ప్రయత్నిస్తే నేరుగా జైలుకే వెళతారని, అవసరమైతే పీడీ యాక్టు కింద కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ...మీ భూమికి భద్రత కల్పించడం నాకు ఆనందాన్నిస్తోంది. భూమి ఆస్తి ఒక్కటే కాదు..అది మన జీవనాధారం. కుటుంబానికి భద్రత. భవిష్యత్‌కు నమ్మకం. కూటమి ప్రభుత్వం భూమి- నీరు- సాగుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది.

⏭ వివరాలు 2లో..

## లోక్‌సభలో గందరగోళం..

### సోమవారానికి వాయిదా..!



న్యూఢిల్లీ : లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలతో సభ సోమవారానికి వాయిదా పడింది. గురువారం ప్రధాని మోడీ రాజ్యసభలో చేసిన విమర్శలపై ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. లోక్‌సభలో రాహుల్‌గాంధీని ఎందుకు మాట్లాడ నివ్వడం లేదని వారు ప్రశ్నించారు. ఈరోజు సభ ప్రారంభం అయిన కొద్ది నిమిషాలనే 12 గంటలకు వాయిదా పడింది.

## మనకెందుకులే అనుకోవద్దు..

### ప్రతి భక్తుడిపై ధార్మిక బాధ్యత ఉంటుంది : పవన్ కల్యాణ్

» హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు మౌనం వీడాలని పవన్ పిలుపు » కేవలం భక్తులుగా కాకుండా ధర్మ సంరక్షకులుగా ఉండాలన్న డిప్యూటీ సీఎం » కులం, ప్రాంతం వేరైనా మన ధర్మం ఒక్కటేనని వ్యాఖ్య » మన విశ్వాసాలను కాపాడుకోవడమంటే ఇతర మతాలకు వ్యతిరేకం కాదని స్పష్టీకరణ



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

ప్రతి భక్తుడిపై ధార్మిక బాధ్యత ఉంటుందని, హిందూ దేవుళ్లను, ధర్మాన్ని కించపరిచినప్పుడు మౌనంగా ఉండకుండా తమ గళాన్ని వినిపించాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. సగటు హిందువు మనస్తత్వంలో మార్పు రావాలని, భయంతో లేదా సౌలభ్యం కోసం మౌనంగా ఉండే ధోరణిని వీడాలని ఆయన సూచించారు. దేవుడిపై భయం, విశ్వాసంపై గౌరవం ఉన్నప్పటికీ, మన ధర్మాన్ని ఎవరైనా దురుద్దేశంతో అపహాస్యం చేసినప్పుడు కేవలం వ్యక్తిగతంగా బాధపడి, కర్మకు వదిలేసి ముందుకు సాగే అలవాటు మారాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పవన్ కల్యాణ్ తన అభిప్రాయాలను వివరిస్తూ, "మనం కులం, మతం, ప్రాంతం, భాషల పరంగా విభజనకు గురై ఉండవచ్చు. కానీ మనందరి ధర్మం ఒక్కటే, దేవుళ్లు కూడా అంతే.

2 - పేజీలో..

## బోధనాసుపత్రుల్లో హెర్బల్ గార్డెన్స్

» రోగులు, వారి సహాయకులకు ఆహ్లాదాన్ని పంచేలా..!
» వాకింగ్ ట్రాక్ తోపాటు ఇతర సౌకర్యాలు !
» స్థలాల గుర్తింపు ప్రక్రియ ప్రారంభం !



2 - పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో ఔషధ మొక్కల తోటల (హెర్బల్ గార్డెన్స్) ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. రోగులు, వారి సహాయకులకు ఆహ్లాదాన్ని పంచేలా ఈ తోటల్లో పూల, ఔషధ మొక్కలను నాటతారు అలాగే వాకింగ్ ట్రాక్, బెంచీలు, మంచినీటి సదుపాయాన్ని కల్పించేందుకు అనువైన స్థలాలను అదికారులు పరిశీలిస్తున్నారు.తొలివిడతలో డైరెక్టరేటు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) పరిధిలో ఉన్న అన్ని బోధనాసుపత్రులు, ప్రత్యేక స్పెషాలిటీ ఆసుపత్రు ల్లో పూల, ఔషధ మొక్కలతో కూడిన తోటలను ఏర్పాటచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.



## శ్రీవారి ప్రసాదాన్నే అపవిత్రం చేస్తారా..

### మంత్రి వంగలపూడి అనిత

ప్రజాభూమి ప్రతినిధి, మంగళగిరి : గత ఐదేళ్ల జగన్ మోహన్ రెడ్డి పాలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక పీడకలని, అడుగడుగునా కల్తీకి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందని హోం మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు లాగా జగన్ "కల్తీ రిక్రూట్‌మెంట్ బోర్డు" (ఖ=దీ) అనే వ్యవస్థను స్థాపించి దానికి ఆయనే అధ్యక్షుడిగా వ్యవహరించారని ఆమె ఎద్దేవా చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కోవిడ్ సమయంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న జనాభాకు కల్తీ మందులు సరఫరా చేయడంతో మొదలై.. కల్తీ లిక్కర్, చివరకు సామాన్య ఇసుకలో సముద్రపు ఇసుక కలిపి విక్రయించే స్థాయికి జగన్ పాలన దిగజారిపోయింది. చివరకు విద్యా వ్యవస్థను, పరీక్షా విధానాలను కూడా కల్తీ చేసి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్నారు.

- మిగతా 2లో..



## విజయ్ రిట్ పిటిషన్‌ను కొట్టివేసిన మద్రాస్ హైకోర్టు

చెన్నై: పన్ను జరిమానా కేసులో ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కజగమ్ (టివికె) అధ్యక్షుడు విజయ్ రిట్ పిటిషన్‌ను మద్రాస్ హై కోర్టు శుక్రవారం కొట్టివేసింది. 2015 సెప్టెంబర్ 30న ఐటి అధికారులు నిర్వహించిన సోదాలను అనుసరించి మాత్రమే నటుడు విజయ్ పన్నులు చెల్లించారని, అంతకు ముందు వచ్చిన ఆదాయానికి సంబంధించి కాదని, ఐటి శాఖ విధించిన జరిమానాను రద్దుచేయలేమని జస్టిస్ సెంథిల్ కుమార్ రామమూర్తి తీర్పునిచ్చారు.

ఆదాయపన్ను చట్టం ప్రకారం నిర్దేశించిన కాల పరిమితిలోపు జరిమానా ఉత్తర్వు జారీ చేయబడిందని ఆయన తేల్చారు. 2015-16 ఆర్థిక సంవత్సరంలో అదనపు ఆదాయాన్ని స్వచ్ఛందంగా వెల్లడించినందుకు ఆదాయ పన్ను శాఖ తనకు రూ.1.50కోట్ల జరిమానా విధించడాన్ని వ్యతిరేకిస్తూ 2022లో నటుడు విజయ్ రిట్ పిటిషన్‌ను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. 2015లో వచ్చిన పులి సినిమా నిర్మాతలు, ఎస్‌కెటి స్టూడియోస్‌కు చెందిన పి.టి.సెల్వకుమార్, శిబు చెక్కుల ద్వారా రూ.16కోట్ల పారితోషకంతో పాటు రూ.4.93 కోట్ల నగదును చెల్లించారని, చెక్కు మొత్తానికి మాత్రమే పన్ను మినహాయింపు (టిడిఎస్) జమ చేశారని, నగదు లావాదేవీకి కాదని ఐటి శాఖ పేర్కొంది.

## సంపాదకీయం

### బానిస భావజాలంలో

# విమర్శల జోరు !

గతంలో వికీ లీక్స్ కూడా ఓ ఊపు ఊపింది. విదేశాల్లో ఉన్న ఊరూపేరు లేని కొందరు పనిగట్టుకుని ప్రపంచ దేశాల్లో ఉన్నవారిపై ఊకదంపుడు, ఊహాగాన కథనాలు రాస్తుంటారు. అవన్నీ పట్టుకుని మనదేశంలో నోరు పెద్దదిచేసి అరవడం కొందరు అలవాటు చేసుకున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్ పైనా దుమారం రేపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ప్రధాని పేరు పదేపదే ప్రస్తావన కు వచ్చిందని చెబుతున్న వారు అందులో ఏముందో తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. ఇదంతే ఒక ఎత్తయితే దీని కారణంగానే మోడీ అమెరికాతో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారన్న ప్రచారం చేపట్టారు. దీంట్లో రాహుల్, లెఫ్ట్ పార్టీలు ముందున్నాయి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్ లో రాహుల్ పేరు కూడా ఉంది. దానిని ఆయనగాని, ఆయనకు వంతపాడుతున్న వారు గానీ మాట్లాడడం లేదు. అందులో రాహుల్‌ను ఓ అసమర్థ నేతగా వర్ణించారు. అతను రాజకీయాలకు పనికి రాడని, అతని వల్ల ఒరిగేదేమీ లేదని తేల్చారు. దీనిని మరుగున పర్చి మాట్లాడుతున్నారు. కనీసం రాహుల్ కూడా దీనిని తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. అలాగే రాహుల్ భారత రాజకీయాల గురించి ఎప్‌స్టీన్ ఎవడు కామెంట్ చేయడానికి అన్న ప్రశ్న వేసుకోవాలి. అలాగే మిగతా వారి గురించి కూడా అతను వ్యాఖ్యానించడానికి అతని తాహతు ఏంటన్నది కూడా ముఖ్యం. ఇక ట్రేడ్ డీల్ గురించి మాట్లాడుకుంటే ట్రంప్ ఏనాడూ భారత్‌కు అనుకూలంగా వ్యవహరించ లేదు. 50శాతం సుంకాలు బాది చెవి మెలిపెట్టాడు. మాట్లాడడానికి కూడా భారత్ ప్రధానితో ఇష్టపడలేదు. అనూహ్యంగా ఆయన మారడానికి, ట్రేడ్ డీల్ కుదుర్చుకోవాలని అనుకోవడానికి కారణాలు ఉన్నాయి. ఒకటి అమెరికాలో భారత్‌కు మద్దతుగా అక్కడి నేతలు ట్రంప్‌పై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. భారత్‌తో వాణిజ్యం తెంపుకుంటే మనం మటాష్ అవుతామని అంటున్నారు. అలాగే యూరోపియన్ యూనియన్‌తో భారత్ ట్రేడ్ డీల్ కుదుర్చుకోవడంతో ట్రంప్‌కు దిక్కుతోచకుండా పోయింది. అలాంటి ట్రంప్ టారిఫ్‌లను 18శాతానికి తగ్గించి భారత్‌తో కాళ్లబేరానికి వచ్చాడు. ఇక్కడ మోడీ ఎక్కడ ట్రంప్‌కు లొంగిపోయాడో, ఎక్కడ భారత్‌ను తాకట్టు పెట్టారో కాంగ్రెస్, కమ్యూనిస్టులు చెప్పాలి. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా డీల్ కుదుర్చు కునేదే. రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్న వారికి దేశాం గురించి, ప్రపంచం గురించి తెలియదునుకోవాలి. రాహుల్ లాంటి విపక్ష నేత ఉన్నందుకు సిగ్గుపడాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో గట్టిగా వాణి వినిపించలేకపోవడం, అల్లరి చేసి బయటకు రావడం మాత్రమే తెలిసిన అసమర్థుడు రాహుల్. ఇలాంటి వారి వల్లనే దేశ ప్రతిష్టకు మచ్చగా మారుతోంది. బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం ఎంతవరకైనా వెళ్తుందని ట్రేడ్ డీల్ గురించి పదేపదే చెబుతున్న వారు సిగ్గుతో తలదించుకోవాలి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో అనేకరకాలుగా అందిరి పేర్లు ఉన్నాయి. వాటికి ఆధారాలు లేవు. ఓ వికృత వ్యక్తి, వ్యభిచారి తనకు తానుగా రాసుకున్న కథలను చూపించి అంతా అక్కసు వెళ్లగక్కుతున్నారు. ముఖ్యంగా భారత విపక్షాలు ఈ విషయంలో ముందున్నారు. ఏ సందు దొరికినా మోడీని ఆడిపోసుకోవడమే పనిగా పెట్టుకున్నారు. నిజానికి పార్లమెంటులో ప్రజల సమస్యలను ప్రస్తావించి పోరాడాలన్న పట్టుదల లేని వారంతా ఎంపిలుగా ఉన్నారు. ప్రజల డబ్బును దోచేస్తున్నారు. పన్నుల రూపంలో కట్టిన డబ్బులను దుబారా చేస్తున్నారు. ఇవన్నీ మాట్లాడడానికి సమయం ఉండదు. ఇకపోతే ఎప్‌స్టీన్ లైంగిక నేరస్తుడిగా అంగీకరించి 18 నెలలపాటు జైలు శిక్షకు గుర్తై, ప్రైవేట్ జెట్స్, ఐలాండ్స్ కొనుగోలు చేసే స్థాయికి ఎదిగిన జెఫ్రీ ఎప్‌స్టీన్ ప్రపంచ నేతలతో, కార్పొరేట్లతో సంబంధాలు నెరిపే బ్రోకర్. 2019లో రెండోసారి జైలుకు వెళ్లిన తరువాత ఆత్మహత్య చేసుకున్నాడని అమెరికా ప్రకటించింది. అయితే తమ సంబంధాలు బయటకు వస్తాయని ప్రముఖులే హత్య చేయించారన్నది అక్కడి మీడియా కథనం. జెఫ్రీ ఎప్‌స్టీన్ తనకుతాను రాసుకున్న వారి పేర్లలో మోడీ, రాహుల్, కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి, ముఖేష్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ పేర్లు ఉన్నాయని సమాచారం. మరి వీరందిరికి సంబంధించి అందులో ఏముందో ఎవరికీ తెలియదు. ఆ సందర్భంగా జరిపిన ఇ మెయిల్స్‌లో పదేపదే ప్రధాని పేరు ప్రస్తావనకు రావడం తదితర అంశాలపై ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత కేంద్రానిదే అంటూ చిలకపలుకులు పలుకుతున్న వారికి రాజకీయ నిబద్ధత లేదనుకోవాలి. 2014 జూన్ నుంచి 2017 మే మధ్య ఎప్‌స్టీన్‌తో అనేకసార్లు మెయిల్స్, చాట్స్ చేయడంతోపాటు మూడుసార్లు స్వయంగా కలిశారు. టెక్నాలజీ అభివృద్ధి కోసం, ఆ రంగంలో ప్రముఖులతో సంబంధాల కోసమే సంప్రదించానని, అతను నేరస్తుడని తెలీదని పురి చెబుతున్నారు. అప్పటికే ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైన క్రిమినల్ గురించి ఐఎఫ్ఎస్ మాజీ అధికారికి తెలియదనడం బుకాయింపున అంటున్నారు. అయితే అందులో బిల్‌గేట్స్, ట్రంప్, క్లింటన్, హిల్లరీ క్లింటన్ ఇలా ఎందరో ప ఏర్లు ఉన్నాయి. అప్పట్లో ఏదో సందర్భంలో అతనిని కలిసే ఉంటారు. అంతమాత్రాన అతనో సచ్ఛీలుడిగా, అతనికి పెద్ద హోదా ఆపాదించి మనలను మనం చిన్న చేసుకోవడం దారుణం. 2017 జులైలో ప్రధాని మోడీ ఇజ్రాయిల్‌లో పర్యటించడం మినహా మిగతాదంతా అబద్ధమని, ఆ నేరస్తుడి కల్పనలని పేర్కొంటూ కేంద్రం ఖండించింది. జెఫ్రీ ఎప్‌స్టీన్ ఇ మెయిల్స్‌కు సంబంధించిన అంతర్జాతీయ కథనాలపై స్పందించడం సరికాదు. ఎవరికి వారు ఏదో ఊహించుకుని ఎప్‌స్టిన్‌ను ఆకాశానికి ఎత్తడం, అతనో దేవదూతగా భావించడం దుర్మార్గం. ఒక లైంగిక వ్యభిచారి అయిన ఎప్‌స్టిన్ గురించి తెలుసుకుంటే మంచిది. ట్రంప్, బిల్ క్లింటన్ మొదలు ప్రపంచవ్యాప్తంగా అనేకమంది ప్రముఖుల చీకటి కోణాలను వెలుగులోకి వచ్చాయని అనుకోవడం కూడా అంతే పొరపాటు. ఇలాంటి కథనాలను వండివార్చే లెఫ్ట్ నేతలు దేశం గురించి ఆలోచిస్తే మంచిది. ముందుగా రాహుల్ పేరు ఎందుకు ప్రస్తావనకు వచ్చిందో నిలదీస్తే మంచిది. మోడీని నిందించాలనుకుంటే పార్లమెంటులో నిలదీయండి. అతని నిర్ణయాలను తిప్పికొట్టండి. పార్లమెంటులో మాట్లాడడం చేతకాని నేతలంతా జెఫ్రీ ఎప్‌స్టీన్ అనే ఓ వ్యభిచారి కథనాలకు ప్రాధాన్యం ఇవ్వడం, అదికూడా అతను ఈ భూమ్మీద లేడు కనక వివరాలు ఇవ్వలేడు కనుక బురదజల్లడం సరికాదు.

### కలలు కనకపోవడం

# నేరం : మోడీ

కలలు కనకపోవడం నేరం. కచ్చితంగా కలలు కనాలి. కానీ కలల్ని అనుకుంటే సరిపోదు. దానికితగ్గట్టుగా కార్యాచరణ ఉండాలి. జీవితంలో ప్రతిదానిలో సమతుల్యత ఉండాలి. మీరు ఒకవైపే వంగి ఉంటే కచ్చితంగా పడిపోతారు' అని మోడీ అన్నారు. నైపుణ్యాలు రెండు రకాలు. జీవిత నైపుణ్యాలు, వృత్తి నైపుణ్యాలు. ఎవరైనా దేనిపై దృష్టి పెట్టాలని నన్ను అడిగతే.. రెండింటిపై దృష్టి పెట్టమని చెబుతాను. ఇవి రెండు ఒకదానికొకటి ముడిపడి ఉంటాయి. అధ్యయనం చేయకుండా, గమనించకుండా, జ్ఞానాన్ని అన్వయించకుండా ఏదైనా నైపుణ్యాన్ని సంపాదించచ్చా? నైపుణ్యం ప్రారంభం జ్ఞానంతోనే.. దాని ప్రాముఖ్యతను తక్కువ అంచనా వేయలేము అని ప్రధాని విద్యార్థులకు సలహానిచ్చారు. విద్యను భారంగా భావించకూడదు. ఇందులో చొరవ, ప్రమేయం ఉండాలి. చిన్న చిన్న చదువులు విజయాన్ని అందివ్వవు. జీవితం కేవలం పరీక్షల గురించి కాదు. విద్య మన అభివృద్ధికి ఒక మాధ్యమం మాత్రమే. మార్కులపై మాత్రమే దృష్టి పెట్టకుండా.. ప్రతి ఒక్కరూ తరగతి గదులు, పరీక్షలకు మించి జీవితంలో మెరుగుదలపై దృష్టి పెట్టాలి. కొన్నిసార్లు ఉపాధ్యాయులు పరీక్షలకు ముఖ్యమైన వాటిని మాత్రమే బోధిస్తారు. కానీ మంచి ఉపాధ్యాయుడు ప్రతిదీ బోధిస్తాడు. మొత్తం మెరుగుదలపై దృష్టి పెడతాడు అని మోడీ అన్నారు.

ఈ సందర్భంగా అంధుల మహిళా క్రికెట్ టీమ్ సభ్యులను కలిసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. 'వారికి ఇళ్లు లేవు. వారు అంధులు. అయినప్పటికీ వారు ఆడటం నేర్చుకుని, వారి వైకల్యం ఉన్నప్పటికీ ఈ స్థాయికి చేరుకున్నారు. నేను వారి కథలు విన్నప్పుడు నా కళ్లలో నీళ్లు తిరిగాయి' అని ఆయన అన్నారు. కంఫర్ట్ జోన్ జీవితాన్ని రూపొందిస్తుందనే భ్రమలో మనం ఉండకూడదు. మనం ఎలా జీవిస్తామో దాని ద్వారా జీవితం ఏర్పడుతుంది. 2047 నాటికి మీరందరూ 35 -- 40 సంవత్సరాల మధ్య ఉంటారు. వికసిత్ భారత్‌ను నిర్మించడానికి నేను ఎవరి కోసం కష్టపడి పనిచేస్తున్నాను? మీరు కూడా దాని కోసం పని చేయకూడదా? అని అడిగారు. అలాగే దేశీయ తయారీకి మద్దతు ఇవ్వాలని యువ భారతీయులకు పిలుపినిచ్చారు. మనం భారతీయ ఉత్పత్తులను కొనుగోలు చేసి ఉపయోగించాలి అని నొక్కి చెప్పాలని ఆయన అన్నారు. గతేడాది సెప్టెంబర్ 17కి నాకు 75 సంవత్సరాలు పూర్తయ్యాయి. నాకు ఇంకా 25 సంవత్సరాలు మిగిలి ఉన్నాయి. నేను గతాన్ని లెక్కించను. మిగిలిఉన్నదాన్ని లెక్కించను. నేను ఎల్లప్పుడూ రాబోయే వాటిపై దృష్టి పెడతాను. విద్యార్థులు గత వైఫల్యాల గురించి ఆలోచించకుండా భవిష్యత్తు అవకాశాలపై దృష్టి పెట్టాలని మోడీ విద్యార్థులను కోరారు.

### రికార్డుల ట్యాంపరింగ్‌కు

# ప్రయత్నిస్తే జైలుకే

వివాదాలు లేని భూములు, పుష్కలంగా ప్రతి ఎకరాకు నీరు, లాభాలు తెచ్చిపెట్టేలా సాగును ప్రోత్సహించటమే లక్ష్యాలుగా పెట్టుకుని పనిచేస్తున్నాం. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వడమే నా జీవితాశయం. కర్నూలు జిల్లాలో పశ్చిమ తాలూకాకు నీరు అందిస్తే రాష్ట్ర మంతటా నీరు ఇచ్చినట్టే. వారసత్వంగా వచ్చిన ఆస్తిపై వేరే వారి ఫొటోలు వేయడమేంటని గత ఎన్నికల్లో నేను ప్రశ్నించాను. గత పాలకులు తప్పుడు విధానాలతో ప్రజలను బానిసలు చేయాలని కుట్ర చేశారు. లోపభూయిష్టమైన ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని తెచ్చారు. ప్రజల జుట్టు వాళ్ల చేతుల్లో పెట్టుకుని ఆడించాలని చూశారు. పట్టాదారు పాసు పుస్తకాలపై, పొలం సరిహద్దు రాళ్లపై వారి ఫొటోలు, పేర్లు ముద్రించుకున్నారు. వాళ్లు అడిగిన భూములు ఇవ్వకపోతే 22 ఏలో పెట్టారు. కక్ష తీర్చుకోవడానికి అన్ని ఆయుధాలు ఉపయోగించారు. ప్రజలను భయభ్రాంతులను చేసేందుకు పులివెందుల నుంచి మనుషులను తెచ్చుకున్నారు.

రీ సర్వే పేరుతో రూ.700 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారు. పట్టాదారు పాసు పుస్తకాలపై ఫొటోలు వేసుకోవడం శాడిజం కాదా? లక్షల ఎకరాల ప్రైవేటు భూములను ప్రభుత్వ భూములుగా మార్చేశారు. రికార్డులు తారుమారు చేశారు. తాడేపల్లి ప్యాలెస్ పక్కన హెలీప్యాడ్ కోసం..70 ఏళ్లుగా పక్కా డాక్యుమెంట్లు ఉన్న భూమిని ఒక వ్యక్తి దగ్గర బలవంతంగా తీసుకుని ప్రభుత్వ భూమిగా మార్చేశారు. ఇదేమని అడిగితే 22 ఏలో పెట్టి వివాదం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల వద్ద నుంచి వస్తున్న ఫిర్యాదుల్లో 80 శాతం పైగా అర్జీలు రెవెన్యూ పరమైనవే వస్తున్నాయి. రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించి ఏమీ తెలీనట్టు గత ఐదేళ్లు బ్రహ్మాండంగా పాలన చేసినట్టు మాట్లాడుతున్నారు. మీరు సమర్థవంతంగా పని చేస్తే ఇన్ని సమస్యలు ఎలా వచ్చాయి? నేను నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యాను. నా జీవితంలో ఇలాంటి భూ సమస్యలు ఎప్పుడూ చూడలేదని" సీఎం చంద్రబాబు అన్నారు.

**పైసా అవినీతి లేకుండా పాస్ పుస్తకాల పంపిణీ**

"అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేశాం. భవిష్యత్ లో ఎవరూ ప్రజల భూమిపై కన్ను వేయకుండా భద్రత కల్పిస్తున్నాం. ప్రతీ పాస్ పుస్తకానికి ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్, యూనిక్ నెంబర్ ఉంటుంది. ఎవరైనా సరే ఈ క్యూఆర్ కోడ్ ద్వారా భూమి వివరాలను వెంటనే తెలుసుకోవచ్చు. మీ పాసు పుస్తకంలో ఉన్న క్యూఆర్ కోడ్ ను మీ ఫోన్ ద్వారా స్కాన్ చేస్తే అందులో వచ్చే మ్యాప్ మిమ్మల్ని నేరుగా మీ పొలం వద్దకు తీసుకు వెళుతుంది. డాక్యుమెంట్ల వివరాలను ట్యాంపర్ చేయకుండా బ్లాక్ చైన్ లాంటి పటిష్ట వ్యవస్థను తెస్తున్నాం. ప్రజల ఆస్తులకు భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత. మీ రికార్డులన్నీ మీ అనుమతితోనే చేస్తున్నాం. ముందుగా డ్రాఫ్ట్ పట్టా దార్ పాస్‌బుక్ జారీ చేసి అందులో వ్యక్తిగత వివరాలు, భూమి వివరాలు సరిగ్గా ఉన్నాయో, లేవో భూ యజమానులు నిర్ధారించుకునే అవకాశం ఇచ్చాం. వఖ్జ ధృవీకరణ తప్పనిసరిగా తీసుకుంటున్నాం. దీంతో తప్పులు దొర్లేందుకు వీలుపడదు. పైసా అవినీతి లేకుండా పట్టాదారు పుస్తకాలు ఇస్తున్నాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు గ్రామాల చొప్పున రాష్ట్రంలో మొత్తం 279 గ్రామాల్లో ముందుగా పంపిణీ చేపట్టాం. ప్రస్తుతం 1,16,870 డ్రాఫ్ట్ పాస్ బుక్స్ సిద్ధంగా ఉన్నాయి. వీటిలో 91,038 డ్రాఫ్ట్ పాస్ బుక్స్ వఖ్జ కూడా పూర్తయ్యింది. కర్నూలు జిల్లాలోని 13 గ్రామాల్లో 8,347 మందికి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నాం. కలుగట్ల గ్రామంలో 1,178 కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేసుకుంటున్నాం. ఇప్పటివరకూ 37 లక్షల 40 వేల పట్టా దారు పాస్ పుస్తకాలు సిద్ధమయ్యాయి. ఇందులో 19 లక్షలు లక్షలు ఇప్పటికే పంపిణీ చేయగా..18 లక్షల 40 వేలు ఏప్రిల్ లోగా పంపిణీ చేస్తాం. ఇది కాకుండా 9,500 గ్రామాల్లో సర్వే చేయాలి. అవి చేస్తే 60 లక్షల మందికి కొత్తగా పాస్ పుస్తకాలు ఇచ్చే అవకాశం వస్తుంది. 2027 డిసెంబర్ నాటికి ప్రతి ఒక్కరికీ పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. జాయింట్ ఎల్పీఎంల విషయంలో వివాదాలు పరిష్కరించుకోవాలని" ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

**సీమలో ప్రాజెక్టులు టీడీపీ ఘనతే**

"రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల ఘనత టీడీపీదే. హంద్రినీవా, గాలేరు-నగరి, తెలుగుగంగ సహా అనేక ప్రాజెక్టులు రావడానికి నాడు తెలుగుదేశం పార్టీ చూపిన చొరవే కారణం. తెలుగుగంగ సీమను సస్యశ్యామలం చేయడంతో పాటు చెన్నై దాహార్తి తీరుస్తోంది. నదుల అనుసంధానం చేసి సీమను సస్యశ్యామలం చేస్తాము. అనంతపురం జిల్లాలో నీటి సంరక్షణకు మేము తీసుకున్న చర్యలతో ప్రధాని మోదీ మన్ కీ బాత్ లో ప్రత్యేకంగా ప్రస్తావించారు. సీమను హార్టికల్చర్ హబ్ గా తయారుచేస్తున్నాం.

దేశంలో ఎక్కువ పండ్లు పండేది రాయలసీమలోనే. రాష్ట్రంలో 400 లక్షల మెట్రిక్ టన్నుల పండ్లు ఉత్పత్తి అయితే అందులో 220 లక్షల మెట్రిక్ టన్నులు సీమ నుంచే వస్తున్నాయి. రాబోయే రోజుల్లో 500 లక్షల మెట్రిక్ టన్నుల పండ్లు ఉత్పత్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వంలో 8 సార్లు చార్జీలు పెంచారు. రూ. 32 వేల కోట్ల మేర విద్యుత్ భారాన్ని మోపారు. రూ. 1.20 లక్షల కోట్ల అప్పు చేశారు. కూటమి ప్రభుత్వం భవిష్యత్ లో కరెంటు చార్జీలు పెంచబోదని హామీ ఇస్తున్నాను. నేనూ రాయలసీమలోనే పుట్టాను. ఎన్టీఆర్ కూడా సీమ ముద్దు బిడ్డే. మూడేళ్లలో కడప స్టీల్ ప్లాంట్ పనులు పూర్తి చేసే బాధ్యత నాది. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులు పెడుతున్నాం. సీమలో స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్, ఆటో మొబైల్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వస్తున్నాయని" ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**సాగునీటి రంగానికి మా మొదటి ప్రాధాన్యత**

"2014 -19 మధ్య సాగునీటి రంగానికి రూ. 68 వేల కోట్లు ఖర్చు చేశాం. గత పాలకులు పోలవరం ప్రాజెక్టు పాలిట శనిలా దాపురించారు. అసమర్థత, నిర్లక్ష్యంతో రూ. 440 కోట్ల విలువైన డయాఫ్రాం వాల్ దెబ్బతింది. దీని కోసం అదనంగా రూ. 1000 కోట్లు ఖర్చయింది. సమయం కూడా వృథా అయ్యింది. 2027లో పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తాం. పట్టి సీమ ద్వారా కృష్ణాడెల్టాకు గోదావరి నీరిచ్చి, శ్రీశైలం నీటిని సీమకు మళ్లించాం. పదేళ్లుగా సీమలో కరువు లేకపోవటానికి మా దూరదృష్టే కారణం. నీరుంది కాబట్టే కియాలాంటి పరిశ్రమలు వచ్చాయి. మచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టులు ఉంచుకుని రాయలసీమ లిఫ్ట్ పేరుతో నాటకాలు ఆడారు. కర్నూలు జిల్లాకు నీరిచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. రాజోలి బండ, గురు రాఘవేంద్ర, వేదవతి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. తుంగభద్ర డ్యామ్ నుంచి వచ్చే నీరు కర్నూలు జిల్లా ఉపయోగించుకుంటే నీటి సమస్య చాలా వరకూ తీరుతుంది. ఎమ్మిగనూరులో టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఇది వస్తే 2 వేల మంది చేనేతలకు ఉపాధి లభిస్తుంది. గాజుల దిన్నె పూర్తి చేస్తాం. రూ.138 కోట్లతో ఎమ్మిగనూరు బైపాస్ రోడ్డు నిర్మాణానికి కేంద్రం అంగీకరించింది. ఎమ్మిగనూరు, ఆదోని మీదుగా రైల్వే లైన్లపై దృష్టి పెడతాం. సీమలో 120 ప్రాజెక్టులకు అనుమతి ఇస్తే గత పాలకులు అన్నిటినీ రద్దు చేశారని" ముఖ్యమంత్రి తెలిపారు.

**శ్రీవారి లడ్డూ తయారీలో రసాయనాలు :**

"అత్యంత పవిత్రమైన శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో రసాయనాలతో తయారు చేసిన నెయ్యిని వాడారు. నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డు ఇచ్చిన నివేదికతో మేం మాట్లాడుతుంటే.. సీబీఐ క్లీన్ చిట్ ఇచ్చిందని చెప్పుకుంటున్నారు. రసాయనాలు కలిసినట్టు నివేదికలో ఉందని వాళ్ల బాబాయ్ కూడా మాట్లాడుతున్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే టీటీడీ నుంచే ప్రక్షాళన మొదలుపెట్టాం. గత పాలకుల హయాంలో తయారు చేసిన లడ్డూకి ఇప్పటి లడ్డూ ప్రసాదానికి నాణ్యతలో ఎంతో వ్యత్యాసం ఉంది. శ్రీశైలంలోనూ రసాయనాలు వాడి ప్రసాదం కల్తీ చేశారు. తప్పు చేసి నన్ను క్షమాపణ చెప్పమంటున్నారు. పరామర్శల పేరుతో గుంటూరు వెళ్లేందుకు 6 గంటలు రోడ్డు బ్లాక్ చేసి మరే వాహనాలు వెళ్లకుండా ఇబ్బందులు పెట్టారు. గతంలో కాన్వాయ్ కింద సింగయ్య అనే వ్యక్తిని తొక్కించి చంపారు. బంగారుపాళ్యంలో మామిడి కాయలను కింద పడేసి బల ప్రదర్శనకు దిగారు. బలప్రదర్శన ఎన్నికల సమయంలో చేయాలి. ఇలాంటి వారిని ఎలా ఎదుర్కోవాలో నాకు తెలుసు. ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోను. శాంతిభద్రతల నిర్వహణలో కఠినంగా ఉంటాను. ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేయటంతో పాటు ప్రతీ రైతునూ ఆదుకుంటాం. ఉల్లికి రేటు లేకపోతే హెక్టారుకు రూ.50 వేల చొప్పున చెల్లించాం. మామిడి, కోకో పొగాకు లాంటి పంటలకూ సబ్సీడీ ఇచ్చి ఆదుకున్నాం." అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మనకెందుకులే అనుకోవద్దు...



మన విశ్వాసాలను, ధర్మాన్ని ఉద్దేశపూర్వకంగా అవమానించినప్పుడు మన బాధను తెలియజేయడం మనందరి కర్తవ్యం. ఇలాంటి కీలక సమయాల్లో పాటించే మౌనం సమిష్టి చైతన్యాన్ని బలహీనపరుస్తుంది" అని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ కేవలం భక్తులుగా మిగిలిపోకుండా, తమ విశ్వాసాలకు స్పృహతో కూడిన సంరక్షకులుగా కూడా వ్యవహరించాలని ఆయన కోరారు. హిందూ ధర్మాన్ని రక్షించుకోవడమంటే ఇతర మతాలకు వ్యతిరేకంగా ఉండటం కాదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తమ సొంత విశ్వాసాలను, సంప్రదాయాలను కాపాడుకోవడం మాత్రమేనని ఆయన వివరించారు. హిందువులు తమ ధార్మిక బాధ్యతను గుర్తించి, సోమరితనం వీడి, తమ విశ్వాసాల పరిరక్షణకు సమిష్టిగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మార్పు ద్వారానే హిందూ ధర్మం యొక్క గౌరవాన్ని కాపాడుకోగలమని ఆయన ట్వీట్ చేశారు.

### లోక్‌సభలో

# గందరగోళం..

ప్రతిపక్ష ఎంపీలు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానాలను స్పీకర్ తిరస్కరించారు. పలువురు సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. ప్రతిపక్ష సభ్యులకు స్పీకర్ ఓంబిర్లా నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వారు వినిపించు కోలేదు. దీంతో స్పీకర్ సోమవారానికి వాయిదా వేశారు.లోక్‌సభలో ఈ బడ్జెట్ సెషన్‌లో ఇప్పటికే 19 గంటల 13 నిమిషాల సమయం వృథా అయ్యిందని స్పీకర్ తెలిపారు. కాగా పార్లమెంట్‌లో తొలి విడత బడ్జెట్ సమావేశాలు ఈ నెల 13తో ముగియనున్నాయి. మార్చి 9న రెండో విడత సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 9 నుంచి లోక్‌సభలో బడ్జెట్‌పై చర్చ జరుగనుంది.



# బోధనాసుపత్రుల్లో హెర్బల్ గార్డెన్స్

డీఎంఈ పరిధిలో ఉన్న అన్ని బోధనాసుపత్రులు, విశాఖలోని స్విమ్స్, ఈఎన్టి, తిరుపతిలోని మెటర్నటీ ఆసుపత్రి, పలాసలోని కిడ్నీ రీసెర్చి ఇన్స్టిట్యూటు, ఇతర ప్రత్యేక ఆసుపత్రుల్లో ఔషధ మొక్కల తోటల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ కూడా ఈ తోటల ఏర్పాటులో భాగస్వామ్యం కానుంది.

**తులసి, ఆమ్లా, ఇతర ఔషధ మొక్కలు!**

ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న సలాల లభ్యత అనుసరించి తులసి, ఆమ్లా, బిల్వపత్ర, మునగ, అశ్వగంధ, రోస్మేరి, రణపాల, కలబంధ (ఆలోవెరా), అశోక, పసుపు, బ్రహ్మి వంటి ఔషధ మొక్కలను నాటతారు కనిష్ఠంగా 15 నుంచి 40 రకాల మొక్కలను తోటల్లో పెంచేందుకు వీలుంది కనీసం అర ఎకరా వరకు స్థలం అందుబాటులో ఉంటే దానిని తోటగా తీర్చిదిద్దుతారు. వీటిల్లో రోగులు నడిచేందుకు వాకింగ్ ట్రాకింగులను ఏర్పాటుచేస్తారు. ఇన్పషంట్లుగా ఉన్న వారితో ఉండే సహాయకులు కాసేపు ఈ తోటల్లో సేదదీరే విధంగా ఏర్పాట్లు చేయనున్నారు. వైద్య విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని కూడా ఈ తోటల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటు న్నామని ఔషధ, సుగంధ మొక్కల బోర్డు ముఖ్య కార్య నిర్వహణాధికారి ఆవుల చంద్రశేఖర్ తెలిపారు ఈ తోటల ఏర్పాటుకు దాతల నుంచి ఆర్థిక సహకారం కూడా తీసుకోనున్నారు. ఇటీవల జరిగిన డిపార్ట్మెంట్ రివ్యూ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఔషధ మొక్కల తోటల ఏర్పాటు పై ఆదేశాలు ఇచ్చారు.

### శ్రీవారి ప్రసాదాన్నే

# అపవిత్రం చేస్తారా..

ఆ మనిషే ఒక కల్తీ, ఆయన పాలనే ఒక కల్తీ అని మండిపడ్డారు. కోట్లాది మంది భక్తుల సెంటిమెంట్ అయిన తిరుమల లడ్డూ ప్రసాదానికి వాడే నెయ్యిని కల్తీ చేయడం ద్వారా జగన్ ప్రభుత్వం మహా పాపానికి ఒడిగట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ జరగలేదని బుకాయిస్తున్న వైకాపా నాయకులకు ఆమె నాలుగు కీలక నివేదికలను సవాల్‌గా విసిరారు. 2022లోనే వైవీ సుబ్బారెడ్డి చైర్మన్‌గా ఉన్నప్పుడు నెయ్యిలో పామాయిల్ కల్తీ జరిగిందని (మైసూర్) రిపోర్ట్ స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ ల్యాబ్ చీణణదీ నివేదిక ప్రకారం నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు తేలింది. ప్రసాదానికి వాడిన పదార్థం నెయ్యి కాదు, రసాయనాల ముద్దని చీణ=× రిపోర్ట్ నిర్ధారించింది. సుప్రీం కోర్టు పర్యవేక్షణలోని సిట్ కూడా కల్తీని ధ్రువీకరించింది. ఇంత ఘోరం జరిగినా వైకాపా నేతలు ఎక్కడా క్షమాపణలు చెప్పకపోగా, ఎదురుదాడి చేయడం సిగ్గుచేటని అన్నారు. జంతువుల కొవ్వు కలవలేదని సీబీఐ చెప్పింది అంటూ అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని, అసలు కల్తీ జరగలేదని నిరూపించడానికి వైకాపా దగ్గర ఒక్కటంటే ఒక్క అథెంటిక్ రిపోర్ట్ ఉందా? అని ఆమె ప్రశ్నించారు. తాడేపల్లి కొంపలో తయారయ్యే 'సాక్షి' పేపర్లో వచ్చే రాతలే రిపోర్టులు అనుకుని మాట్లాడటం వారి అజ్ఞానానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. కల్తీ జరిగిందని నిర్ధారిస్తూ మా దగ్గర మరియు సిట్ ఇచ్చిన నాలుగు అధికారిక నివేదికలు ఉన్నాయి. మరి కల్తీ జరగలేదని చెప్పడానికి వైకాపా దగ్గర ఒక్క అథెంటిక్ రిపోర్ట్ అయినా ఉందా? తాడేపల్లి కొంపలో ప్రింట్ అయ్యే 'సాక్షి' పేపర్లో వచ్చే రాతలే మీకు నివేదికలా ? అని ఆమె ప్రశ్నించారు. హిందూ ధర్మంలో తిరుమల ప్రసాదానికి ఉన్న పవిత్రత జగన్ మోహన్ రెడ్డి గారికి తెలియదు. భక్తులు లడ్డూ ప్రసాదాన్ని కళ్ళకు అద్దుకుని, అత్యంత భక్తితో ఇంటికి తీసుకెళ్లి పూజ గదిలో పెడతారు. అటువంటి పవిత్రమైన ప్రసాదంలో బాత్రూమ్ క్లీనర్లకు వాడే లబ్సా వంటి కెమికల్స్‌ను, పామాయిల్‌ను, జంతువుల కొవ్వును కలిపి భక్తుల మనోభావాలను దెబ్బతీస్తారా? వైకాపా హయాంలో వాడిన నెయ్యిలో 60 లక్షల కిలోల పామాయిల్, ఎసిటిక్ యాసిడ్, ఫుడ్ గ్రేడ్ కెమికల్స్ ఉన్నట్లు తేలింది. 254 కోట్ల స్కామ్ వెనుక వైవీ సుబ్బారెడ్డి పీఏ హస్తం ఉందని, 4.50 కోట్ల ట్రాన్సాక్షన్స్ జరిగాయని సిట్ నివేదికలు చెబుతుంటే సమాధానం చెప్పకుండా మైండ్ గేమ్స్ ఆడుతున్నారు. బాబాయ్ హత్య కేసులో ఏ రకంగా అయితే ప్రజల మైండ్ మార్చడానికి ప్రయత్నించారో, ఇప్పుడు సిట్ రిపోర్ట్ రాకముందే "జంతు కొవ్వు లేదు" అంటూ వైకాపా రాక్షస మూక ప్రచారం మొదలుపెట్టింది. కానీ ప్రజలు మీకంటే తెలివైన వారు, మీ అబద్ధాలను నమ్మే పరిస్థితిలో లేరు. వెంకటేశ్వర స్వామిని నమ్ముకున్న చంద్రబాబు నాయుడు గారి ద్వారానే ఈ మహాపాపం బయటపడాలని ఆ దేవుడే అనుకున్నారేమో. అందుకే ఇన్నాళ్లకు ఈ నిజాలు వెలుగులోకి వచ్చాయి. అయోధ్య రామాలయానికి కూడా ఈ కల్తీ లడ్డూలనే పంపడం సనాతన ధర్మానికి జరిగిన ఘోరమైన అపచారం. ఈ మహాపాపానికి ఒడిగట్టిన వారిని ప్రజలు మనుషులుగా చూసే పరిస్థితి లేదు. తప్పు చేసిన వారు బయటకు వచ్చి పశ్చాత్తాపం ప్రకటించాల్సింది పోయి, తిరిగి సీఎం చంద్రబాబు , పవన్ కళ్యాణ్ , లోకేష్ బాబు పై నిందలు వేయడం సిగ్గుచేటు. ఇటువంటి వారిని రాజకీయాల నుంచి శాశ్వతంగా దూరం పెట్టాల్సిన బాధ్యత ప్రజల మీద ఉంది. తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం తయారీలో వాడే నెయ్యి కొనుగోలు ప్రక్రియలో గత వైకాపా ప్రభుత్వం చేసిన భారీ కుంభకోణాన్ని ఆధారాలతో సహా ఎండగట్టారు. కేవలం తమ జేబులు నింపుకోవడానికి టెండర్ నిబంధనలను ఎలా తుంగలో తొక్కారో ఆమె వివరించారు. నెయ్యి రావాలంటే పాలు ఉండాలి. కానీ వైకాపా హయాంలో అసలు పాలతో సంబంధం లేని కంపెనీలకు టెండర్లు ఇచ్చారు. రోజుకు 4 లక్షల లీటర్ల పాలు ఉండాలనే నిబంధనను తొలగించారు. 3 ఏళ్ల అనుభవం ఉండాలనే కండిషన్‌ను కేవలం ఒకే ఏడాదికి తగ్గించారు. టర్నోవర్ పరిమితిని రూ. 250 కోట్ల నుండి రూ. 150 కోట్లకు తగ్గించడమే కాకుండా, చివరకు ఖీూ×× సర్టిఫికేషన్ ఉండాలనే నిబంధనను కూడా పక్కన పెట్టారు. ఇదంతా ఎవరిని మోసం చేయడానికి? ఎవరి జేబులు నింపడానికి? అని ఆమె ప్రశ్నించారు. ప్రపంచంలో ఎక్కడైనా పాలు ఉంటేనే నెయ్యి వస్తుంది. కానీ తాడేపల్లిలో కొత్తగా 'పామాయిల్ ఫార్ములా' కనిపెట్టినట్లున్నారు. 2022లో 'బీటా సిస్టోస్టిరోల్' అనే తప్పనిసరి పరీక్షను కూడా ఉద్దేశపూర్వకంగానే సడలించారు. ఈ అక్రమాలకు పాల్పడిన అప్పటి అధికారులకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉంది. నిన్నటి వరకు కల్తీ జరగలేదని బుకాయించిన వైవీ సుబ్బారెడ్డి, ఈరోజు మాట మార్చి "నెయ్యిలో అడల్ట్రేషన్ జరిగింది, పామాయిల్ కలిసింది" అని ఒప్పుకుంటున్నారు. అధికారులు, థర్డ్ పార్టీ వ్యక్తులు చేశారని నిందలు వేస్తున్నారు. పర్చేస్ కమిటీ చైర్మన్‌గా ఉన్న మీ సిగ్నేచర్ లేకుండా ఇవన్నీ ఎలా జరిగాయి? 2022లోనే రిపోర్ట్ వచ్చినా మీరు ఎందుకు చర్యలు తీసుకోలేదు? అని నిలదీశారు. వెంకటేశ్వర స్వామి అంటే వైకాపా నేతలకు ఎందుకంత కోపం? పవిత్రమైన ప్రసాదాన్ని రసాయనాల ముద్దగా మార్చి భక్తుల ప్రాణాలతో, మనోభావాలతో ఆడుకున్నారు. జగన్ కి హైందవ సంప్రదాయం గురించి తెలియదు కాబట్టే అయోధ్య రామాలయానికి కూడా కల్తీ లడ్డూలు పంపి మహాపచారానికి ఒడిగట్టారు. ఎక్కడైనా కల్తీ వస్తువులు దొరికితే కేసు ఓనర్‌పైనే పెడతారు తప్ప వర్కర్ మీద కాదు. మరి కొన్ని వేల కోట్ల రూపాయల భక్తుల సొమ్ముతో నడిచే టీటీడీలో, పర్చేస్ కమిటీ చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి గారికి ఈ కల్తీలో బాధ్యత లేదా? అని ప్రశ్నించారు. వైవీ సుబ్బారెడ్డి స్వయంగా తన పీఏ చార్జిషీట్‌లో ఉన్నారని, థర్డ్ పార్టీ వ్యక్తులు ఉన్నారని ఒప్పుకుంటున్నారు. మరి ప్రధాన బాధ్యుడు చైర్మన్ కాదా?రూ. 254 కోట్ల స్కామ్ రిపోర్టులో స్పష్టంగా కనిపిస్తుంటే సమాధానం చెప్పడం మానేసి వైకాపా డ్రామాలు ఆడుతోంది. అయోధ్య రామాలయానికి కూడా ఈ కల్తీ లడ్డూలనే పంపడం ద్వారా వైకాపా ప్రభుత్వం మహాపచారానికి ఒడిగట్టింది. గత ఐదేళ్లలో భక్తులు, నేతలు, పారిశ్రామికవేత్తలు తిన్నది ప్రసాదం కాదు.. అది పామాయిల్, రసాయనాలతో తయారు చేసిన రసాయనాల ముద్ద. దీనికి వైకాపా నేతలు ఎలా సమాధానం చెబుతారు? తమ పాపాలు బయటపడతాయని తెలిసి, ప్రజల మైండ్ డైవర్ట్ చేయడానికి వైకాపా నేతలు 'పరామర్శ యాత్రలు' పేరుతో డ్రామాలు ఆడుతున్నారు. 20 కిలోమీటర్ల ప్రయాణానికి 7 గంటల పాటు ట్రాఫిక్ జామ్ చేస్తూ సామాన్యులను ఇబ్బంది పెడుతున్నారు. అంబులెన్స్‌లు ఆగిపోయి ఎవరైనా ప్రాణాలు కోల్పోతే దానికి బాధ్యత జగన్ మోహన్ రెడ్డిదే అని ఆమె స్పష్టం చేశారు. "హోం మంత్రిగా నేను ఒకటే చెబుతున్నా.. మీకు మీటింగ్ పెట్టుకోవాలని ఉంటే పర్మిషన్ తీసుకోండి. 5 వేల మంది కాదు 50 వేల మందితో పెట్టుకోండి, మేమే బందోబస్తు ఇస్తాం. మేమేమీ మీలాగా మైకులు లాక్కోము, హౌస్ అరెస్టులు చేయము. పర్మిషన్ లేకుండా వచ్చి, పోలీసులను తోస్తూ, నోటికొచ్చినట్లు మాట్లాడుతూ తిరిగి పోలీసులనే అడ్డుకుంటున్నారని నిందలు వేయడం సబబు కాదు. చట్టం తన పని తాను చేసుకుపోతుంది, ప్రజలను ఇబ్బంది పెడితే కేసులు తప్పవన్నారు. రాజకీయాల కోసం మేము తప్పుడు ఆధారాలు సృష్టించాల్సిన అవసరం లేదు. దైవద్రోహానికి పాల్పడ్డారు కాబట్టే ప్రజలు 151 సీట్ల నుంచి 11 సీట్లకు తగ్గించి తగిన బుద్ధి చెప్పారు. మనం ఐదేళ్ల పాటు ఇలాంటి కల్తీ మనుషులను భరించాం. రాజకీయాలు పక్కన పెడితే, మన మనోభావాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది. అబద్ధాలు చెప్పే రాక్షస మూకల పట్ల అప్రమత్తంగా ఉండాలి. దేవుడితో పెట్టుకున్న ఎవరూ బాగుపడలేదు, వైకాపాకు ఆ దేవుడే తగిన శిక్ష విధిస్తాడన్నారు"హోంమంత్రి అనిత.

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
శనివారం, ఫిబ్రవరి 07, 2026


# రాయలసీమకు ఏం చేసారో వైసీపీ చెప్పాలి

**టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు**



ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి;
రాయలసీమ ఎత్తిపోతల పథకంపై వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలు పచ్చి అబద్ధాలని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే జగన్ మోహన్ రెడ్డి "ఛలో పోతిరెడ్డిపాడు" అనే సరికొత్త రాజకీయ నాటకానికి తెరలేపారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో విమర్శించారు. రాయలసీమలో ఉనికి కోల్పోయిన వైసీపీ, మళ్లీ తన ఉనికిని చాటుకోవడానికే ఇటువంటి పసలేని యాత్రలు చేస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పోతిరెడ్డిపాడు ప్రాజెక్టును ప్రారంభించింది టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు . తెలుగుగంగ ద్వారా సీమ, నెల్లూరుకు సాగునీరు అందించాలనే గొప్ప సంకల్పం టీడీపీది. తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు-నగరి వచ్చింది టీడీపీ ప్రభుత్వంలోనే రాయలసీమకు నీళ్లు అందించింది ఎన్టీఆర్, చంద్రబాబులు మాత్రమే అని అన్నారు. జగన్ తన ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రాజెక్టులను గాలికొదిలేసి, నేడు "సీమ బిడ్డ" అని చెప్పుకుంటూ యాత్రలు చేయడం సిగ్గుచేటు. చంద్రబాబు నాయుడు హయాంలో ఆరున్నరేళ్ల పాలనలో సీమ ప్రాజెక్టులపై రూ. 20,000 కోట్లు ఖర్చు చేసింది. హంద్రీనీవాకు రూ. 5,000 కోట్లు ఖర్చు చేసింది. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రాజెక్టులకు రూ. 2,000 కోట్లు ఖర్చుపెట్టింది. చంద్రబాబు నాయుడు గారి హయాంలో దాదాపు అన్ని ప్రాజెక్టు పూర్తి అయ్యేందుకు సిద్ధం అవుతుంటే.. జగన్ పాలనలో ప్రాజెక్టుల పనులు స్తంభించిపోయాయి. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని 2020లోనే ఎన్జీటీ అడ్డుకుంటే, అప్పట్లో జగన్ ప్రభుత్వం కనీసం కౌంటర్ దాఖలు చేయడంలో కూడా విఫలమైంది. డీపీఆర్ సిద్ధం చేయకుండానే పనులు మొదలుపెట్టామని చెప్పి, కమీషన్ల కోసం ప్రాజెక్టును బలిపెట్టిన చరిత్ర వైసీపీది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే హంద్రీనీవా పనులను రికార్డు స్థాయిలో పరుగులు పెట్టించాం. ఈ ఏడాది హంద్రీనీవా ద్వారా 50 టీఎంసీల నీటిని తరలించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోంది. పూర్వోదయ" పథకం ద్వారా రాయలసీమను ప్రపంచానికే ఫల ఉత్పత్తి కేంద్రంగా మార్చడానికి చంద్రబాబు నాయుడు పునాదులు వేశారు. ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి, రాజకీయ పబ్బం గడుపుకోవడానికే వైసీపీ నేతలు "ఛలో పోతిరెడ్డిపాడు" డ్రామాకు తెరలేపారని ధ్వజమెత్తారు. జగన్ మోహన్ రెడ్డి పంపించిన ఈ "రెడ్డి బృందం" మాటలను నమ్మే స్థితిలో రాయలసీమ ప్రజలు లేరని ఆయన స్పష్టం చేశారు. నికర జలాలు ఉన్న తుంగభద్ర ఎగువ కాలువ (HLC) పై ఐదేళ్ల పాటు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకూడదని జగన్ ప్రభుత్వం 'చీకటి జీవో' ఇచ్చిందని, అది రాయలసీమకు చేసిన అతిపెద్ద ద్రోహమని విమర్శించారు. ఐదేళ్ల కాలంలో ముచ్చుమర్రిని, హంద్రీనీవా పనులను గాలికి వదిలేసి, సీమ రైతుల పొట్టకొట్టారని మండిపడ్డారు. రాయలసీమ గడ్డ రుణం తీర్చుకుంటున్న వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనని కొనియాడారు. నేడు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాయలసీమను పారిశ్రామిక హబ్‌గా, విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా, పండ్ల తోటల క్షేత్రంగా మారుస్తున్నామని వివరించారు. దీనివల్ల అటు వ్యవసాయానికి, ఇటు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. హంద్రీనీవా ఆధారంగా వెనుకబడిన రాయదుర్గం, కళ్యాణ దుర్గం నియోజకవర్గాలకు మేలు చేసే జీడిపల్లి - భైరవాని తిప్ప ప్రాజెక్టు పనులు ప్రారంభమయ్యాయి. స్వర్గీయ పరిటాల రవి కలల ప్రాజెక్ట్ అయిన జీడిపల్లి - పేరూరు పనులతో పాటు, మడకశిర బ్రాంచ్ కెనాల్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని తెలిపారు. రాయలసీమ దరిద్రాన్ని ఓట్ల రూపంలో మార్చుకోవాలని చూస్తున్న వైసీపీకి ఈ గడ్డపై రాజకీయ సమాధి తప్పదని హెచ్చరించారు. వైసీపీ ముసుగు వేసుకున్న రాయలసీమ ద్రోహుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. రాయలసీమ కోసం రూ. 20 వేల కోట్లు ఖర్చు చేసిన చంద్రబాబు సీమ ద్రోహి ఎలా అవుతారు? కేవలం రూ. 2 వేల కోట్లతో సీమను ఎండబెట్టిన జగన్ సీమ బిడ్డ ఎలా అవుతారు?" అని ప్రశ్నించారు. వైసీపీ నాయకులు వేసుకున్న తెల్ల చొక్కాలు వారి ద్రోహాన్ని దాచలేవని, రాయలసీమ ప్రజలు ఇప్పటికే వారిని తిరస్కరించారని స్పష్టం చేశారు. వైసీపీ నాయకులారా.. మీ కల్లబొల్లి మాటలు, మొసలి కన్నీళ్లు చూసి మోసపోవడానికి ఇక్కడెవరూ సిద్ధంగా లేరు. సీమకు అన్యాయం చేసింది మీరు.. ఇప్పుడు న్యాయం చేస్తున్నది చంద్రబాబు నాయుడు గారు. వైసీపీ ముసుగు వేసుకున్న రాయలసీమ ద్రోహుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.



## త్వరలో మరోసారి కరెంట్ ఛార్జీలు తగ్గింపు..!

**ఏపీ ప్రజలకు భారీ గుడ్‌న్యూస్ చెప్పిన కూటమి ప్రభుత్వం**

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి
ఏపీ ప్రజలకు కూటమి ప్రభుత్వం భారీ శుభవార్త ప్రకటించింది.ఈ విషయాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్వయంగా ప్రకటించారు.ఇప్పటికే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యుత్ ఛార్జీలను కొంతమేర తగ్గించగా.. విడతల వారీగా తగ్గింపు అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది.దీంతో విడతల వారీగా కరెంట్ ఛార్జీలు తగ్గించి ప్రజలపై భారం పడకుండా చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.ఇందులో భాగంగా తొలి విడతలో యూనిట్‌పై 13 పైసలు ఇప్పటికే తగ్గించి గృహ వినియోగదారులకు ఊరటనిచ్చింది. త్వరలో మరో విడత తగ్గింపును అమలు చేయనున్నట్లు గొట్టిపాటి రవికుమార్ ప్రకటించారు. ఈ ప్రకటనతో త్వరలోనే ఏపీ ప్రజలకు కరెంట్ ఛార్జీల భారం మరింతగా తగ్గనుందని తెలుస్తోంది. యూనిట్‌పై 40 పైసలు తగ్గించాలనే టార్గెట్ పెట్టుకున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. తొలి విడతలో 13 పైసలు తగ్గించగా.. త్వరలో మిగిలిన మొత్తం ఒకేసారి తగ్గించనున్నట్లు వెల్లడించారు. దీని వల్ల గృహ వినియోగదారులకు కరెంట్ బిల్లు మరింత తగ్గనుందన్నారు. త్వరలో ఈ తగ్గింపు ఉంటుందని స్పష్టతనిచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క రూపాయి కూడా కరెంట్ ఛార్జీలను పెంచలేదని, ఇంకా తగ్గించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ట్రూ అప్ ఛార్జీల నుంచి ట్రూ డౌన్ ఛార్జీలను అమలు చేస్తున్నట్లు క్లారిటీ ఇచ్చారు. ప్రజలపై పడే భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందన్నారు. తాము అధికారంలో ఉండే ఈ ఐదేళ్ల పాటు ఏపీలో కరెంట్ ఛార్జీల పెంపు ఉండదని హామీ ఇచ్చారు. గత ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామనే హామీ ఇచ్చారని, ఆ హామీని ఇప్పుడు అమలు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

## కచ్చితత్వంతో ఏకీకృత కుటుంబ సర్వే

**- సేవల పంపిణీని మెరుగుపరిచేందుకు వీలు**
**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
సంక్షేమ పథకాల లక్ష్యసాధన, సమర్థవంతమైన అమలు, పర్యవేక్షణ, సేవల పంపిణీని మరింత మెరుగుపరచడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఎఫ్‌బీఎంఎస్)ను అభివృద్ధి చేస్తోందని.. ఇందులో భాగంగా అత్యంత కచ్చితత్వంతో ఏకీకృత కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.జిల్లా కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో జరుగుతున్న ఏకీకృత కుటుంబ సర్వే (యునిఫైడ్ ఫ్యామిలీ సర్వే) ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గ్రామవార్డు సచివాలయ కుటుంబ డేటాబేస్‌లో నమోదైన కుటుంబాలను కవర్ చేస్తూ సర్వే నిర్వహించడం జరుగుతోందన్నారు. అర్హులైన కుటుంబాలకు సంక్షేమ ప్రయోజనాలు అందించడం, రియల్ టైమ్ గవర్నెన్స్ డేటా లేక్‌ను సంతృప్తికర స్థాయిలో నాణ్యంగా రూపొందించడం, వివిధ శాఖల ద్వారా ఆధార సహిత విధానాల రూపకల్పనకు దోహదం చేయడం లక్ష్యంగా సర్వే నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రాథమిక సమాచారంతో పాటు సామాజిక, విద్య, నైపుణ్యాభివృద్ధి తదితర సమాచారంతో డేటా బ్యాంకు రూపకల్పన జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.కలెక్టర్ వెంట జోనల్ కమిషనర్ ప్రభుదాస్ తదితరులు ఉన్నారు.

## నామకరణ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్



ప్రజా బ్యూరో అన్నమయ్య లక్కిరెడ్డిపల్లి టౌన్ గ్రామ రెవెన్యూ అధికారి కండెం వెంకోజి రావుమనవడి నామకరణ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్గొని బాలుడిని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఆశీర్వదించారుఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మండల రెవెన్యూ సిబ్బంది బాబ్ జాన్, ముక్తియర అహ్మద్ అహ్మద్ అలీ పాల్గొన్నారు.

## బాధితురాలికి పూర్తి అండగా ఉంటాం

**మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
బాధితురాలి కుటుంబానికి అండగా ఉండి పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా మహిళా కమిషన్ చర్యలు తీసుకుం టుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. మెడికో దీపిక మృతి చెందిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ శుక్రవారం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, ఘటనకు సంబంధించిన వివరాలను అధికారులను, తోటి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మీడియా ప్రతినిధులతో చైర్ పర్సన్ మాట్లాడుతూ.. మెడికో దీపిక మృతి చెందడం చాలా దురదృష్టకరమని, ఈ విషయంలో వారి కుటుంబ సభ్యులకు మహిళా కమిషన్ అండగా నిలుస్తుందన్నారు.బాధితురాలు గత మూడేళ్లుగా ఇక్కడే చదువుతోందని, ఆమె ప్రవర్తనలో ఏవైనా మార్పులు వచ్చాయా లేదా ఏదైనా ఒత్తిడి ఉందా అనే కోణంలో తోటి విద్యార్థులు, సహచర డాక్టర్లతో చైర్‌పర్సన్ వ్యక్తిగతంగా మాట్లాడారు. దీపిక చాలా ప్రతిభావంతురాలని, ఆమె ప్రవర్తనలో ఎలాంటి అసాధారణ మార్పులు లేవని విద్యార్థులు తెలిపారన్నారు. మృతదేహంపై ఉన్న 'పంక్చర్ మార్క్స్' (సూది గుర్తులు) దేనివల్ల వచ్చాయనేది తేలాల్సి ఉందని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. నమూనాలను (Tissues) బయాప్సీ, ఎఫ్ఎస్ఎల్ పరీక్షల కోసం పంపామని, ఈ నివేదికలు రావడానికి రెండు నుండి మూడు వారాల సమయం పడుతుందని అధికారులు వివరించారన్నారు. ఆహారం వల్ల విషప్రయోగం జరిగి ఉండవచ్చనే అనుమానాలను ఆమె తోసిపుచ్చారు. దీపికతో కలిసి భోజనం చేసిన మరో జూనియర్ డాక్టర్ ఆరోగ్యంగానే ఉన్నారని తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం వాంతుల నివారణకు వాడే 'ఆండన్సెట్రాన్' ఇంజెక్షన్ తీసుకున్నట్లు తెలుస్తోం దని వివరించారు.కేసు దర్యాప్తులో భాగంగా కాల్ డేటా రికార్డ్స్ (CDR), పోస్ట్‌మార్టం నివేదికల కోసం వేచి చూస్తున్నట్లు ఆమె తెలిపారు.ఫోరెన్సిక్ రిపోర్టులు వచ్చిన తర్వాతే ఇది ఆత్మహత్యా లేక ఇతర కారణాలా అనేది స్పష్టమవుతుందన్నారు. బాధితురాలి కుటుంబానికి పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా మహిళా కమిషన్ చర్యలు తీసుకుంటుందన్నారు. దర్యాప్తు పారదర్శకంగా జరిగేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని చైర్ పర్సన్ శ్రీమతి రాయపాటి శైలజ పేర్కొన్నారు.చైర్ పర్సన్ విజిట్‌లో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ ఆలపాటి ఏడుకొండలరావు, ఆర్ఎంవోలు ఉన్నారు.

## భక్తుల శ్రేయస్సే ముఖ్యం:ఈవో శీనానాయక్



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం లోమాఘ మాస శుక్రవారాన్ని పురస్కరించుకుని భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కార్యనిర్వహణాధికారి (E.O) మరియు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ వి.కె. శీనా నాయక్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. తెల్లవారుజామున 3:00 గంటల నుండే ఆలయ ప్రాంగణంలో పర్యటిస్తూ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.దర్శన క్యూ లైన్ల పరిశీలన: భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం సాఫీగా సాగేలా చూడటానికి అంతరాలయ దర్శనం మరియు సర్వ దర్శన క్యూ లైన్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.ఆలయంలోని వివిధ సేవా కౌంటర్లు మరియు దర్శన టికెట్ల విక్రయాలను తనిఖీ చేస్తూ, పారదర్శకతను నిర్ధారించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న భక్తులతో నేరుగా మాట్లాడి, వారి ఇబ్బందులను మరియు ఫిర్యాదులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కేవలం ఉదయం మాత్రమే కాకుండా, రోజంతా ఆలయ పరిసరాల్లోనే ఉంటూ ఉచిత ప్రసాదము, అన్నప్రసాదం, ఘాట్ రోడ్ ఏర్పాట్లు, మరియు భక్తులకు కల్పిస్తున్న ఇతర కనీస వసతులను ఆయన పర్యవేక్షించారు.

## ఇంద్రకీలాద్రిపై భక్తి సంగీత ఝురి
## దుర్గమ్మ, శివ కీర్తనలతో పులకించిన భక్తులు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:




శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కళావేదికపై శుక్రవారం సాయంత్రం 'ధర్మపథం' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సంగీతార్చన ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. విజయవాడ భవానిపురానికి చెందిన భవజ్ఞ సంగీత కళా బృందం నిర్వహించిన ఈ కచేరీ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.గాయనీమణులు లాస్య,బాల త్రిపుర సుందరి - గణపతి స్తుతితో కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. అనంతరం అమ్మవారి మరియు శివుని కీర్తనలను కలగలిపి అద్భుతంగా గానం చేశారు.జయ జయ జగజ్జననీ', 'మహిషాసుర మర్దిని స్తోత్రం', 'కామాక్షి కామకోటి పీఠవాసిని' వంటి కీర్తనలతో అమ్మవారి వైభవాన్ని కొనియాడారు. 'శివాష్టకం', 'భో శంభో శివ శంభో స్వయంభో', 'విశ్వనాథాష్టకం' వంటి కీర్తనల ద్వారా లయకారుడి తత్వాన్ని మధురంగా ఆలపించారు.శివ-పార్వతుల ఈ సమన్వయ గానం భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపింది.ఈ కచేరీకి కే. జగన్మోహని మృదంగంపై తన ప్రతిభను చాటగా, రీవీష్ వయోలిన్ పై శ్రావ్యమైన సహకారాన్ని అందించారు. భక్తులు ఈ సంగీత విభావరిని తిలకించి కళాకారులను అభినందించారు.కార్యక్రమం అనంతరం దేవస్థానం అధికారులు ప్రసాదం అందజేసి, అమ్మవారి దర్శనం ఏర్పాటు చేశారు.

## స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో ప్రతి ఉద్యోగి భాగస్వాములవ్వాలి

**పేదరికంలేని సమాజ నిర్మాణానికి తమ వంతు సేవలందించాలి**
**నూతన సాంకేతిక విధానంతో పారదర్శకంగా ప్రజలకు దగ్గరవ్వాలి**
**రాష్ట్ర సాంఘిక సంక్షేమ, వికలాంగుల, సీనియర్ సిటిజన్ల సంక్షేమ, స్వర్ణ గ్రామ/స్వర్ణ వార్డు శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి**




ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనలో ప్రతి ఉద్యోగి భాగస్వామ్యం కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, స్వర్ణ వార్డు స్వర్ణ గ్రామ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు.స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో శుక్రవారం జిల్లా, మండల, స్వర్ణ గ్రామ/స్వర్ణ వార్డు అధికారులకు, అర్బన్ స్వర్ణ వార్డు అధికారులకు రెండు రోజుల అవగాహన కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ, వికలాంగుల, సీనియర్ సిటిజన్ల సంక్షేమ, స్వర్ణ గ్రామ/స్వర్ణ వార్డు శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ముఖ్యఅతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మంత్రి మాట్లాడుతూ.. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు, స్వర్ణ మండల, స్వర్ణ జిల్లాల ద్వారా 'స్వర్ణాంధ్ర ప్రదేశ్' సాధించడమే లక్ష్యమని అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యం మేరకు 'విజన్ 2047'లో భాగంగా 'స్వర్ణాంధ్ర ప్రదేశ్'ను సాధించడమే లక్ష్యమన్నారు. జిల్లా, మండల స్థాయి అర్బన్ లెవల్ స్వర్ణ గ్రామ/స్వర్ణ వార్డు అధికారులందరులకు మంత్రి అభినందనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం వల్ల గతంలో వేర్వేరు క్యాడర్‌లలో ఉన్న అధికారులందరికీ నేడు ఇప్పుడు పదోన్నతులు లభించాయని ఆయన పేర్కొన్నారు.స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల సిబ్బంది ప్రతి పౌరునికి సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు.గతంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీరాజ్ శాఖల పర్యవేక్షణ వేర్వేరుగా ఉండేదని, అయితే మెరుగైన పర్యవేక్షణ కోసం నేడు వాటిని సమన్వయం చేస్తూ స్వర్ణ గ్రామ సచివాలయాల మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసినట్లు మంత్రి వివరించారు. గత ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న సుమారు 20,000 పోస్టులతో కలిపి మొత్తం 1,40,000 మంది సిబ్బంది స్వర్ణ వార్డు/స్వర్ణ గ్రామ శాఖలో పనిచేస్తున్నారన్నారు. జనాభా ప్రాతిపదికన ఏ, బి, సి కేటగిరీలుగా సిబ్బందిని విభజించి (రేషనలైజేషన్) సేవలను క్రమబద్ధీకరించినట్లు చెప్పారు. జిల్లా స్థాయిలో స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాలను బలోపేతం చేస్తూ 10 మంది అదనపు సిబ్బందిని కేటాయించామన్నారు. మండల స్థాయిలో అధికారులకు సహాయంగా ఇద్దరు సపోర్టింగ్ స్టాఫ్ ను నియమించామన్నారు. విశాఖపట్నం వంటి మహానగరాల్లో 18 మంది, ఇతర నగర పంచాయతీలలో జనాభాను బట్టి 4 నుండి 10 మంది వరకు సిబ్బందిని కేటాయించినట్లు వివరించారు. క్లస్టర్ ఆధారిత సేవలను అందిస్తూ, సంబంధిత విభాగాలతో (లైన్ డిపార్ట్‌మెంట్స్) సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి గుర్తుచేశారు.

స్వర్ణ వార్డు/స్వర్ణ గ్రామ సచివాలయ కార్యదర్శి కాటమనేని భాస్కర్ మాట్లాడుతూ.. జిల్లా, మండల , పట్టణ స్థాయిల్లో 'స్వర్ణ గ్రామం/స్వర్ణ వార్డు' శాఖలో పదోన్నతి పొందిన అధికారులందరికీ ఆయన అభినందనలు తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకుని ప్రజలకు గౌరవ, వేగవంతమైన సేవలను అందించాలన్నారు. స్వర్ణ గ్రామం/ స్వర్ణ వార్డు కేవలం పేరు మార్పు మాత్రమే కాదని 2047 నాటికి మన దేశం ఒక అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే ప్రక్రియలో భాగంగా ఈ మార్పు జరిగిందన్నారు. ప్రతి గ్రామం, వార్డులో మెరుగైన మౌలిక సదుపాయాలు (రోడ్లు, పాఠశాలలు, డ్రైనేజీ వ్యవస్థ) కల్పించి, ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడమే దీని ప్రధాన ఉద్దేశం అన్నారు. సాంకేతికత వేగంగా మారుతోందని, ప్రభుత్వం ఇప్పటికే చాట్ బాట్లను (Chatbots) ఉపయోగించి ఉత్తర్వులు జారీ చేసే స్థాయికి చేరిందని ఆయన గుర్తు చేశారు. అధికారులు ఈ మార్పులకు అనుగుణంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకమైన ప్రవర్తన కలిగి, పనులను నిర్ణీత సమయంలో, నిబంధనల ప్రకారం గౌరవంగా పూర్తి చేయాలన్నారు. బయోమెట్రిక్ వంటి పర్యవేక్షణ వ్యవస్థలు అవసరం లేని విధంగా, ప్రతి అధికారి తమ బాధ్యతను గుర్తించి సక్రమంగా పని చేయాలన్నారు. ఒక సామాన్య పౌరుడు ఆఫీసుకి వస్తే మనం ఎలా స్పందించాలో ఆలోచించి, సేవలందించాలని కార్యదర్శి కాటమనేని భాస్కర్ కోరారు.స్వర్ణ వార్డు/స్వర్ణ గ్రామ సచివాలయ శాఖ డైరెక్టర్ ఎం. శివ ప్రసాద్ మాట్లాడుతూ.. గతంలో 'గ్రామ వార్డు సచివాలయ శాఖ'గా ఉన్న పేరును నేడు 'స్వర్ణ గ్రామం/స్వర్ణ వార్డు' శాఖగా మార్చామన్నారు. సచివాలయాల పర్యవేక్షణ కోసం మండల, జిల్లా స్థాయిలో ప్రత్యేక అధికారులతో కూడిన మూడంచెల వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు.పనిభారాన్ని క్రమబద్ధీకరించడానికి (Rationalization) జనాభా ఆధారంగా కార్యాలయాలను మూడు కేటగిరీలుగా విభజించామన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ సెక్రటరీల పదోన్నతులపై ఉన్న సందిగ్ధతను తొలగించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఒక 'గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్' కమిటీని వేశామన్నారు. రాబోయే రెండు నెలల్లో దీనిపై స్పష్టమైన నిబంధనలు వస్తాయని డైరెక్టర్ ఎం. శివ ప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో ఏడీసీ సీబీ అండ్ హెచ్ఆర్ జీవీ సూర్యనారాయణ, ఏడీసీ డీఎస్ ఎస్. గౌతమి, చీఫ్ గ్రీవెన్స్ ఆఫీసర్ సీహెచ్. చిన్నారావు, ప్రణాళిక శాఖ అధికారి అనంత శంకర్, తదితర అధికారులు ఓరియెంటేషన్ పై ఉద్యోగులకు, అధికారులకు అవగాహన కల్పించారు.

## పత్రికా ప్రకటన

రైతు పేరు: బోడా సుబ్బమ్మ
భర్త పేరు: వెంకటసుబ్బయ్య
సిద్ధవటం మండలం టక్కోలి గ్రామం రెవెన్యూ పొలం సర్వే నెంబర్లు 341, 342, 443/1 విస్తీర్ణం 2 ఎకరాల 90 సెంట్లు ఈ భూమికి సంబంధించిన డాక్యుమెంట్లు టక్కోలి నుండి సిద్ధవటంకు 02-02-2026 సోమవారం ఆటోలో వస్తుండగా మార్గ మధ్యంలో ఎక్కడో పడిపోయాయి. ఎవరికైనా దొరికిన యెడల తెచ్చి ఇవ్వగలరు.

సెల్ నెంబర్: 7702582461

# పోలీస్ సిబ్బంది సంక్షేమమే మా ప్రాధాన్యత: జిల్లా ఎస్పీ రాహుల్ మీనా

ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ కార్యాలయం నందు శుక్రవారం నాడు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ప్రత్యేకంగా 'పోలీస్ గ్రీవెన్స్ సెల్' కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పోలీస్ అధికారులు, సిబ్బంది తమ వ్యక్తిగత మరియు వృత్తిపరమైన సమస్యలను ఎస్పీ కి విన్నవించుకున్నారు. సిబ్బంది తమ బదిలీలు, సెలవులు, ఆరోగ్య సమస్యలు మరియు ఇతర సర్వీసు పరమైన ఇబ్బందులను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు.ప్రతి ఒక్కరి సమస్యను సావధానంగా విన్న ఎస్పీ, వాటిని పరిష్కరించేందుకు తక్షణ మే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణ లో ఒత్తిడిని అధిగమించేలా, సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ఈ సందర్భంగా ఎస్పీ భరోసా ఇచ్చారు. పోలీస్ సిబ్బంది, సంక్షేమం, భద్రత మా మొదటి ప్రాధాన్యత. సిబ్బంది మానసిక ప్రశాంతతతో ఉన్నప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ ఉన్నతాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ ఆంధ్రాలో స్మార్ట్ గ్యాస్ యుగం ప్రారంభం

- మంత్రి కొలుసు పార్థసారథి చే ఆగిరిపల్లి లో స్మార్ట్ మీటర్ల ప్రారంభం
- పిఎన్ జి డ్రైవ్ – 2.0 తో గ్రీన్ ఆంధ్ర దిశగా మరో ముందడుగు

ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి



లిపెట్రోలియం ఓ నాచురల్ గ్యాస్ డ్రైవ్ 2.ా లో భాగంగా ఏలూరు జిల్లా, నూజివీడు నియోజకవర్గం, ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి గ్రామంలో రాష్ట్రంలో తొలిసారిగా మేఘా గ్యాస్ సంస్థ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్ ద్వారా గ్యాస్ సరఫరా చేసే నూతన కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా సారథి మాట్లాడుతూ, మనం ఇప్పటి వరకు గ్యాస్ అయిపోతే గ్యాస్ సిలిండర్ కోసం ఒకటి రెండు రోజులు లేదా కొన్ని గంటలు వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండేదని తెలిపారు. ఇకపై ఈ స్మార్ట్ మీటర్ గ్యాస్ కనెక్షన్ ద్వారా మొబైల్ లో రీఛార్జ్ చేసిన వెంటనే గ్యాస్ అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఇది ప్రజలకు సమయం ఆదా చేయడమే కాకుండా సులభమైన, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవగా నిలుస్తుందని అన్నారు. మన సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర విజన్ లో భాగస్వామ్యం అయినందుకు మేఘా గ్యాస్ యాజమాన్యాన్ని సారథి అభినందించారు. రాష్ట్రంలో మొదటిసారిగా ఆగిరిపల్లి గ్రామంలో ఈ కార్యక్రమం ప్రారంభం కావడం గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని గ్రామాలకు ఈ సౌకర్యం విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని సారథి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేఘా గ్యాస్ ఏపీ ఓ టీఎస్ క్లస్టర్ హెడ్ జి రాజా కుమార్ , జి ఏ హెడ్ సిహెచ్ రవి కిరణ్ , తహసిల్దార్ పి ఎన్ వి ప్రసాద్, మండల స్థాయి అధికారులు, నక్కన బోయిన వేణు, ఊర్మిళ, సిహెచ్ విక్టర్ బాబు, మదుపల్లి గోపాల్, వై ప్రణీత్, చిట్టినేని శివరామకృష్ణయ్య, మేఘా గ్యాస్ సిబ్బంది,మరియు కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం



ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామంలో జరుగుతున్న ఆర్‌డబి బీటీ రోడ్డు నిర్మాణ పనులను రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి శుక్రవారం పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామీణ రవాణా సౌకర్యాల మెరుగుదలే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించండి



ప్రజాభూమి ప్రతినిధి – ఏటపాక

లక్ష్మీపురం పంచాయతీలో సుమారు 6 గ్రామాలలో వివిధ రెవిన్యూ భూ సమస్యల మీద ఈరోజు ఎటపాక ఎమ్మార్వోకు మండల తెదేపా నాయకులు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాములో 10 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉందని పెన్షన్ నిలుపుదల చేశారని వృద్ధులు వితంతువులు పెన్షన్ ఆగిపోవడం వల్ల భూమి ఎక్కువగా ఉందని చాలా ఇబ్బందులు గురవుతున్నారని తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి భూమి కలిగిన పట్టాన్ని తమ వారసులకు విభజించి వృద్ధులకు వితంతువులకు పెన్షన్ వచ్చే విధంగా చేయాలని ఆన్లైన్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించలని ఎటపాక మండలం ఎమ్మార్వోకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య , మండల ప్రధాన కార్యదర్శి కనితి మధు , కంగాల బాలరాజు, రంగమ్మ, తెల్లం లక్ష్మీదేవి, కారం మహేష్, కారం లక్ష్మీదేవి, తెల్లం రాము, గుగులోత్ శీను, కంగాల ప్రసాదు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాదార్ పాస్ పుస్తకాలు ఈ-కెవైసి, పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- మ్యుటేషన్స్ భూమి వివరాల ఈ-కెవైసి వెంటనే పూర్తిచేయాలి
- పట్టాదార్ పాస్ పుస్తకాలు ఈ-కెవైసి, పంపిణీపై రెవిన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

పట్టాదార్ పాస్ పుస్తకాలు ఈ-కెవైసి, పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రెవిన్యూ అధికారులను హెచ్చరించారు. కలెక్టరేట్ నుండి శుక్రవారం పట్టాదార్ పాస్ పుస్తకాలూ పంపిణీ, ఈ-కెవైసి పనులపై డివిజనల్ అధికారులు, తహశీల్దార్లతో శుక్రవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ డ్రాఫ్ట్ పట్టాదార్ పాస్ పుస్తకాలకు ఈ-కెవైసి పనులను వెంటనే పూర్తిచేయాలన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాలకు ఈ-కెవైసి పనులలో వెనుకబడి ఉన్న టి. నర్సాపురం, అగిరిపల్లి, జీలుగుమిల్లి, ముసునూరు, తదితర మండలాల తహసీల్దార్లు తప్పనిసరిగా ప్రగతి చూపించాలని లేనిపక్షంలో చర్యలు ఎదుర్కోవలసి ఉంటుందన్నారు. అధికారులు నిర్దేశించిన లక్ష్యాల మేరకు మ్యుటేషన్స్ ఐన భూమి వివరాలకు సంబంధించి ఈ-కెవైసి పూర్తి చేసి, భూమి సర్వే నంబర్లు, విస్తీర్ణం, పట్టాదారు పేరు తదితర భూ వివరాలలో సవరించిన భూ వివరాలు, క్యూఆర్ కోడ్, రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందించాలన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాలు ఈ-కెవైసి, పంపిణీని సంబంధిత తహసీల్దార్లు సక్రమంగా పర్యవేక్షించాలన్నారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, వివిధ మండలాల తాసిల్దార్లు, ప్రభృతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తంగెళ్ళమూడి గంగానమ్మ సన్నిధిలో జడ్పీ చైర్ పర్సన్ దంపతులు



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

ఏలూరు తంగేళ్లమూడిలో గల శ్రీ గంగానమ్మ తల్లిని దర్శించుకున్న ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ దంపతులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడిన చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, జిల్లా ప్రజలందరి శ్రేయస్సు, సుఖసంతోషాలు, ఆరోగ్యం, సమృద్ధి కొరకు అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవారి ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తడికలపూడి ఫైరింగ్ స్టేషన్ పరిధిలో వార్షిక శిక్షణ



ప్రజా భూమి ప్రతినిధి – కామవరపు కోట

తడికల పూడి ఫైరింగ్ రేంజ్ లో వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ యాన్యువల్ క్రైమ్ మీటింగ్ కు ఏలూరు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తడికలపూడి ఫైరింగ్ రేంజ్ లో వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ ను ఏలూరు రేంజ్ ఐజి జి వి జి అశోక్ కుమార్ ప్రారంభించారు. ఈ ఫైరింగ్ ప్రాక్టీస్ కు ముఖ్య అతిథిగా ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్,ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్,ఐపీఎస్,అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ ఎన్. సూర్య చంద్ర రావు, ట్రైనీ ఐపీఎస్ జయ శర్మ, జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత ఆర్, ఐపీఎస్, ఏఆర్ అదనపు ఎస్పీ జి. ముని రాజా పాల్గొన్నారు. ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఫైరింగ్ ప్రాక్టీస్ వల్ల పోలీసు సిబ్బందిలో ఆత్మ విశ్వాసం, నైపుణ్యం, అప్రమత్తత పెరుగుతాయని, అత్యవసర పరిస్థితుల్లో ఆయుధాల వినియోగం పై పూర్తి అవగాహన కలుగుతుందని అధికారులకు తెలియ చేసినారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, మాట్లాడుతూ పోలీసు అధికారులు ప్రజల ప్రాణాలు మరియు ఆస్తుల రక్షణకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి అని తెలిపారు. శారీరకంగా మానసికంగా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని, అందుకోసం ఫైరింగ్ ప్రాక్టీస్ ను ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తప్పనిసరిగా వినియోగించుకుని తమ వృత్తిపరమైన నైపుణ్యాలను మరింత మెరుగు పరుచు కోవాలని సూచించారు. ప్రజా భద్రత దృష్ట్యా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిరంతరం కొనసాగు తాయని పోలీస్ అధికారులు చెప్పారు. ఈ ఫైరింగ్ ప్రాక్టీస్ కు జిల్లా లో అన్ని సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, ఇన్స్పెక్టర్ లు, సీఐ లు ఎస్ఐ లు పాల్గొన్నారు.

## క్లాప్ మిత్రాలకు శానిటేషన్ సామగ్రి పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి – నూజివీడు

ఏలూరు జిల్లా నూజివీడు మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం క్లాప్ మిత్రాలకు శానిటరీ తోపుడు బళ్ళు, మైక్‌లు, చెత్త సేకరణ బుట్టలు తదితర సామగ్రిని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సారథి మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతలో క్లాప్ మిత్రుల సేవలు కీలకమని, శానిటేషన్‌పై మరింత దృష్టి పెట్టాలని అన్నారు. ఆధునిక పరికరాల ద్వారా పరిశుభ్రత కార్యక్రమాలు సమర్థ వంతంగా అమలు చేయవచ్చని పేర్కొన్నారు. నూజివీడును స్వచ్ఛమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించా లని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ, వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, కమిషనర్ కొరపాటి పీరయ్య, కౌన్సిలర్లు, క్లాప్ మిత్రాలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ్రం ఛాలెంజర్స్ ట్రోఫీ కైవసం చేసుకున్న ఆంధ్రప్రదేశ్ జట్టు



ప్రజాభూమి – ఏలూరు

ఆశ్రం చాలెంజర్ ట్రోఫీ దివ్యాంగుల క్రికెట్ విజేతగా ఆంధ్రప్రదేశ్ జట్టు విజయం సాధించింది. ట్రోఫీ విజేతకు 50వేల రూపాయలు నగదు ట్రోఫీతో ఘనంగా సత్కరించారు. అంతేకాకుండా మూడు రోజుల దివ్యాంగుల క్రికెట్ లో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రోత్సాహక నగదు తో పాటు ప్రశంస పత్రంతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా డిఎస్డివో అజీజ్ మాట్లాడుతూ దివ్యాంగుల క్రికెట్ క్రీడను ప్రోత్సహించే విధంగా అన్నివిధాలుగా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ రాజు, గుప్తా ఫౌండేషన్ కార్యదర్శి శ్రీనివాసరావు, ఎన్ ఫౌండేషన్ అధినేత నారా శేషు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి రవీంద్రబాబు, అర్జున అవార్డు గ్రహీత మెన్ అండ్ ఉమెన్ బ్లైండ్ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అజయ్ కుమార్ రెడ్డి, ఏలూరు జిల్లా విజువల్లి ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ సెక్రటరీ కె మదన్ లు పాల్గొన్నారు.

## 15 నుండి శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామివారిమహోత్సవములు

ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు



పాలకొల్లు లాకు దిగువ కొత్తపేటలో వేంచేసి ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి ఆలయప్రాంగణంలో శుక్రవారం కార్యవర్గ సమావేశం అధ్యక్షులు వట్టం గణేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో శివరాత్రి మహోత్సవ సందర్భంగా 15 ఆదివారం ఆన సంబరం 500 మంది మహిళతో కళశాలలతో జరుగునని, మధ్యా హ్నం మూడు గంట లకు స్వామి వారి ఊరేగింపు అనేక రకమైన మేళ తాళములతో స్థానిక పురవీధుల గుండా జరుగునని 15 వ తేదీ నుండి 21వ తేదీ వరకూ స్వామివారి ఆలయంవద్ద భజన కార్యక్ర మాలు జరుగునని 22 ఆదివారం అఖండ అన్న సమారాధన జరుగునని తెలియజేశారు. ఆలయధర్మకర్తలు బాసిన గుణేశ్వరరావు, ట్రెజర్ బాసిన సత్యనారాయణ, కార్యదర్శి మానెం బసవరాజు, ఆనేం భాస్కరరావు, బాసిన రాజు, బాసిన మోహన్, వట్టం కౌషిక్, మానెం వాసు, బూడిద ప్రదీప్, యర్రా బాబి పాల్గొన్నారు.

## మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

పాలకొల్లు మండల మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో దిగమర్రు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించబడింది.ప్రతిభ కనబరిచిన 8వ, 9వ, 10వ తరగతుల విద్యార్థులకు మానవతా బహుమతుల ప్రదాన కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీ కోట శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. మొదటి, రెండవ స్థాయిలలో ఉత్తమంగా చదువుతున్న విద్యార్థులను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవత పాలకొల్లు మండల శాఖ అధ్యక్షుడు బొక్కా రమాకాంత్, ఎడ్యుకేషన్ కమిటీ చైర్మన్ శ్రీ షేక్ పీర్ సాహెబ్, కార్యదర్శి ముత్యాల శ్రీ వాత్సవ ప్రదీప్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.విద్యతోనే విద్యార్థి భవిష్యత్ నిర్మాణం సాధ్యమని వారు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమల లడ్డు కల్తీ నెయ్యి తప్పిదాలకు వైసిపి నాయకులు క్షమాపణ చెప్పాలి : కొఠారు ఆదిశేషు

ప్రజాభూమి – ఏలూరు




తిరుమల తిరుపతి లడ్డు కల్తీ నెయ్యి తప్పిదాలకు వైసిపి నాయకులు క్షమాపణ చెప్పాలని దెందులూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కొఠారు ఆదిశేషు అన్నారు. స్థానిక అశోక్ నగర్లోని దెందులూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు కొఠారు ఆదిశేషు – కొఠారు లక్ష్మీ లు శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. భారతదేశంలోనే ఎంతో పవిత్రంగా కొలిచే ఏకైక దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిపి ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆనాటి వైసిపి ప్రభుత్వం కాసులకు కక్కుర్తి పడి నాసిరకం నెయ్యి సరఫరా చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత తిరుమల తిరుపతి లడ్డు తయారీలో వాడిన నెయ్యి కల్తీ అని నిరూపిస్తే, వైసీపీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు.సిట్ విచారణలో కల్తీ నెయ్యి వాడినట్లు విచారణలో తేలిందని కొఠారు ఆదిశేషు స్పష్టం చేశారు. తప్పు తెలుసుకుంటే వెంకటేశ్వర స్వామి క్షమిస్తారేమో గానీ రానున్న రోజుల్లో ప్రజలు ఒక్క సీటుకు పరిమితం చేస్తారని ఎదేవా చేశారు. దెందులూరు నియోజకవర్గం లో గత ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని కొఠారు ఆదిశేషు అన్నారు. అనంతరం దెందులూరు నియోజకవర్గ జనసేన పార్టీ మహిళా నాయకురాలు కొఠారు లక్ష్మి మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తిరుమల లడ్డులో అసలు నెయ్యిలేదని తెలిపిన నాటి నుంచి సీబీఐ విచారణలో కూడా తిరుమల లడ్డులో యానిమల్ ఫ్యాట్ , పామ్ ఆయిల్ ఉందనే రిపోర్టులో వచ్చిందని, తిరుమల తిరుపతి అంటే ప్రతి ఒక్కరికి ఒక ఎమోషన్ అని అటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం డైరెక్టర్ అంబళ్ళ శ్రీనివాస్, జనసేన పార్టీ నాయకులు కోటగిరి సుధాకర్, షేక్ బాషా, తేలాకుల భాను తేజ, వీర మహిళలు పాల్గొన్నారు.

## ఉచిత విద్యతో బంగారు భవితకు హీల్ పాఠశాల బాట

ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

పూర్తిగా ఉచిత నివాస సదుపాయాలతో ఉన్నత విద్యా ప్రమాణాలతో విద్యనందిస్తున్న హీల్ పాఠశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమయ్యాయని ఇన్చార్జి అబ్రహం తెలియజేశారు . ఆగిరిపల్లి మండల తోటపల్లి గ్రామంలో గల హీల్ స్కూల్ లో 1 నుంచి 3 తరగతుల వరకు అన్ని సీట్లు, 4, 5 తరగతుల్లో పరిమిత సీట్లు, అలాగే 11వ తరగతిలో గణితం--భౌతికశాస్త్రం--రసాయన శాస్త్రం, జీవశాస్త్ర విభాగాల్లో ప్రవేశాలు ఉన్నాయి. ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక జరగనుండగా, అనాథలు, ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు ప్రాధాన్యత ఇస్తారు. దరఖాస్తులకు చివరి తేదీ ఫిబ్రవరి 28. వివరాలకు 9100024438, 9100024435 నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.



ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 5

శనివారం 7, ఫిబ్రవరి 2026


# కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి పాలకమండలి సమావేశం

- పలు కీలక నిర్ణయాలు ఆమోదం. ఆలయం వద్ద పినపోతు గజేంద్రుడు, రాజా వత్సవాయి తిమ్మగజపతి మహారాజు విగ్రహాల ఏర్పాటు.
- రూ.10,116ల విరాళం ఇచ్చే భక్తులకు స్వామివారి చిత్రపటం అందజేత.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం పాలకమండలి సమావేశం శుక్రవారం ఆలయం వద్ద జరిగింది. ఈ సమావేశానికి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు అధ్యక్షత వహించారు. దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సభ్యులు అనేక అంశాలను చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆలయ నిర్మాత శ్రీ శ్రీ శ్రీ పినపోతు గజేంద్రుడు విగ్రహం ఏర్పాటు, శ్రీశ్రీశ్రీ రాజా వత్సవాయి తిమ్మగజపతి మహారాజు విగ్రహం ఏర్పాటుకు పాలకమండలి ఆమోదం తెలిపింది. 200 రూపాయల టికెట్ దర్శనం చేసుకున్న భక్తులకు ఉచితంగా ఒక లడ్డు ప్రసాదాన్ని అందజేయాలని సమావేశంలో సభ్యులు తీర్మానించారు. అలాగే శనివారం రోజు రూ.1,116ల టికెట్ తీసుకున్న భక్తులకు అంతరాలయం దర్శనం కల్పించడానికి ఆమోదం తెలిపారు. దేవస్థానానికి వివిధ సేవలు నిమిత్తం రూ.10,116ల విరాళం ఇచ్చే భక్తులకు స్వామివారి చిన్న ఫోటో ఇవ్వడానికి తీర్మానించారు. సమావేశములో ట్రస్ట్ బోర్డు సభ్యులు చలుమూరి రాంబాబు, గంగవరపు పద్మావతి, కాసా చాముండేశ్వరి, కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, పెండ్యాల భవాని, సలాది నాగేశ్వరరావు, సరెళ్ల సరిత, ఏపుగంటి విజయకుమారి, చింతపల్లి సత్యనారాయణ, తమ్మన సాయి ప్రసాద్, యల్లమిల్లి చంద్రకుమారి, సిస్ట సూర్య కుటుంబరావు, దాలిపర్తి శ్రీలక్ష్మి, గోశాల అప్పలనరస, మసకపల్లి త్రిమూర్తులు, వాడపల్లి సుందర శేషావతారం పాల్గొన్నారు.



## కోలంక సొసైటి వద్ద రైతులకు ఉచిత ఎలుకల మందు పంపిణీ.

ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ పిలుపు మేరకు కోలంక రైతు సేవా కేంద్రం వద్ద కోలంక సొసైటీ ఆవరణలో ఎలుకలనివారణకు తయారు చేసిన ఎలుకల మందు ఉచితంగా అందజేశారు.సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రైతులు అందరకీ బియ్యం, నూనె తో ప్రత్యేకంగా తయారు చేసిన ఎలుకుల మందు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు, అగ్రికల్చర్ అసిస్టెంట్ నాగ సత్య సాయి ప్రసన్న , రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సీలో నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యం

## ఆత్రేయపురంలో 'స్ఫూర్తి' ప్రేరణ కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

ఆత్రేయపురం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో ప్రత్యేక ప్రేరణ కార్యక్రమం 'స్ఫూర్తి'ని ఘనంగా నిర్వహించినట్లు మండల విద్యాశాఖాధికారులు 1-2 పి.వి. ప్రసాదరావు, సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న రైజింగ్ స్టార్స్‌గా గుర్తించిన, గైడెన్స్ అవసరమైన 102 మంది విద్యార్థులకు విషయ నిపుణులు పరీక్షల్లో ఉన్నత మార్కులు సాధించేందుకు అవసరమైన సూచనలు, అధ్యయన పద్ధతులు వివరించారు. రాబోయే ఎస్ఎస్‌సీ పరీక్షలకు విద్యార్థులు ఎలా సిద్ధం కావాలన్న దానిపై దిశానిర్దేశం చేశారని అధికారులు తెలిపారు. విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరై, డైలీ టెస్టులకు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. ఈ ఏడాది ప్రభుత్వ పబ్లిక్ పరీక్షలకు ఆత్రేయపురం మండలం లో ప్రభుత్వ పాఠశాలల నుంచి 213 మంది బాలురు, 221 మంది బాలికలు, ప్రైవేట్ పాఠశాలల నుంచి 90 మంది బాలురు, 85 మంది బాలికలు హాజరు కానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విషయ నిపుణులు కె. బాలకృష్ణ (తెలుగు), పి. శివానందం (హిందీ), ఏ. నాగలక్ష్మి (ఆంగ్లం), ఏ. వెంకటేశ్వరరావు (గణితం), యు.వి. వెంకట్రావు, ఎన్. సుమన్ (ఫిజికల్ సైన్స్), కె.ఎస్.వి. కృష్ణా రెడ్డి పాల్గొన్నారు. అలాగే ప్రధానోపాధ్యాయులు పరిమళ కుమారి, సూరిబాబు, వంశీకృష్ణ, కృష్ణారెడ్డి, ప్రకాష్, సోమశేఖరం, ఉపాధ్యాయులు దొరబాబు, ఎస్.వి.వి.ఎన్.ఎస్. ప్రసాద్, ఎం.ఐ.ఎస్. రాంబాబు, సి.ఆర్.పీలు రాజేంద్ర, సుధాకర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ప్రజల ను భయబ్రాంతులకు గురి చేస్తున్న కుక్కలు, కోతులు

## పట్టించుకోని అధికారులు, నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

ఏలేశ్వరం పట్టణంలో కుక్కలు కోతులతో ప్రజలు అల్లాడి పోతున్న పరిస్థితి నుంచి ఎవ్వరూ రక్షించలేరా అని వాపోతున్నారు. పట్టణంలో ద్విచక్ర వాహనదారులు త్రిచక్ర వాహన దారులపై అవి దాడి చేస్తుండడం తో వారు అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారు. పట్టణం లో ఊర కుక్కలు కోతులు గుంపులు గుంపులుగా తిరుగుతూ పట్టణం లోని ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నాయి.ప్రతీ రోజూ తెల్లవారు జామున ప్రైవేటులకు వెళ్లే విద్యార్థిని,విద్యార్థులను గాని, మెయిన్ రోడ్డుపై వెళ్తున్న వాహన చోదకులను కానీ అవి టార్గెట్గా పెట్టుకుని, వారిపై దాడికి ఎగబడతూ దాడి చేయటం తో వారు ప్రమాదాలకు భారిన పడున్నారు.ఈ సమస్య ఏలేశ్వరం నగర పంచాయతీ అధికారులకు ఈ వ్యవహారం తెలిసినప్పటికీ ,వారు తగిన చర్యలు తీసుకోకపోవడం విచారకరం . నగర పంచాయతీలో ఈ ఊరు కుక్కల తోనే కాకుండా కోతుల తోటి కూడా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ, ప్రజల అవస్థలు నగర పంచాయతీ పాలక నాయకులకు సైతం తెలిసినప్పటికీ, వారు కూడా మౌనం దాల్చడం దారుణం విషయం అని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా నగర పంచాయతీ అధికారులు స్థానిక పాలక నాయకులు ఈ సమస్యపై స్పందించి, నగర పంచాయతీలో ఉన్న కుక్కలతో కోతులతో ప్రజలు పడుతున్న అవస్థలను అరికట్టాలని భాద్యత వారిపై ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కోతుల మందను ఇతర ప్రాంతాల నుండి గుర్తు తెలియని వ్యక్తులు ఏలేశ్వరం పట్టణ పొలిమేళ్లలో తెల్లవారుజామున వదిలి వెళ్ళడంతో గ్రామస్తులు నానా అవస్థలకు గురవుతున్నారు. వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం అధికారులు వీటిపై దృష్టి సారించి వాటి బెడదను తీర్చాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. వీధి కుక్కలు ఏలేశ్వరం లోని 20 వార్డులలో సుమారు వెయ్యి కి పైనే ఉంటాయని అలాగే కోతులు అయితే సుమారు రెండు వేలకు పైనే ఆయా ప్రాంతాలలో సంచరిస్తూ ప్రజలపై దాడి చేస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిపై జిల్లా ఉన్నతాధికారులు కూడా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## వాల్ పోస్టును ఆవిష్కరించిన ఉమ్మడి గోదావరి జిల్లా అఖిల భారత రైతు కూలీ సంఘం కమిటీ సభ్యుడు గంట బాలరాజు



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

లేబరు కోడ్ల రద్దుకై ఫిబ్రవరి 12వ తేదీ దేశ వ్యాప్తంగా జరగబోయే చారిత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏలేశ్వరంలో సమ్మె వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ పోస్టల్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు మరియు తూర్పుగోదావరి జిల్లా పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రాగుల రఘువులు అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ సభ్యులు గంటా బాలరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రజలు కార్మికులుపోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. వాటికి బదులుగా పారిశ్రామిక వేత్తలకు బడా కంపెనీలకు ఉపయోగపడే విధంగా కేంద్రాల్లో మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చింది.ఈ కోడ్లను అమల్లోకి తీసుకురావాలని రాష్ట్రాలను కూడా ఆదేశించడంతో మన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కార్మికులకు వెన్నుపోటు పొడిచింది అసెంబ్లీలో చట్టం కూడా చేసింది.ఈ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మికులకు పని భారాన్ని పెంచిన కార్మిక హక్కులు కాలరాస్తున్న మోడీ చంద్రబాబు ప్రభుత్వ విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12వ తేదీన పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా సమ్మె జరుగుతున్నది ఆ సమ్మెకు మన ఏలేశ్వరంలో కూడా కార్మికులు పాల్గొనాలని చట్టాలను నీరుగారిస్తున్న ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలని సమ్మెను జయప్రదం చేయడానికి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొవాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబరు కోడ్ల వలన సమ్మె హక్కులు యూనియన్ నిర్మాణం చేసుకునే హక్కుకార్మికుల కోల్పోతారని ఉద్యోగ భద్రత లేకుండా చేస్తుందని,గుర్తింపు కార్మికుల వేతనాలపై ఆంక్షలు పరిమితులను విధిస్తాయని అన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కోల్పోతారని యాజమాన్యాలు అనుకూలంగా ప్రభుత్వాలు నడుస్తున్నాయని, కనీస వేతన హక్కును కూడా కోల్పోతారని, ఎనిమిది గంటల పని విధానం పోయి 10 గంటల పని విధానం తీసుకువస్తున్నారని మోడీ ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. వాళ్ల పోస్టు ఆవిష్కరణ కార్యక్రమం ఏలేశ్వరంలోని గ్రామపంచాయతీ కాలనీలో జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ సభ్యులు గుబ్బల ఆది నారాయణ మూర్తి, భోగాపరపు వీర వెంకన్న, గుడుంపల్లి దుర్గాప్రసాద్, పగడాల సూరిబాబు, రేపల్లె రాజు, బంగారు అప్పారావు, ముత్యాల అప్పారావు, పోగాపరపు సింహాచలం, సోద ఆదిలక్ష్మి, సింగంపల్లి సత్యవతి గుర్రంపల్లి దుర్గాప్రసాద్ సింగంపల్లి సత్యవతి మంగళగిరి రాణి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈనెల 12వ తేదీన జరగబోయే చారిత్రిక సమ్మెను జయప్రదం కావడానికి కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొవాలని నిర్ణయం చేయడం జరిగింది.

## ర్యాలిలో ఘనంగా లక్ష తులసి పూజామహోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ జగన్మోహిని కేశవ స్వామి క్షేత్రపాలకులైన శ్రీ గోపాల స్వామి వారికి లక్ష తులసి పూజామహోత్సవం శాస్త్రోక్తంగా వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ముందుగా విశ్వక్షేన పూజ, పుణ్యాహవాచనం, మండపారాధన, కలశ పూజ నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామి వారికి విశేష అభిషేకం, బాలభోగం, తులసి పూజ, శాంతి హోమం, పూర్ణాహుతి నిర్వహించి, చివరగా శాంతికళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన కొండకళ్ళ మోహన రెడ్డి, పద్మ దంపతులు ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి, శ్రీ గోపాల స్వామి వారిని దర్శించుకొని, శ్రీ స్వామి వారి అన్నదాన పథకానికి రూ.5,116/-లను విరాళంగా సమర్పించారు. దాతలకు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు దోహదం.

-శ్రీ వివేకానంద స్కూల్లో రెండు రోజుల పాటు సైన్స్ ఫెయిర్.




ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు వారిని దృష్టిలో ఉంచుకుని సాంస్కృతిక,శాస్త్ర ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాఊ నిరంతరం నిర్వహిస్తున్నట్లు శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ బి.ఎ.ఎస్.సరోజిని పేర్కొన్నారు.ఈమేరకు శుక్రవారం సమాజంలో శాస్త్రీయదృక్పథాన్ని పెంపొందించాలనే మహత్తర లక్ష్యంతో శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్, రామచంద్రపురం పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం రెండు రోజుల పాటు జరగనున్న శాస్త్ర ప్రదర్శన,మరియు పేరెంట్--టీచర్ మీట్ నిర్వహించారు.ఇందలో బాగంగా తొలిరోజు ఏర్పాటు చేసిన ఈ శాస్త్ర ప్రదర్శనలో ఎల్‌కేజీ నుండి 9వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. మొత్తం 150కు పైగా శాస్త్ర ప్రాజెక్టులు ఈ ప్రదర్శనలో కనువిందు చేశాయి.విద్యార్థులు పాఠ్యపుస్తకాలలోని భావనలను ఆధారంగా చేసుకుని, వాటి సిద్ధాంతాత్మక అంశాలకు ప్రయోగిక అనువర్తనాన్ని చూపించే వర్కింగ్ మోడళ్లు, ప్రయోగాలు రూపొందించారు. వీటి ద్వారా వివిధ శాస్త్రీయ సూత్రాలను సులభంగా, ఆసక్తికరంగా వివరిస్తూ సందర్శకులను ఆకట్టుకున్నారు. ప్రత్యేకంగా బ్లడ్ గ్రూప్ నిర్ధారణ, సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి, గణిత వర్కింగ్ మోడళ్లు, జీర్ణవ్యవస్థ నమూనా, మేల్-ఫిమేల్ రీప్రొడక్షన్ సిస్టం, హార్ట్ ఫంక్షన్ మోడల్, వేస్ట్ నుండి ఎలిక్ట్రిసిటీ ప్రొడ్యూస్, తెలుగు కవులపై రూపొందించిన ప్రాజెక్టులు అందరి దృష్టిని ఆకర్షించాయి.అలాగే పర్యావరణ పరిరక్షణ, పునర్వినియోగ శక్తి వనరులు, ఆరోగ్యం, నీటి సంరక్షణ, ఆధునిక సాంకేతిక విజ్ఞానం వంటి అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులు ప్రత్యేక ప్రశంసలు అందుకున్నాయి.చిన్నారులైన ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులు కూడా తమ స్థాయికి తగిన సృజనాత్మక నమూనాలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆలోచనా శక్తి, పరిశీలనా దృష్టి, శాస్త్రీయ ఆసక్తి మరింత పెంపొందించిందని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ శాస్త్ర ప్రదర్శనను పాఠశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి హెచ్ శైలూష నేతృత్వంలో ఉపాధ్యాయుల సమన్వయంతో అత్యంత విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని సందర్శించిన తల్లిదండ్రులు, అతిథులు విద్యార్థుల ప్రతిభను చూసి హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి శాస్త్ర ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ వస్తున్నామని పాఠశాల డైరెక్టర్ బి.ఎ.ఎస్. సరోజిని తెలిపారు. ఈ కార్యక్రమాలు విద్యార్థుల్లో నైపుణ్యాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## రజక జాతికి వైఎస్ జగన్, జక్కంపూడి రాజాలు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

-రజక చైతన్య సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు రామారావు డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం




రజక జాతి కి చెందిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గల్లా మాధవిని వైస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పరుష పదజాలంతో జుట్టు పట్టుకుని బయటికి లాగుతాం అని మాట్లాడటం చాలా బాధాకరమని, ఈ మాటలు రజక జాతిని అవమానించడంగా భావిస్తు న్నామని రజక చైతన్య సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక రజక స్త్రీ, మహిళా శాసన సభ్యురాలు అంటే మీకు అంత చులక నా మీ దురహంకారనికి ఇది నిదర్శనంగా భావిస్తున్నామని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళ ఎమ్మెల్యే అయిన గల్లా మాధవిని మాటలతో అవమానిం చడం సిగ్గుచేటని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక సంఘాలంతా ఐక్యతతో ఇటువంటి దురాహంకా రులుకు బుద్ధి చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గల్లా మాధవికి వైస్సార్సీపీ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి , జక్కంపూడి రాజా బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వైసీపీనేత అంబటి రాంబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను దుర్భాషలాడుతూ తిట్టడం పట్ల సభ్య సమాజం తలదించుకుందన్నారు. ఈ విషయమై ప్రశ్నించి అంబటి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసిన మహిళా ఎమ్మెల్యే పై ఈ తరహా మాటలు సరికాదని, వైసిపి నాయకులు తమ ప్రవర్తన మార్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు రజక సంఘాల నేతలు పాల్గొన్నారు.

# అవినీతి పై అలుపెరగనీ పోరాటంలో కొక్కెరపాటి రవీంద్ర విజయం

## అవినీతి తిమింగలాల గుట్టు, బట్టబయలు...తేల్చినా అధికారులు



ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం

మండలం మేజర్ గ్రామ పంచాయతీలో జరిగిన అవినీతిపై కొక్కెరపాటి రవీంద్ర ఆరు నెలల కాలం పాటు సుదీర్ఘ అలుపెరగని పోరాట ఫలితం సర్పంచి చెక్ పవర్ అధికారులు రద్దు చేయడం జరిగింది.టేకులబోరులో మీడియా మిత్రుల సమావేశం ఏర్పాటుచేసిన సందర్భంగా కొక్కెరపాటి రవీంద్ర మాట్లాడుతూ అనేక దఫల పోరాట ఫలితం కోట్ల అవినీతి జరగగా డిఎల్ పి ఓ కార్యాలయంలో దస్త్రాలు (ఫైల్) పరిశీలించగా బయటపడ్డ అవినీతి సుమారు 25 లక్షల పైచిలుకు అధికారులు తేల్చారని ఇంకా చాలా అవినీతి ఉందని వాటన్నిటిని బయటపెట్టే అంతవరకు ఈ అవినీతిపై పోరాటం చేస్తామని వారు అన్నారు. అదేవిధంగా ఈ పోరాటంలో అనేక ఇబ్బందులు అనేకమార్లు నాపై పోలీస్ కేసులు పెడతామని నాపై ఎన్నో సమస్యలు ఎదురైనా గాని రాజీ లేకుండా పోరాటం చేశానని ఆ పోరాట ఫలితం ప్రజలకు మంచి జరిగిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు, మేజర్ గ్రామ పంచాయతీ అవినీతి బయటపెట్టే విషయంలో తన స్వార్థ ప్రయోజనాలు ఏమీ లేవని పంచాయతీలో అవినీతి జరిగిందని అట్టి విషయంలో ప్రజలకు మంచి చేయాలని కంకణం కట్టుకొని న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆపకూడదని ఆయన పోరాటం సాగించిన ఫలితం ఈరోజు ప్రజలకు మంచి జరిగిందని అన్నారు. అదేవిధంగా నాపై పోలీస్ స్టేషన్ లో కూటమి ప్రభుత్వాన్ని విమర్శించానని కుటమికి సంబంధించిన కొంతమంది వ్యక్తులు ఫిర్యాదు చేశారని అది తప్పుడు ప్రచారం అని నీటిపారుదల శాఖ మినిస్టర్ కి దరఖాస్తు ఇచ్చే సందర్భంగా నిర్వాసితులు ఆర్ అండ్ ఆర్ ఇతర విషయాలలో మంచి చేసే కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఎవరైతే మేజర్ పంచాయతీ లో అవినీతిపరుల అవినీతిని బయటపెట్టి ప్రజల సొమ్మును ప్రజల వద్దకు చేర్చాలని లేకపోతే కూటమికి చెడ్డ పేరు వస్తుందని మంచి చేసే కూటమి ప్రభుత్వంకి చెడ్డ పేరు రాకూడదని మంత్రి కి ఫిర్యాదు చేశానని అన్నారు.అదేవిధంగా పంచాయతీ అవినీతి విషయంలో పంచాయతీ సంబంధించి ఎవరు సపోర్ట్ లేదని నేను వ్యక్తిగతంగా పోరాటం చేశానని నా వెనుక అనేక మంది ఉండి నడిపించారనే తప్పుడు ప్రచారాలు, ఆరోపణలు మానుకోవాలని ఎవరో సహాయం తీసుకొని ముందుకు వెళ్లవలసిన అవసరం లేదని నాతో వచ్చే కొంతమంది వ్యక్తులను కావాలనే బ్లాక్మెయిలింగ్ చేసి నాతో పాటు అవినీతి విషయం లో ముందుకు వెళ్లకుండా చేశారని అటువంటి విషయాలు తప్పని ఈ సందర్భంగా అన్నారు.అవినీతిపరులు ఇంట్లో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కి అర్హత లేకపోయినా వారిని అర్హుల జాబితాలో పెట్టించాలని ప్రయత్నం చేశారని వాళ్ళు అనర్హులని వాళ్ళ కచ్చితంగా ప్యాకేజీ లిస్టో ఉంటే వాళ్ల పేరు తొలగించే కార్యక్రమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిమడ బోయిన వెంకన్న పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేస్తాం

### అనంతపురం జిల్లాలో 551 అక్రిడిటేషన్ లు మంజూరు - కలెక్టర్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

జిల్లాలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేస్తామని కలెక్టర్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్ స్పష్టం చేశారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్లో ఐ.అండ్.పీఆర్ (జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ) ఆధ్వర్యంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ తొలి సమావేశాన్ని కమిటీ ఎక్స్ అఫిషియో సభ్యులు మరియు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ మరియు డిఎంఏసి మెంబర్ కన్వీనర్ ఏ.బాలకొండయ్యతో కలిసి కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి అర్హత కలిగిన ప్రతి ఒక్క జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో తొలి విడతగా 551 అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగింది. ఇందులోభాగంగా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మానవతా దృక్పథంతో ఆలోచించి అర్హత కలిగిన వారికి అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరగా, క్రమం తప్పకుండా పత్రికలు, పీరియాడికల్స్ డిఐపిఆర్ఓ కార్యాలయానికి అందచేయాలని, నిజాయితీగా ఉండే వాళ్లకి, ఎలాంటి తప్పులు చేయని వారికి నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్లను మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశ నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ఎస్.మహమ్మద్ అయుబ్, ఏ.షఫీఉల్లా, సి.రవికుమార్, సి.ప్రతాప్, కె.అనిల్ కుమార్ రెడ్డి, యం.మల్లికార్జునరావు, వి.రామకృష్ణుడు, బి.సురేష్ బాబు, జి.చంద్రశేఖర్, ఎస్ఎండి.రసూల్, ఆర్.రామంజినేయులు, ఆర్విఎస్.ప్రసాద్, డిఎంహెచ్ఓ కార్యాలయం డిఎంఈఓ, లేబర్ కార్యాలయం ఏసీఎల్ లావణ్య, హౌసింగ్ శాఖ మేనేజర్, ఏపీఎస్ఆర్టీసీ పీవో, ఐ.అండ్.పీఆర్ ఏపీఆర్ఓ ఫక్రుద్దీన్, పిఆర్ఓ వి.సూర్యనారాయణ రెడ్డి, టైపిస్ట్ దామోదర్ రెడ్డి, టెక్నీషియన్ కమల్, తదితరులు పాల్గొన్నారు.

## అడవిలో యాక్షన్ సీన్ -సిఐతో సహా కానిస్టేబుల్ పై కత్తితో దాడి చేసిన మోస్ట్ వాంటెడ్

### -స్వీయరక్షణ కోసం పోలీసుల కాల్పులు -గాయపడిన పోలీసులు ఆసుపత్రికి తరలింపు -పరామర్శించిన ఎస్పీ సతీష్ కుమార్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

శ్రీ సత్యసాయి జిల్లాలో ఉత్కంఠభరితమైన పోలీస్ ఆపరేషన్‌లో మోస్ట్ వాంటెడ్ నిందితుడు పోలీసులపై కత్తితో దాడి చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. స్వీయరక్షణార్థం పోలీసులు కాల్పులు జరిపి నిందితుడిని అదుపులోకి తీసుకున్న సంఘటన చిలమత్తూరు మండలంలో సంచలనం సృష్టించింది. పోలీసుల వివరాల ప్రకారం పలు కేసుల్లో నిందితుడైన ఎరుకల కావడి నాగేంద్ర చిలమత్తూరు మండలం ఎర్రకొండ అటవీ ప్రాంతంలో వస్తున్నట్లు పక్కా సమాచారం పోలీసులకు అందింది. దీంతో శుక్రవారం తెల్లవారుజామున ఎరుకుల కావడి నాగేంద్రను పట్టుకునేందుకు అప్ గ్రేడ్ స్టేషన్ సీఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం గాలింపు చర్యలు చేపట్టింది. ఈ సమయంలో నాగేంద్ర అకస్మాత్తుగా పోలీసులపై తిరగబడి తన వద్ద ఉన్న కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో హిందూపురం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ రవి గాయపడ్డారు. ఆపరేషన్‌కు నాయకత్వం వహించిన రూరల్ అప్‌గ్రేడ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులుపై కూడా నిందితుడు కత్తితో దాడి చేయడంతో ఆయనకు గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో సీఐ ఆంజనేయులు ఆత్మ రక్షణ కోసం నాగేంద్ర కాళ్లపై కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. గాయపడిన ఇద్దరు పోలీసు సిబ్బందితో పాటు నిందితుడు కావడి నాగేంద్రను వెంటనే హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని వైద్యులు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ హుటాహుటిన హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని గాయపడ్డ సీఐ ఆంజనేయులు, కానిస్టేబుల్ రవిని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా నాగేంద్ర రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన అత్తా, కోడలి గ్యాంగ్ రేప్ కేసులో ప్రధాన నిందితుడుగా ఉండటంతో పాటు, రెండు రాష్ట్రాల్లో కలిపి అతనిపై 90కి పైగా కేసులు నమోదై ఉన్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. చాలాకాలంగా అతడు పోలీసులకు తలనొప్పిగా మారినట్లు సమాచారం. ఈ ఘటనతో జిల్లాలో పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. నిందితుడి గత నేరచరిత్ర, అతడికి సహకరించిన వారి వివరాలపై దర్యాప్తు కొనసాగుతోంది. పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.





## మోహన్ బాబు యూనివర్సిటీపై కఠిన చర్యలు తీసుకోవాలి

### -అన్యాయాలను ప్రశ్నిస్తే దాడులా... -విద్యార్థి సంఘాల ఆందోళన




ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థి సంఘాల నాయకులను కిడ్నాప్ చేసిన మోహన్ బాబు యూనివర్సిటీపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మోహన్ బాబు యూనివర్సిటీ దుశ్చర్యలను నిరసిస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యం లో పట్టణంలోని నంది సర్కిల్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి, ఎన్.ఎస్.యు.ఐ. జిల్లా ఉపాధ్యక్షులు భరత్ చంద్ర మాట్లాడుతూ, తిరుపతి నగరంలో ఉన్న మోహన్ బాబు యూనివర్సిటీలో అక్రమంగా ఫీజుల దోపిడీ అరికట్టాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద శాంతియుతంగా ఆందోళన చేపట్టి వెళ్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, జిల్లా నాయకులు వినోద్ లను మోహన్ బాబు యూనివర్సిటీ సంబంధించిన బౌన్సర్లు 40 మంది విద్యార్థి నాయకుల పైన దాడి చేసి కిడ్నాప్ చేయడానికి తీవ్రంగా ఖండించారు. ఈ సంఘటనకు బాధ్యులైన మోహన్ బాబును అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. గత కొన్ని నెలలుగా తిరుపతి నగరంలో ఉన్న మోహన్ బాబు యూనివర్సిటీలో విద్యార్థుల నుంచి అక్రమంగా ఫీజుల దోపిడీ ఫీజు రూపంలో రూ.26.17 కోట్లు అధికంగా వసూలు చేశారని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా కమిషన్ నిర్ధారించిందని తెలిపారు. వసూలు చేసిన డబ్బులు విద్యార్థులకు తిరిగి వెనక్కి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థులకు డబ్బులు వెనక్కి ఇవ్వకుండా, సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్నారని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి రూ.15 లక్షల ఈ మధ్యకాలంలోనే యూనివర్సిటీకి జరిమానా విధించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జరిమానా విధించినప్పటికీ యూనివర్సిటీ యాజమాన్యుల తీరు మారకపోవడంతో శోచనీయమన్నారు. తిరుపతి కలెక్టరేట్ కార్యాలయం వద్ద విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించి మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యులు వసూలు చేస్తున్న అక్రమ ఫీజులు అరికట్టాలని ధర్నా చేస్తున్న నాయకులను ద్విచక్ర వాహనం పడదోసి వాళ్లను కొట్టి కారులో బలవంతంగా ఎక్కించుకొని కిడ్నాప్ చేయడం దారుణమన్నారు. మోహన్ బాబు యూనివర్సిటీ బౌన్సర్లు దురాగాతలను ఖండించారు. విద్యార్థులకు విద్యార్థి సంఘం నాయకులకు ఏమాత్రం ప్రాణహాని జరిగిన అందుకు మోహన్ బాబు పూర్తిగా బాధ్యత వహించాలని హెచ్చరించారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి మోహన్ బాబు యూనివర్సిటీలో ఇంత జరుగుతున్న ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో మోహన్ బాబు యూనివర్సిటీ చేస్తున్న అక్రమాల పైన విద్యార్థి సంఘాలు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారంలోకి వచ్చి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న అటువైపు కన్నెత్తి చూడకుండా రాష్ట్రంలో రెడ్ బుక్కు వెంటపెట్టుకొని తిరుగుతున్నట్లు ఉందన్నారు. ప్రైవేట్ యూనివర్సిటీ లోపాలు అక్రమాలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని తెలిపారు. తక్షణమే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ సంఘటనపై జోక్యం చేసుకోవాలని తీసుకోవాలని, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న విద్యార్థి నాయకులపై దాడులు చేసి కిడ్నాప్ చేసిన మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి అనితను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీ వద్ద ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా విద్యార్థి సంఘాల నాయకులు అనుదీప్, నందీష్, రాజు, జగదీష్, నాజీర్, గణేష్, శివ, రాహుల్, వంశీ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చట్ట ప్రకారం నిందితుడిపై చర్యలు

### -కోర్టుకు హాజరు కాకుండా పరారీలో ఉన్న కావడి నాగేంద్ర -ఆత్మ రక్షణ కోసమే కాల్పులు - శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్




ప్రజాభూమి, హిందూపురం టౌన్

చిలమత్తూరు మండలం టేకులోడు అటవీ ప్రాంతంలో పోలీసులపై కత్తితో దాడికి పాల్పడిన గ్యాంగ్ రేప్ నిందితుడు కావడి నాగేంద్రపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. గ్యాంగ్ రేప్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న కావడి నాగేంద్ర కదలికలపై ప్రత్యేక దృష్టి సారించి శుక్రవారం తెల్లవారుజామున పక్కా సమాచారంతో అతని పట్టుకునేందుకు ప్రయత్నించిన సీఐ ఆంజనేయులు, కానిస్టేబుల్ రవిపై కత్తితో దాడి చేసి తీవ్ర గాయాలకు గురిచేసిన నేపథ్యంలో ఎస్పీ హుటాహు టిన హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గాయపడ్డ సీఐ ఆంజనేయులు, కానిస్టేబుల్ రవిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ, 2024లో చినమత్తూరు మండలం టేకులోడు వద్ద అత్తా కోడలి పై అత్యాచారం చేసిన కేసులో ప్రధాన నిందితుడు కావడి నాగేంద్రగా చెప్పారు. కావడి నాగేంద్ర బెయిల్ పై బయటకు వచ్చి గత కొంత కాలంగా కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతున్నాడని తెలియజేశారు. నిందితున్ని అదుపులోకి తీసుకునేందుకు మూడు ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే పక్కా సమాచారంతో శుక్రవారం తెల్లవారుజామున చిలమత్తూరు ఎస్సై మరో ఇద్దరు కానిస్టేబుళ్లు కావడి నాగేంద్రను అదుపులోకి తీసుకునేందుకు వెళ్లగా కానిస్టేబుల్ రవిపై నిందితుడు కత్తితో దాడి చేశాడన్నారు. ఇదే క్రమంలో టేకులోడు అటవీ ప్రాంతానికి చేరుకున్న సిఐ ఆంజనేయులు గంటన్నర పాటు తీవ్రంగా గాలించి లొంగి పోవాలంటూ గాల్లోకి కాల్పులు జరిపినప్పటికీ నిందితుడు తప్పించుకునే ప్రయత్నంలో మరోసారి పోలీసులపై దాడికి ప్రయత్నించాడని తెలిపారు. ఈ దాడిలో సిఐ ఆంజనేయులు ఛాతీపై చేతికి గాయమైందన్నారు. ఆత్మరక్షణలో భాగంగా నిందితుడిని మోకాలిపై కాల్పులు జరిపి అతనిని అదుపులోకి తీసుకొని ఆసుపత్రికి తరలించారన్నారు. నిందితుడు కావడి నాగేంద్రపై జిల్లాలో 41 కేసులు నమోదయ్యాయని, కర్ణాటక రాష్ట్రంలో నిందితులపై ఉన్న కేసులు మొత్తం70 కేసులు నమోదైనట్లు తెలిపారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసు కోకూడదని, నిందితుడు దాడికి పాల్పడ దంతో ప్రాణ రక్షణ లో భాగంగా సిఐ ఆంజనేయులు తొలు త గాల్లోకి కాల్పులు జరిపి తర్వాత నిందితుడి మోకాలిపై కాల్పులు జరిపి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. చట్టపరంగా నింది తుడికి శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ సతీష్ కుమార్ స్పష్టం చేశారు. ఎస్పీ వెంట హిందూపురం డిఎస్పీ కేవీ మహేష్, కదిరి డిఎస్పీ శివ నారాయణస్వామి, సిఐలు, ఎస్ఐలు ఉన్నారు.



**సంఘటన స్థలాన్ని శీలించిన జిల్లా ఎస్పీ** :చిలమత్తూరు మండలం టేకులోడు అటవీ ప్రాంతంలో పోలీసులపైదాడికి పాల్పడిన సంఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ పరిశీలించారు. సంఘటన స్థలంలో నిందితుడు కావడి నాగేంద్ర దాడికి పాల్పడిన సంఘటన ప్రాంతానికి చేరుకొని పరిశీలించారు.

## వైకాపా యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా తిమ్మారెడ్డి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

శ్రీ సత్యసాయి జిల్లా వైకాపా యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా మడకశిర నియోజకవర్గానికి చెందిన తిమ్మారెడ్డి నియమితులయ్యారు. ఇందులో భాగంగా శుక్రవారం తిమ్మారెడ్డి తదితర నాయకులు హిందూపురం నియోజకవర్గం గుడ్డంపల్లి వేణురెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తిమ్మారెడ్డి మాట్లాడుతూ, వైకాపా అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన వైకాపా నేతలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బత్తలపల్లిలో గ్రామీణ పథకం పై అవగాహన సదస్సు కార్యక్రమం



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లిలో వికసిత్ భారత్--రోజ్‌గార్ - అజీవికా మిషన్ గ్రామీణ పథకం (వి బి జి రామ్ జి )పై అవగాహన సదస్సు కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆరోగ్య కుటుంబ వైద్య విద్య శాఖల మంత్రి సత్య కుమార్ యాదవ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఇరువురు నాయకులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంచడం, యువతను స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించడం ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడమే ఈ పథకాల ప్రధాన లక్ష్మని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అమలవుతున్న ఈ కార్యక్రమాలు గ్రామీణ కుటుంబాల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవ వేడుకలు



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవి మూలవిరాట్ ప్రతిష్టించి 24 సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా ఆర్యవైశ్య సంఘం వాటి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చంద్రశేఖర్ శర్మ, నారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మూల విరాట్ కన్యకా పరమేశ్వరి దేవి విగ్రహానికి భక్తులతో పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. అనంతర వాసవి మహిళా మండలి సభ్యులచే వాసవి పారాయణ కార్యక్రమం మహా మంగళ హారతి కార్యక్రమం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంకాలం లలితా పారాయణ కార్యక్రమం, సహస్ర దీపాలంకరణ, రథోత్సవం తదితర ప్రత్యేక పూజ కార్యక్రమాలు అనంతరం మహా మంగళ హారతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరు రమణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లంపల్లి సుదర్శన్ గుప్త, పిన్ను అశోక్ కుమార్, తబ్జుల్ శ్రీనివాసులు, దేవాలయ కమిటీ చైర్మన్ పిన్ను శ్రీనివాస్ ప్రసాద్, పి ఆర్ ఓ గ్రంధే శ్రీనివాసులు, గూడూరు శ్రీనివాసులు, గోవిందు, వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు పొడమల రూపరాగిణి, నల్లపేట మంజు సంయుక్త, కాకుమాని కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతను అన్ని విధాలా ఆదుకోవాలి

### -ఆదర్శప్రాయుడు సుభాష్ చంద్రబోస్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతను అన్ని విధాల ఆదుకోవాలనిఆల్ ఇండియా డెమోక్రటిక్ యూత్ ఆర్గనైజేషన్ (ఎ.ఐ.డి.వై.ఓ) నాయకులు కోరారు. శుక్రవారం పట్టణంలోని మహాత్మాగాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల సెమినార్ హాల్ లో స్వాతంత్ర్య పోరాట యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129 జయంతి స్ఫూర్తితో "యువజన సదస్సు" ను నిర్వహించారు. ఈ సదస్సుకు నగరంలోని వివిధ కళాశాలకు చెందిన విద్యార్థి, యువజనలు పాల్గొన్నారు. ఎ.ఐ.డి.వై.ఓ నాయకులు ఎం. తులసీ నాయక్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ఎ.ఐ.డి.వై.ఓ రాష్ట్ర ఇన్ చార్జి డి. రాఘవేంద్ర మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు పూర్తయినా నేతాజీ సుభాష్ చంద్రబోస్ కలలు కన్న సమాజం ఇంకా సకారం కాలేదన్నారు. దేశంలో ప్రజాసమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని, ముఖ్యంగా నిరుద్యోగ సమస్య ఎన్నడూ లేని విధంగా తీవ్రస్థాయిలో పెరిగిందన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకపోవడం, స్థానికంగా శ్రమ ఆధారిత పరిశ్రమలు లేకపోవడం వలన జిల్లాలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా పోతున్నాయి ఆందోళన వ్యక్తం చేశారు. యువతను అసలైన సమస్యల నుండి పక్క మార్గం పట్టించడానికి ప్రభుత్వాలు విచ్చలవిడిగా మద్యంను అనుమతించడం, డ్రగ్స్ , గంజాయి, పోర్న్ వెబ్ సైట్లను అరికట్టలేకపోవడం వలన వీటికి బలైన యువత , నైతికంగా దిగజారి సమాజంలో మహిళల పై అత్యాచారాలకు, అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. పాఠ్యాంశాల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్రను విద్యార్థులకు బోధించాలన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేయాలని, రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు మూడువేల రూపాయల నిరుద్యోగ భృతి ఇవ్వాలని, మద్యం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగానేతాజీ స్ఫూర్తితో యువత ఉద్యమించాలన్నారు. కర్ణాటక రాష్ట్ర ఏఐడివైఓ నాయకులు పూర్ణిమ మాట్లాడుతూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ కుల,మత, ప్రాంతాలకతీతంగా భారతీయులను ఐక్యం చేసి బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాన్ని నిర్వహించారని పేర్కొన్నారు. ఆయన జీవిత పోరాటం యువతకు ఆదర్శవంతమైందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఐడివైఓ ప్రతినిధులు సభలో ప్రసంగించారు. ఎఐడివైఓ నాయకులు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## తూముల ద్వారా నీటిని విడుదల చేయండి. భారతీయ జనతా పార్టీ సింగనమల నియోజకవర్గం కో కన్వీనర్ కుందు శ్రీనివాసులు రెడ్డి



ప్రజాభూమి, పుట్లూరు.

భారతీయ జనతా పార్టీ సింగనమల నియోజకవర్గం, అసెంబ్లీ ఎక్స్ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారికి వినతిపత్రం అందజేయడం జరిగినది. విషయము పుట్లూరు మండలంలో ఉన్న పుట్లూరు చెరువు నందు అధికారికంగా ఉన్న పెద్ద తుం నుండి వెంటనే మీరు వదలాలని, ఈ నీరు వదలడం వలన దగ్గర్లో ఉన్న ఎస్సీ కాలనీకి మరియు పుట్లూరు, చింతలపల్లి ,నాగిరెడ్డిపల్లి, తక్కలపల్లి రైతులకు చాలా ఉపయోగపడతాయి కావున ఈ నీరు కనీసం 10 రోజులు వదలవలసిందిగా కోరుతున్నాము మరియు సుబ్బరాయుడు సాగర్ నుండి రామలింగేపల్లి మీదుగా జాజి వంక మీదుగా కాలువ నిర్మాణం చేపట్టి పుట్లూరు చెరువుకు నీరు వదలడం వలన ఆ నీరు ఐదే గంటలలో చెరువుకు వచ్చే అవకాశం ఉన్నది మరియు రెండు రోజుల్లో చెరువు నిండుతుంది, నాలుగైదు రోజుల్లో కోమటికుంట్ల, గరుగు చింతలపల్లి చెరువులు నిండే అవకాశం ఉన్నది కావున ఈ కాలువ నిర్మాణం చేపట్టాలని మరియు నార్పల మండలంలో బస్సులు నిలుపు పాత బస్టాండ్ సెంటర్లో బస్టాండ్ నిర్మాణం చేయవలసిందిగా మరియు బుక్కరాయసముద్రం మండలంలో జంతలూరు గ్రామం వద్ద గత ప్రభుత్వం మార్కెట్ యార్డ్ నిర్మాణానికి 10 ఎకరాలు కేటాయించింది, మన కూటమి ప్రభుత్వం 20 ఎకరాలు కేటాయించి మార్కెట్ యార్డ్ నిర్మాణం చేపట్ట వల్సిందిగా భారతీయ జనతా పార్టీ నాయకులు, ఎమ్మెల్యే గారిని కోరడం జరిగినది.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
శనివారం 07 ఫిబ్రవరి 2025

# ప్రభుత్వ పథకాలు కూటమి నాయకులకేనా.. ఇతరులకు వర్తించవా -కౌన్సిలర్ మూలి మహేశ్వర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో గత వారం,పది రోజుల క్రితం పులివెందుల అగ్రికల్చర్ అధికారుల ఆధ్వర్యంలో పులివెందుల మండలంలోని ఒక గ్రామాన్ని యూనిట్ గా తీసుకుని తేనెటీగలు ,వానపాముల పెంపకంపై ఒక ప్రోగ్రాం తీసుకోవడం జరిగింది. ఈ ప్రోగ్రాంలో గ్రామ ప్రజలకు మొత్తానికి తెలియ కుండా కేవలం కూటమి నాయకులు వారికి అనుకూలమైన ప్రదేశంలో అధికారులు సమావేశం నిర్వహించారని కౌన్సిలర్ మూలి మహేశ్వర్ రెడ్డి అధికారులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ కేవలం కూటమి, కూటమికి అనుకూలంగా ఉన్న కొంతమందిని లబ్ధిదారులకు గుట్టుచప్పుడు కాకుండా అధికారులు ఎంపిక చేయడం జరిగింద న్నారు. శుక్రవారం గ్రామంలో అధికారులు ఆ లబ్ధిదారులకు ఫోటోలు తీయడానికి గ్రామానికి రావడం జరిగింద న్నారు . ప్రోటోకాల్ ప్రకారం అక్కడ నిర్వహించిన సమావేశానికి స్థానిక కౌన్సిలర్లు కానీ , స్థానిక నాయకులు గానీ గ్రామ ప్రజలకు గాని చెప్పకుండా కేవలం కూటమి అను కూలంగా ఉండే ఒక 20 మందిని మాత్రం పిలువు కొని వాటి గురించి ఆ వచ్చే పథకాన్ని వారికి మాత్రమే తెలియజేసి వారికి మాత్రమే లబ్ధి పొందే లా అధికారులు చూస్తున్నారు అన్నారు. ఉన్నత అధికారులు ఈ విషయాన్ని సమగ్రంగా విచారణ చేసి ఇప్పటికైనా గ్రామ ప్రజలకు సమాచారాన్ని గ్రామ రచ్చబండ దగ్గర సమావేశం నిర్వహించి వాటి గురించి తెలియజేయాలని ఆయన కోరారు. ఏ నాయకుని ప్రలోభాలకు లొంగని అధికారులను పంపించి అవి నిజంగా ప్రభుత్వం చెప్పిన విధంగా వాళ్ళు దాని అమలు చేశారా లేదా నార్మ్స్ ప్రకారం ఉన్నవా లేవా అసలైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వ పథకాలు ప్రజల కు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గతంలోఇంతకు మునుపు వీఆర్వో ఎమ్మార్వో ఆధ్వర్యంలో అదే స్థలములో సమావేశం నిర్వహిస్తే గ్రామ ప్రజలు తో కలిసి కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింద న్నారు. అప్పుడు ఎమ్మార్వో భవిష్యత్తులో అక్కడ ఏ సమావేశం నిర్వహించకుండా చర్యలు తీసుకుని టామని మాట ఇవ్వడం జరిగింద న్నారు. కానీ మళ్లీ మళ్లీ ప్రభుత్వ అధికారులు కూటమి నాయ కుల సొంత స్థలాలలో లో సమావేశం నిర్వహించి వారికి సంబంధించిన వారికి అవగాహన పరుస్తు న్నారు అన్నారు. ముఖ్యంగా స్థానిక కౌన్సిలర్ కు ఆహ్వానం లేకుండా ప్రోటోకాల్ పాటించకుండా ఈ సమావేశం నిర్వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులు కోరుతున్నాము అన్నారు.

# రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడిపిస్తూ రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తున్న కూటమి ప్రభుత్వం

## - ఎంపీ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

రెడ్ బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపించాయని, ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నివాసం ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ 19నెలల్లో రాష్ట్రంలో ఏమీ అభివృద్ధి జరగలే దన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చకపోవడం దారుణం అన్నారు . మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడంతో పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్య దూరమవు తుందన్నారు. రాష్ట్రంలో ఇంకా రెడ్బుక్ రాజ్యాంగం నడుస్తూనే ఉంది అన్నారు. మాజీ మంత్రుల ఇళ్ల పైన టిడిపి గుండాలు విరుచుక పడడం ఏమిటన్నా రు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. నిరుద్యోగు లు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తున్నారన్నా రు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తే వైకాపా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయన్నారు. అంతకు ముందుగా పులివెందు ల నియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదా నంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేం దుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

# కనుమరగవుతున్న మన సంప్రదాయ కళారంగాన్ని ప్రజల ముందుకు

## సాంస్కృతిక విలువలు కాపాడేలా కార్యక్రమాలు



ప్రజాభూమి,పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలో శ్రీరంగనాథ స్వామి మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నా యని ఆలయ కమిటీ మెంబర్ పొట్టిపాటి మాధవా చారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక, పౌరాణిక రంగస్థలం నాటక ప్రదర్శనలు నిర్వహిస్తు న్నామన్నారు.ప్రజల్లో ఆనందంతో పాటు ఆధ్యాత్మి క భావనలు నింపడమే కమిటీ లక్ష్యంగా పెట్టుకుంద న్నారు. కనుమరుగవుతున్న మన సంప్రదాయ కళారంగాన్ని మళ్లీ ప్రజల ముందుకు తీసుకురా వాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా నాటకాలు ఏర్పాటు చేస్తున్నారని ఈ క్రమంలో ఈ నెల 8, 9 తేదీల్లో ప్రత్యేకంగా రంగస్థలం నాటక ప్రదర్శనలు జరగను న్నాయన్నారు. పౌరాణిక ఘట్టాలతో ప్రేక్షకులను అలరించేందుకు కళాకారులు సన్నద్ధమవుతున్నా రని తెలిపారు. సాంస్కృతిక విలువలు కాపాడేలా ఈ కార్యక్రమాలు రూపకల్పన చేసినట్లు వెల్లడిం చారు. స్వామివారి ఉత్సవాల్లో ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొనాలని కమిటీ విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఈ నాటక ప్రదర్శనలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఉత్సవాలకు మరింత శోభను చేకూరుస్తాయని కమిటీ ఆశాభావం వ్యక్తం చేస్తోందని పేర్కొన్నారు.

# రామలింగ చౌడేశ్వరి అమ్మవారికి విశేష పూజలు



ప్రజాభూమి,పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన సాక్షిమాత,కాశీ విశాలాక్షి అయిన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించా రు.పవిత్రమైన మాఘమా సము , 3 వ శుక్రవారము పురస్కరించుకుని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, కుంకుమార్చన ,మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం అమ్మవారు విశేష పూల అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేకించి ఆలయున రాహుకాల దీపాలు వెలిగిం చి రాహుకాల పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ ప్రతి శుక్ర,పౌర్ణమి, అమావా స్య రోజున అమ్మవారికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి తమ మొక్కలు చెల్లించుకో వడం జరుగుతుందన్నారు.ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి.మాఘ మాస మూడవ శుక్రవారము సందర్భం గా సాయంత్రము 6 గంటలకు ఆలయ ప్రాంగణం లో అమ్మవారి పల్లకి ప్రాకారోత్సవ సేవ వైభవోపేతం గా జరిగినది.. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసినటువంటి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఫుడ్ చైర్మన్ కు స్వాగతం పలికిన గోదాం డిప్యూటీ తహాశీల్దార్



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల చౌక దుకాణాలు, అంగన్వాడి సెంటర్లు తనిఖీల్లో భాగంగా శుక్రవారం పులివెందు లకు చేరుకున్న ఫుడ్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డిని పులివెందుల గోదాం డిప్యూటీ తహాశీల్దార్ నాగరాజు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆయనను దుశాల్వాతో సత్కరించి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా గోదాంలోని సమస్యలను ఆయనను అడిగి తెలుసుకున్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

పేదప్రజల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి అన్నారు.శుక్రవారంపులివెందుల పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడు తూ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న 56 మంది లబ్ధిదారులకు మంజూరైన మొత్తం 32 లక్షల 86 వేల 873 (32,86,873)/- రూపాయలవిలువైన చెక్కులను ఇవ్వడం జరిగిం దన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో పేదవాడి ఆరోగ్యానికి భరోసా కల్పిస్తు న్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ అందేలా కృషి చేస్తామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు అన్నారు ఈ సంద ర్భంగా చెక్కుల అందుకున్న వారు మాట్లాడుతూ ఆపద సమయంలో ఆర్థికంగా ఆదుకుని, మెరుగైన వైద్యం కోసం సాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ,పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి కి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ దరఖాస్తులపై త్వరగా స్పందించి చెక్కులు మంజూరు చేయడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

# నూతన ఎస్సై ని కలిసిన జనసేన పార్టీ నాయకులు



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై. తాహీర్ హుస్సేన్ ను జనసేన పార్టీ నాయకులు డా.దాసరి రవిశం కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పట్టణంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలను ఎస్సై దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ప్రధాన రహదారులపై వాహనాల రద్దీ, అక్రమ పార్కింగ్, పాఠశాలల సమీపంలో ట్రాఫిక్ నియంత్రణపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మండల పరిధిలో శాంతి భద్రతలు పటిష్టం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై. తాహీర్ హుస్సేన్ మాట్లాడుతూ, ప్రజల భద్రతే తన ప్రధాన లక్ష్యమని, ట్రాఫిక్ నియంత్రణతో పాటు శాంతి భద్రతల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు కడప జిల్లా అధ్యక్షులు కేపి.వెంకటరమణ, జనసేన పార్టీ నాయకులు గోసల ఆంజనేయులు, నాగ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ రంగనాధుని కళ్యాణం

## కళ్యాణోత్సవంలో పాల్గొన్న అశేష భక్త జనవాహిని



ప్రజాభూమి,పులివెందుల

పులివెందులలో వెలసిన శ్రీరంగనాథ స్వామివారి కళ్యాణం శుక్రవారం స్థానిక పూలంగళ్ల సర్కిల్ వద్ద ఉన్న కళ్యాణ మండపం వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించారు. చల్లా వంశీయుల ఆధ్వర్యంలో ప్రధానార్చకులు కృష్ణరాజేశ శర్మ అర్చక బృందం నేతృత్వంలో ఈ కార్యక్రమాలను నిర్వహిం చారు. ఉదయం నిర్వహించిన స్వామివారి కల్యాణానికి మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అలాగే వివిధ ప్రాంతాల్లో ఉన్నటువంటి శ్రీ రంగనాథస్వామి వారి భక్తులు కూడా ఈ కార్యక్రమాలకు పెద్ద సంఖ్య లో హాజరయ్యారు. శాస్త్ర యుక్తంగా,వేదమంత్రాలు సాక్షిగా శ్రీరంగనాథ ,శ్రీదేవి, భూదేవి అమ్మవార్ల కళ్యాణాన్ని అర్చకులు నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో చల్లా వంశీయులు,చల్లా నారాయణస్వా మి, చల్లా చంద్రశేఖర్ దంపతులు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో శ్రీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, శ్రీ రంగనాథ స్వామి మాజీ చైర్మన్ పబ్బతి నారాయణ, కార్యవర్గ సభ్యులు మల్లికార్జున, మాధవాచారి, మేడం దినేష్ కుమార్ , దశరథ రామిరెడ్డి,అల్లం రంగనాయకులు రాయల్, తగితంతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**పురవీధుల్లో ఊరేగిన కళ్యాణ రంగడు :**పూలంగళ్ళ సర్కిల్లో నిర్వహించిన కళ్యాణ వేడుకలు అనంతరం శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్ల సమేతంగా పులివెందుల పురవీధుల్లో సాయంత్రం వేళ స్వామివారు ఊరేగారు. శ్రీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రథంపై ప్రత్యేకంగా అలంకరించిన గుర్రాలను అమర్చిన వాహనంలో స్వామివారు పర్యటించారు. ఈ వాహనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని కాయ కర్పూరం సమర్పించారు.

**గజవాహనంపై రాత్రి పర్యటించిన శ్రీరంగడు :** శ్రీ రంగనాథ స్వామి తన దేవేరులతో కలిసి రాత్రి గజవాహనంపై మళ్ళీ మరోసారి పురవీధుల్లో పర్యటించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ గజవాహనంపై స్వామివారు ఊరేగారు. ఈ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

# శీతల గంగమ్మ కు ప్రత్యేక పూజలు



ప్రజాభూమి, సిద్దవటం:

మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పార్వతీపురం గ్రామంలో వెలసిన శ్రీ శీతల గంగమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారికి ఉదయాన్నే పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, రంగురంగుల పుష్పాల తో అమ్మవారిని సుందరంగా అలంకరించారు. గ్రామం లోని మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లిం చుకున్నారు. గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యా లతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల మహిళా భక్తులు పాల్గొన్నారు.

# భూ ఆక్రమణలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలి





ప్రజాభూమి, సిద్దవటం:

వైఎస్సార్ కడప జిల్లా, సిద్దవటం మండలం, పెద్దపల్లె రెవెన్యూ గ్రామ పరిధిలోని ఉప్పరపల్లె సమీపంలో గల సర్వే నెంబరు-937 కడప-రేణిగుంట గ్రీన్‌ఫీల్డ్ హైవే వస్తుండటంతో ఈ ప్రాంతంలో భూముల విలువ పెరిగింది. దీనిని ఆసరాగా చేసుకుని గత ప్రభుత్వంలోని ఓ స్థానిక వైసీపీ నేత సుమారు పది ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి భూమిలో చుట్టూ కంచె వేసి, బోరు బావి మరియు డ్రిప్ సౌకర్యం ఏర్పాటు చేసుకుని నిమ్మ, దోస లాంటి పంటలు సాగు చేస్తున్నారు. ఇదే సర్వే నెంబరులోని భూమి కోసం మాధవరం గ్రామానికి చెందిన దళిత కుటుంబాలు 15 ఏళ్లుగా పోరాడుతున్నాయి. వీరికి భూమి మంజూరుకు సంబంధించి ఎండార్స్‌మెంట్ పత్రాలు ఉన్నా, ఇప్పటికీ భూమిని అప్పగించలేదని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రెవెన్యూ సిబ్బందిని పంపించి విచారణ జరిపి ఆక్రమణ దారులపై తగు కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# 22న జరగబోయే చేనేత గర్జన ను జయప్రదం చెయ్యండి



ప్రజాభూమి, సిద్దవటం:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22వ తేదీన మంగళగిరిలో నిర్వహించబోయే చేనేత గర్జన జయప్రదం చేయాలని సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామ పంచాయతీ యస్.కె.ఆర్ నగర్లోని శ్రీ భద్రావతి భావనారాయణ ఆలయప్రాంగణంలో శుక్రవారం చేనేత కార్మికులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేతల న్యాయపరమైన డిమాండ్ల సాధనకై 22న చలో మంగళగిరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ చేనేత గర్జనలో కడపజిల్లా లోని అన్ని చేనేత సంఘాలు, సహకార సంఘాలు, వస్త్ర వ్యాపారస్తులు, దుకాణ దారులు, చేనేత కార్మికులు భారీగా తరలి వెళ్ళాలని పిలుపు నిచ్చారు. చేనేత హక్కులను కాపాడు కొనుటకు ఫిబ్రవరి 22 ఆదివారం 10గంటలకు మంగళగిరిలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ గాలి గోపురం నుండి నేతన్న సర్కిల్ వరకు భారీ ర్యాలీగా వెళ్ళి నేతన్న సర్కిల్ వద్ద చేనేత సభను నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు శ్రీరాందాస్ వెంకట్, అవ్వారు రవిశంకర్, మునగపాటి సుబ్బరాయుడు, శ్రీరాందాసు ఆంజనేయులు, బిట్టా బాబు రావు, గడ్డం నరసింహులు, శ్రీరాందాస్ మస్తాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని సత్కరించిన కూటమి నేతలు



ప్రజాభూమి, సిద్ధవటం:

సిద్ధవటం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్గా బుధవారం బాధ్యతలు చేపట్టిన పోకల హారికను గురువారం మండల కూటమి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పోలీస్ స్టేషన్కు వెళ్లిన నాయకులు ఆమెకు పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంటు టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల సమస్యల పరిష్కారానికి నూతన ఎస్సై తమ వంతు కృషి చేయాలని కోరారు. ప్రజా సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. మండల అభివృద్ధి మరియు రక్షణలో పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామని నేతలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం ఎస్సై హారిక మాట్లాడుతూ మండలంలో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావులేకుండా చూస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి కడితం రామ మోహన్ నాయుడు, పెద్దపల్లి మాజీ వార్డ్ సభ్యులు పుత్తా ఎల్లయ్య, మన ఊరికోసం స్వచ్ఛంధ సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్, రావుల సుబ్బారెడ్డి, మాధవరం వార్డ్ సభ్యులు సామల చెంగయ్య, మాధవరం టిడిపి నేత సాదు వెంకటేష్ ,సిద్దవటం టిడిపి యూనిట్ ఇంచార్జి పుత్తా శివానంద రాయల్, మాధవరం టిడిపి యూనిట్ ఇంచార్జి గూండ్ల నాగేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# చౌక దుకాణాలు , అంగన్వాడి సెంటర్ లు ఆకస్మిక తనిఖీ చేసిన ఫుడ్ చైర్మన్



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలో చౌక దుకాణాలను, అంగన్వాడి సెంటర్లను శుక్రవారం ఫుడ్ కమిటీ చైర్మన్ విజయ్ ప్రతాపరెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ చౌక దుకాణాలలో ఎలాంటి అవకతవకలు జరగడం లేదన్నారు. ప్రజలకు సక్రమంగా డీలర్లు రేషన్ పంపిణీ చేస్తున్నారన్నారు. పిల్లలకు రావల సిన సరుకులన్నీ సక్రమంగా అందుతున్నాయా లేదా అని అంగన్వాడీలను అడిగి తెలుసుకున్నా రు.ఏవైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురా వాలన్నారు. అంగన్వాడి సెంటర్లలో పిల్లల సంఖ్య తక్కువగా ఉందన్నారు. పిల్లలను పెంచే విధంగా అంగన్వాడీ టీచర్లు ఆయాలు చూడాలన్నారు. అనవసరమైన సెంటర్లను తగ్గిస్తే సరిపోతుంది ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహశీల్దార్ సుధీర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని
# ఐదు కోట్ల 91 లక్షలతో నిధులతో సిసి రోడ్లు తాగునీరు పనులకు శ్రీకారం



ప్రజాభూమి సూళ్లూరుపేట టౌన్
తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మున్సిపాలిటీ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సూళ్లూరు పేట మున్సిపాలిటీ పరిధిలో 5 కోట్ల 91 లక్షలతో నిధులతో త్రాగునీరు, సిసి రోడ్లు, సిసి డ్రైన్స్, అన్ని పనులకు శ్రీకారం చుట్టి పనులు మొదలు పెట్టామని, మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న తమ వద్దకు అర్జీ రూపంలో తీసుకువచ్చి సమస్య పరిష్కరించుకోవాలని తెలియజేశారు. సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధికి నేను ఎప్పుడు కట్టుబడి ఉంటానని, సూళ్లూరుపేట నియోజకవర్గం అభివృద్ధి నా ధ్యేయం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చిన్నెయ్య, తిరుమూరు సుధాకర్ రెడ్డి, చిట్టేట్టి పెరుమాళ్, వార్డు కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యాంజలి 2.0 మండల స్థాయి అవగాహన కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి
బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యాంజలి 2.0 కార్యక్రమంపై మండల స్థాయి అవగాహన సదస్సు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో వివరించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, విద్యాంజలి 2.0 కార్యక్రమం ద్వారా పూర్వ విద్యార్థులు, దాతలు, స్వచ్ఛంద సంస్థలు పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావచ్చని తెలిపారు. విద్యా ప్రమాణాలు మెరుగుపడేందుకు సమాజ సహకారం ఎంతో అవసరమని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళా న్యాయవాది హత్యకు పాల్పడ్డ దుండగులను కఠినంగా శిక్షించాలి

**-న్యాయవాదులకు సంరక్షణ చట్టం కల్పించాలి**
**-నగరి జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో న్యాయవాదులు నిరసన**



ప్రజాభూమిప్రతినిధి - నగరి
తెలంగాణ కరీంనగర్ జిల్లాకు చెందిన మహిళా న్యాయవాది స్వప్న దారుణ హత్య ఘటనను నిరసిస్తూ నగరి న్యాయవాదుల బార్ అసోసియేషన్ సభ్యులు విధులు బహిష్కరించి నిరసన చేపట్టారు. శుక్రవారం ఈ సందర్భంగా నగరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేలాయుధం సభ్యులతో కలిసి ఒక్కరోజు విధులు బహిష్కరించారు. అనంతరం జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో నిరసన తెలిపారు.అనంతరం బార్ సభ్యులతో కలిసి సివిల్ జడ్జి సి.జానకి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేలాయుధం, ఉపాధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి జాన్‌జోష్, సహకార్యదర్శి తిరుమల, ట్రెజరర్ అరుణ్, సీనియర్ న్యాయవాదులు మురళీధర్,సోమసుందరం, చిరంజీవి,ఈజీ బాబు, మాణిక్యవాసగం, మహాదేవన్, త్యాగరాజన్ .బాబు.రాము. లోకేష్. మోహన్. తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెల 14న లోకధాలత్

ప్రజాభూమిప్రతినిధి - నగరి
వచ్చే నెల 14వ తేదీన నేషనల్ లోకధాలత్ నిర్వహిస్తున్నట్లు నగరి ఇన్చార్జి పుత్తూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి సి.జానకి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేసులు పెండింగ్ ఉన్నవారు లోకధాలత్ను సద్వినియోగం చేసుకొని కేసులు పరిష్కరించుకోవాలన్నారు.

## శ్రీకాళహస్తి--తడ ప్రధాన రహదారిపై పొంచి ఉన్న ప్రమాదం

### కల్వర్టు వద్ద గుంతలు... నిత్యం ప్రమాదాలు



ప్రజాభూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని కారణమిట్ట గ్రామ సమీపంలో ఉన్న కేటీ రోడ్డుకి ఆనుకొని ఉన్న కల్వర్టు వద్ద ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన రహదారి పరిస్థితి తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఇటీవల జరిగిన తులాని ప్రాజెక్ట్ గ్యాస్ పైప్‌లైన్ పనుల సమయంలో కాలువలను సరిగా పూడ్చకపోవడంతో రోడ్డు పక్కన పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఈ మార్గం శ్రీకాళహస్తి--తడ ప్రధాన రహదారి కావడంతో రోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు స్పష్టంగా కనిపించకపోవడంతో ద్విచక్ర వాహనదారులుఆటో డ్రైవర్లు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికే పలుమార్లు ప్రమాదాలు జరిగినా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై గ్రామ ప్రజలు స్పందిస్తూ, గ్యాస్ పైప్‌లైన్ పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు నిబంధనలకు విరుద్ధంగా కాలువలను అస్తవ్యస్తంగా వదిలేయడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే గుంతలను పూడ్చి రహదారిని సురక్షితంగా మారుస్తూ చర్యలు తీసుకో వాలని హెచ్చరించారు.కనీసం హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని స్థానికులు పేర్కొంటున్నారు.అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని వాహనదారులు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# పి.ఎస్.హెచ్.ఎం ల సమస్యలపై సమగ్ర కార్యాచరణ -ఫోరం రాష్ట్ర నాయకులు







ప్రజాభూమిప్రతినిధి - నగరి
పుత్తూరు:రాష్ట్రంలో మోడల్ ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ల (పి.ఎస్.హెచ్.ఎం) ఫోరం జిల్లా కార్యవర్గాలను ఏర్పాటు చేసి ఆర్థికేతర సమస్యలపై సమగ్ర ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని రాష్ట్ర ఫోరం కార్యదర్శి శ్రీనివాసులు, అసోసియేట్ ఉపాధ్యక్షుడు జి.వి రమణ పుత్తూరులో శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పి.ఎస్.హెచ్.ఎం ల నియామకాలు గందరగోళ పరిస్తితిలో జరిగిందని తెలిపారు. రానున్న ఏప్రిల్ నెలలో జరగనున్న బదిలీల్లో తిరిగి పి.ఎస్.హెచ్.ఎం లకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి స్కూల్ అసిస్టెంట్ లుగా పంపించాలని డిమాండ్ చేశారు. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో ఉన్న మోడల్ పాఠశాలలకు ప్రత్యేక డైస్ కోడ్ ఇవ్వాలని కోరారు. మోడల్ పాఠశాలలలో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ టీచర్లకు సెలవులను మంజూరు చేసే అధికారం పి.ఎస్.హెచ్.ఎం లకు ఇవ్వాలని సూచించారు. స్కూల్ అసిస్టెంట్లు గా పనిచేస్తూ బదిలీ పై పనిచేస్తున్న పి.ఎస్.హెచ్.ఎం లను సెకండరీ గ్రేడ్ టీచర్లుగా పరిగణించకుండా తమ సబ్జెక్ట్ ను మాత్రమే బోధన చేసే విధంగా ప్రత్యేక జాబ్ చార్ట్ విడుదల చేయాలని కోరారు. మోడల్ ప్రైమరీ స్కూల్‌లో ఉండాలనుకునే పి.ఎస్.హెచ్.ఎం లను కొనసాగిస్తూ జనవరి 13 వ తేదీ ఇచ్చిన మెమోను అందరికీ ఆమోదయోగ్యంగా సవరించాలని కోరారు.పి.ఎస్.హెచ్.ఎం లను అడ్మినిస్ట్రేషన్ మాత్రమే పరిమితం చేస్తూ, మోడల్ ప్రైమరీ స్కూల్ లో ఒక హెచ్. ఎం తో పాటు 5 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లను నియమించాలని డిమాండ్ చేశారు.

**పి.ఎస్.హెచ్.ఎం తిరుపతి జిల్లా కార్యవర్గం ఎంపిక :** పి.ఎస్.హెచ్.ఎం రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీనివాసులు తిరుపతి జిల్లా కార్యవర్గంను శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర శాఖ అధ్యక్షులు సి వి వి ప్రసాద్ ఎన్నికల అధికారిగా వ్యవహరించగా తిరుపతి జిల్లా కార్యవర్గ గౌరవ అధ్యక్షులుగా కె.గోపి (ఏర్పేడు), అధ్యక్షులుగా వి.వెంకటరమణ (నాగలాపురం), ప్రధాన కార్యదర్శి గా ఎస్.మధుసూధన్ రాజు (తిరుపతి రూరల్), కోశాధికారిగా కె.నరేష్ (వడమాలపేట), మహిళా అధ్యక్షురాలు గా డి.గీర్వాణి (తిరుపతి రూరల్), అసోసియేట్ అధ్యక్షులుగా వి.రజియా (ఏర్పేడు), వి.భాస్కర్ (కెవిబి పురం), అదనపు కార్యదర్శిగా పి.రవిశంకర్ (కెవిబి పురం), ఉపాధ్యక్షులుగా ఎ.శివశంకర్ (కె.వి.బి.పురం), ఆర్.శేఖరాచారి (నాగలాపురం), వై.శ్రీధర్ (పిచ్చాటూరు), ఎ.బి.సుబ్రహ్మణ్యం (పుత్తూరు), పి.రవికుమార్ (శ్రీకాళహస్తి), జి.మురళి (నారాయణవనం) కార్యదర్శులుగా ఎస్.రవీంద్రబాబు (రేణిగుంట), ఎ.మురళి (నాగలాపురం) ఎం.లక్ష్మీదేవి (ఏర్పేడు), ఎన్.రమేష్ బాబు (పెళ్లకూరు), కార్యనిర్వాహక సభ్యులుగా పి.బాబు (కెవిబి పురం), టి.మమత ప్రశాంతి (ఏర్పేడు), కిరణ్‌కె కుమార్ (కెవిబి పురం), ఎస్.అబ్దుల్ ఖాదర్ (చిన్నగొట్టిగల్లు) ఎన్నికైనట్లు ప్రకటించారు.


# ప్రజలకు నాణ్యమైన పౌర సేవలు అందించాలి : డిఆర్ఓ కే మోహన్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:
ప్రజలకు నాణ్యమైన పౌర సేవలు అందించాలి అనిడిఆర్ఓ కే మోహన్ కుమార్ పేర్కొన్నారు శుక్రవారం స్థానిక కలెక్టర్ లోని ప్రత్యేక సమావేశం మందిరంలో పలు రెవిన్యూ అంశాలపై వర్క్ షాప్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాటిల్, డిప్యూటీ డైరెక్టర్ జయరాజు, చిత్తూర్ ఆర్డీవో శ్రీనివాసులు, నగరి ఆర్డీవో అనుపమ, పలమనేర్ ఆర్ డి ఓ భవాని, తదితరులు ఎమ్మార్వోలు, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు స్వత్వర పరిష్కారం అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయుచున్నదని తెలిపారు, అలాగే రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఇటీవల రెవెన్యూ క్లినిక్ లను ఏర్పాటు చేసిందని తెలిపారు.రీసర్వే టైమ్‌లైన్లు, రీసర్వేకు సంబంధించిన సర్క్యులర్లు, పట్టాదారు పాస్‌బుక్కుల పంపిణీ వంటి కీలక అంశాలపై సమీక్షించారుఅలాగే ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ (గ్రీవీఖ) ఏర్పాటు, వెబ్‌ల్యాండ్ అడంగల్‌పై జజూరా సవరించిన సూచనలు, వెబ్‌ల్యాండ్ 2.0 లో టెక్స్చువల్ మరియు స్పేషియల్ డేటా సవరణలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.1908 నాటి రిజిస్ట్రేషన్ చట్టం కింద ఆంధ్రప్రదేశ్ నిబంధనలకు ఈ క్రింది సవరణల అనుగుణం గా మ్యూటేషన్లపై సూచనలు చేశారు, రెవెన్యూ క్లినిక్ నిర్వహణ, ప్రజా పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలను నాణ్యతతో కూడిన పరిష్కారాలను ప్రజలకు అందించాలని ప్రజలతో స్నేహ పూర్వకం గా మెలగాలని సూచించారు. ప్రతి అర్జీని నిర్మిత గడువు లోపల ప్రజలకు ఇబ్బంది కలగకుండా పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని రెవెన్యూ సిబ్బంది అందరూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నాణ్య మైన మరియు పౌర దర్శకమైన సేవలందించాలని సూచించారు. సిసిఎల్ ఆదేశాల మేరకు డెలిగేషన్ ఆఫ్ పవర్స్ జాయింట్ కలెక్టర్ దగ్గర ఉన్న అధికారాలను ఆర్డీవోలకు, ఆర్డీవోల దగ్గర ఉన్న అధికారాలను ఎమ్మార్వోలకు బదిలాయించాలని ఈ వర్క్ షాప్ లో చర్చించడం జరిగిందని తెలిపారు, వివిధ సమస్యలు పై వచ్చిన దరఖాస్తు దారునికి సంతృప్తి స్థాయిని పెంచాలని కోరారు. నోషనల్ ఖాతాలు, రెగ్యులర్ ఖాతాలు, చేయాలని తెలిపారు. జీరో ఖాతాలో ఉండకూడదని తెలిపారు. డూప్లికేట్ సర్వే నెంబర్లు తొలగించాలి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల 5 వ తేదీన రెండు గ్రామాలలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, రెవిన్యూ అధికారులు, డిప్యూటీ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా సిజేరియన్ డెలివరీల పెరుగుదలపై

## - లోక్‌సభలో ప్రశ్నించిన ఎంపీ గురుమూర్తి



ప్రజా భూమి ప్రతినిధి :తిరుపతి జిల్లా
తిరుపతి లోక్‌సభ సభ్యులు మద్దిల గురుమూర్తి గారు నేడు పార్లమెంట్‌లో దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో సిజేరియన్ డెలివరీలు అధికంగా జరుగుతున్న అంశంపై కీలక ప్రశ్న లేవనెత్తారు. ఇది తల్లులు, శిశువులు, వారి కుటుంబాలను ఆందోళనకు గురిచేస్తున్న ప్రజా సమస్య అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్ లోక్‌సభలో సమాధానం ఇచ్చారు.కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం, గత కొన్ని సంవత్సరాలుగా దేశంలో సిజేరియన్ డెలివరీలు గణనీయంగా పెరిగాయి. 2008--09 సంవత్సరంలో సుమారు 10 లక్షల సిజేరియన్ డెలివరీలు నమోదు కాగా, 2024--25 నాటికి ఈ సంఖ్య 54 లక్షలకు పైగా పెరిగిందని ప్రభుత్వం తెలిపింది. అయితే మొత్తం ప్రసవాల సంఖ్యలో పెద్దగా మార్పు లేకపోయినా, సిజేరియన్ డెలివరీల వాటా మాత్రం వేగంగా పెరుగుతుండటం ఆందోళన కలిగించే అంశమని స్పష్టం చేసింది. ఈ పెరుగుదల ముఖ్యంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఎక్కువగా కనిపిస్తున్నట్లు ప్రభుత్వం అంగీకరించింది.సిజేరియన్ డెలివరీలు పెరగడానికి పలు కారణాలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. తల్లి వయస్సు ఎక్కువగా ఉండటం, ఒకేసారి జంట లేదా ఎక్కువ గర్భధారణలు, శిశువుకు ఇబ్బందులు ఏర్పడటం, గతంలో సిజేరియన్ జరగడం, ప్రసవం ఆలస్యం కావడం, ప్లాసెంటా సంబంధిత సమస్యలు వంటి వైద్య కారణాలతో పాటు, కొన్ని సందర్భాల్లో రోగులు లేదా వారి కుటుంబ సభ్యుల అభిరుచులు కూడా నిర్ణయంపై ప్రభావం చూపుతున్నాయని వివరించింది.అయితే ఇదే కాలంలో దేశంలో శిశు మరణాల రేటు మరియు మాతృ మరణాల రేటు గణనీయంగా తగ్గాయని ప్రభుత్వం తెలిపింది. గత రెండు దశాబ్దాల్లో తల్లి మరియు శిశు ఆరోగ్యంలో మెరుగుదల రావడం ప్రభుత్వ పథకాలు, ఆసుపత్రి ప్రసవాల పెరుగుదల ఫలితమని పేర్కొంది. అయినప్పటికీ, అవసరం లేని సిజేరియన్ డెలివరీలు తల్లి ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావం చూపే ప్రమాదం ఉన్నందున, వాటిని నియంత్రించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం స్పష్టం చేసింది.అనవసర సిజేరియన్ డెలివరీలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. సిజిహెచ్ఎస్ పరిధిలో ఉన్న ఆసుపత్రులు సాధారణ ప్రసవాలు మరియు సిజేరియన్ ప్రసవాల నిష్పత్తిని ప్రజలకు స్పష్టంగా ప్రదర్శించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో లక్ష్య కార్యక్రమం ద్వారా సిజేరియన్ డెలివరీలపై ప్రత్యేక ఆడిట్ నిర్వహిస్తున్నామని, ప్రసవ సేవలపై డేటా పర్యవేక్షణను మరింత బలోపేతం చేశామని వివరించారు. గ్రామీణ, దూర ప్రాంతాల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేందుకు నైపుణ్యం కలిగిన వైద్య సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు.తల్లి, శిశువుల ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు కేంద్ర ప్రభుత్వం జనని సురక్ష యోజన, జనని శిశు సురక్ష కార్యక్రమం, ప్రధాన్ మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్, లక్ష్య, సుమన్ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు కూడా మంత్రి వివరించారు. ఈ పథకాల ద్వారా ఉచిత ప్రసవ సేవలు, సిజేరియన్ సహా అన్ని వైద్య సేవలు, మందులు, రవాణా, నాణ్యమైన గౌరవప్రదమైన చికిత్స అందిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ, ప్రసవం సహజ ప్రక్రియ అని, వైద్య అవసరం ఉన్నప్పుడు మాత్రమే సిజేరియన్ జరగాలని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అనవసరంగా జరుగుతున్న సిజేరియన్ డెలివరీల వల్ల ప్రజలపై ఆర్థిక భారం మరియు ఆరోగ్యపరమైన ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తడం ద్వారా ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. తల్లి, శిశువుల ఆరోగ్యం దేశ భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశమని, ఈ విషయంలో ప్రభుత్వ పర్యవేక్షణ, ప్రజల అవగాహన, బాధ్యతాయుత వైద్య సేవలు అత్యంత అవసరమని ఆయన అన్నారు.

# వైయస్ షర్మిల రెడ్డి సభ ఏర్పాట్లను పర్యవేక్షించిన కాంగ్రెస్ నేతలు



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్
పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ సంరక్షణ యాత్ర లో భాగంగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలో కోటపోలూరు గ్రామం వద్ద జరుగు సభ ఏర్పాట్లను పర్యవేక్షించిన కాంగ్రెస్ నేతలు.కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నీరు కారుస్తూ క్రొత్తగా తీసుకొస్తున్నటువంటి చట్టం పై నిరసన తెలియజేస్తూ ప్రజలతో మమేకమై కొత్త చట్టం యొక్క నష్టాన్ని తెలియజేయడం కొరకు జిల్లాల పర్యటనలో భాగంగా తిరుపతి జిల్లా, సూళ్లూరుపేట నియోజకవర్గం, కోటపోలూరు గ్రామానికి విచ్చేస్తున్నారని ప్రజల అత్యధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని నేతల కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు బాలగురవం బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు తమటం వెంకట నరసింహులు, జనతా శ్రీనివాసులు, సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త మామండూరు వెంకటాచలపతి, శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, రాజారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ రాయల్, జానకి రామయ్య, చంద్రశేఖర్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లపై శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో సమీక్ష ....

**సమీక్షా లో పాల్గొన్న దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి ఎమ్మెల్యే వెంకట సుధీర్ రెడ్డి -తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ వెంకటేశ్వర్లు**



ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి ఆనం కు ఆలయ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. మంత్రి ఆనం ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం మహాశివరాత్రి పర్వదినం రోజున లక్షలాది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.భక్తుల క్యూలైన్ నిర్వహణ, దర్శన వేగవంతం, ప్రసాద పంపిణీ, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుధ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అదేశించారు. ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, భక్తుల భద్రత కోసం పోలీసు శాఖతో సమన్వయం చేయాలని స్పష్టం చేసారు.అత్యవసర వైద్య సేవలు, అంబులెన్సులు, ఫైర్ సేఫ్టీ చర్యలు సిద్ధంగా ఉంచాలని సంబంధిత శాఖలను మంత్రి ఆనంసూచించారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగ భక్తులకు ప్రత్యేక దర్శన సౌకర్యాలు కల్పించాలని మంత్రి అదేశించారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ హరి జవహర్లాల్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఆలయ చైర్మన్ కొట్టె సాయి, కార్య నిర్వహణ అధికారి బాపిరెడ్డి , డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి. వేద పండితులు. మున్సిపల్ శాఖ కమిషనర్. వివిధ శాఖ అధికారులు.ఉన్నతాధికారులు, ఆలయ సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా వీడ్కోలు సభ



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం
రామచంద్రపురం మండలం, కమ్మ కండ్రిగ గ్రామం శ్రీ చేకూరి నాగమ నాయుడు ఎర్రమ్మల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్‌లో శుక్రవారం ఘనంగా 10వ తరగతి విద్యార్థుల మరియు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినుల వీడ్కోలు సభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కె. సునీత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చక్కగా చదువుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ నాయుడు మాట్లాడుతూ పేదరికం పోవాలంటే విద్య ఏకైక మార్గమని విద్య ఆవశ్యకతను పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు తరగతి వారీగా హాజరులో ప్రథమ స్థానములో నిలబడిన విద్యార్థులకు, పరీక్షలలో మంచి మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ వైస్ చైర్మన్ అబూబిన్, దాతలు కాకర్ల దేవరాజుల నాయుడు,హనుమంతు నాయుడు, ఎస్ ఎల్ టి ఏ జిల్లా అధ్యక్షులు దొడ్డ ఉమామహేశ్వర్ ఐ.వెంకటరామయ్య, బ్రహ్మం, కృష్ణార్జున రెడ్డి, దిలీప్ కుమార్, కోటేశ్వర బాబు, శ్రీరాములు విశ్వనాథం, శాంతి, హిమబిందు, భార్గవి, లీలారాణి, మునిరాజ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 9
శనివారం 07 ఫిబ్రవరి 2025

# మలేరియా చికెన్ గున్యా డెంగ్యా - వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ప్రజా భూమి ప్రతినిధి :రేణిగుంట



రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆదేశాల మేరకు హెల్త్ సూపర్వైజర్ కామరాజు సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటయ్య తో కలిసి తూకివాకం హరిజనవాడలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు.దోమల వృద్ధికి అవకాశం లేకుండా తాము నివసించే చోట గృహాలలో మరియు పరిసరాలలో ఎక్కడ కూడా నీరు నిలువ లేకుండ చూసుకోవాలని ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను దోమల వ్యాధులపై హెచ్చరిస్తూ అవగాహన కల్పించారు.కిటికీలకు మెష్ అమర్చుకోవాలనీ,లేదంటే దోమకాటుకు మలేరియా, డెంగ్యూ, చికున్గున్యా, బోదకాలు,మెదడు వాపు వంటి వ్యాధులు



వస్తాయని పేర్కొన్నారు.ప్రతి శుక్రవారం క్రమం తప్పకుండా ఫ్రైడే డ్రైడే నియమాలను మహిళలు పాటించాలని తద్వారా లార్వా వృద్ధి నివారించబడి, దోమల వ్యాధుల వ్యాప్తి జరగదని పేర్కొన్నారు.అంతేకాక క్రొత్త లెప్రసీ కేసులు గుర్తించే ఇ్శూజ-స్పర్శ కుష్ఠ వ్యాధిపై అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఈవ్యాధి శరీరంపైన స్పర్శలేని రాగి రంగు మచ్చలు,పొడలు, నొప్పి లేని పుండ్లు, కళ్ళు పూర్తిగా మూసుకోలేక పోవడం,కనుబొమల మీది మరియు కనురెప్పల మీది వెంట్రుకలు రాలిపోవడం, చెవి మరియు ముక్కు తమ్మెలు మందంగా మారి ఉండడం,నూనె పూసినట్లు నిగనిగలాడే చర్మం కలిగి ఉండటం వంటి లక్షణాలు ఉంటే అవి కుష్ఠ వ్యాధి లక్షణాలుగా అనుమానించ వలసి ఉంటుందన్నారు. ఈవ్యాధి మైకోబాక్టీరియం లెప్రే అను సూక్ష్మ క్రిమి వలన వ్యాపిస్తుందని,ఒకరి నుంచి ఒకరికి డ్రాప్లెట్స్ ఇన్ఫెక్షన్,లేదా రోగితో దీర్ఘకాలిక దగ్గరి సంబంధం ఉంటే రావచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. అంతే తప్ప ఈ కుష్ఠువ్యాధి ఏ పాపం లేదా శాపం వలన రాదని అది ప్రజల అపోహ మాత్రమేనని పేర్కొన్నారు. ఎవరికి వారే స్వయంగా పైన పేర్కొన్న లక్షణాలు ఏవైనా ఉన్నాయేమో పరీక్షించుకోవడం మేలని, స్వీయ పరీక్షలే ఎంతో శులభం,శ్రేష్టం అని తెలిపారు.కుష్ఠ లక్షణాలు ఉంటే వ్యాధి నిర్ధారణ కొరకు ఆశకార్యకర్త, ఏఎన్ఎమ్ లేదా ఎమ్మెల్ హెచ్పీల ద్వారా దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల్ని సంప్రదించి అక్కడ అవి కుష్ఠ వ్యాధిగా నిర్ధారణ జరిగితే ఖరీదైన మ్ఠట్ చికిత్స మందులు ఉచితంగా అందించడం, అవసరమైతే శస్త్రచికిత్సలు కూడా ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కామరాజు తిరుపతి జిల్లా కలెక్టర్ సందేశాన్ని ప్రజలకు చదివి వినిపించి (ఔనూ) ప్రపంచ ఆరోగ్య సంస్థ లెప్రసీ రోగుల పట్ల"వివక్ష రూపుమాపడం, వారి గౌరవాన్ని కాపాడడం" గురించి కూడా ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి వెంకటయ్య,ఎఎన్ఎం అంజనా భాయి,హెల్త్ అసిస్టెంట్ మునివెంకటప్ప, ఆశాకార్యకర్తలు వరలక్ష్మి, విజయనిర్మల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఫోరం ఫర్ ఆర్ టి ఐ నేతలు, తిరుపతి డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ , జిల్లా డిప్యూటీ కలెక్టర్‌తో సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి: తిరుపతి





ఎఫ్ ఆర్ టి ఐ జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి.చంద్రమోహన్,జాతీయ అధ్యక్షులు మట్టా.ప్రసాద్ సూచనల మేరకు,జాతీయ సంయుక్త కార్యదర్శి కుప్పాల.అజయ్ ప్రసన్న కుమార్ నేతృత్వంలో దేశ ప్రఖ్యాతి గాంచిన తిరుపతిలో జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీ వి. సాయి బాబా తో, మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.ఎం. రోస్ మాండ్ తో, చట్టాలతో కూడిన ఫోరం ఫర్ ఆర్ టి ఐ నూతన క్యాలెండర్ ఆవిష్కరణలో భాగంగా కలిసి, వారిని సంబంధిత శాఖల అధికారుల నుంచి సామాన్య ప్రజలకు కూడా కావలసిన సమాచారాన్ని ఆర్ టి ఐ చట్టం నిర్దేశిత గడువు లోపల అందించాలని కోరినప్పుడు,ఆర్ టి ఐ సెక్షన్స్ చట్టం ప్రకారం, నిర్దేశిత కాలంలో,వారి శాఖ నుంచి సమాచారం అడిగిన ప్రజలకు అందేలా చేస్తామని జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ , జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రపంచ, దేశ ప్రఖ్యాతి గాంచిన వెంకటేశ్వర స్వామి వెలసిన తిరుమల,తిరుపతి పరిసర ప్రాంతాల్లో రెడ్ శాండల్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల నివారణలో సంబంధిత శాఖ అధికారులను, ప్రత్యేక శ్రద్ధ చూపేవిధంగా వారికి అవగాహన కల్పించి ,మన భారత దేశంలోనే అధిక సంఖ్యలో భక్తులు దర్శించే పవిత్ర పుణ్యక్షేత్రం ఐన తిరుమల, తిరుపతి దేవస్థానం పవిత్రతను ఈ దేశంలో ఇంకా ఉన్నత స్థితికి తెచ్చేవిదంగా,ఎక్కడ అవినీతి కి తావు లేకుండా చూడాలని, నిజాయితీ అధికారులను,అవేర్నెస్ సంస్థ లను ప్రోత్సహించాలని ఎఫ్ ఆర్ టి ఐ నేతలు కోరారు.దానికి వారు, రిప్లై నిజాయితీ తో స్వచ్ఛంద సర్వీస్ చేస్తూ,గవర్నమెంట్ అధికారులను సమన్వయం చేసుకుంటూ, సమాజం పట్ల తమ దైన శైలిలో బాధ్యత గా ఉంటున్న, ఎఫ్ ఆర్ టి ఐ రిజిస్టర్డ్ సంస్థ అన్ని శాఖల నేతలకు, ఆక్టివ్ అవేర్నెస్ సభ్యుల ను అభినందిస్తూ, వారి సహకారం ఎఫ్ ఆర్ టి ఐ రిజిస్టర్ సంస్థ కు అందిస్తామని తెలిపారు.అలాగే ప్రజలు అందరికీ కూడా పారదర్శకంగా గవర్నమెంట్ నుంచి సర్వీస్ అందిస్తూ,ఎక్కడా అవినీతికి తావులేకుండా,తమ ఆఫీసుల్లో సిబ్బంది అందరికీ, దిశానిర్దేశం చేసి పబ్లిక్ కు మంచి సేవలు అందిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో జాతీయ కమిటీ నేత కె .అజయ్ ప్రసన్న కుమార్ తో పాటు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కరాటే డి సి ఎస్ రాయల్ , రాష్ట్ర ఎంప్లాయీస్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ యాదవ్,జిల్లా మహిళా ఇంచార్జి అధ్యక్షురాలు వి.జయ లక్ష్మి, తిరుపతి నగర కమిటీ అధ్యక్షులు జి.వేణు గోపాల్.తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు... అండగా ఉంటా - గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేద్దాం

- ప్రజా సమస్యలపై అలుపెరగకుండా పోరాటం చేయాలి
- కూటమి ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం
- అవినీతి, అక్రమం రాజ్యమేలుతుంది
- జగనన్న ఆశయాలకు అనుగుణంగా అడుగులు వేద్దాం
- పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే కిలివేటి

ప్రజాభూమి ప్రతినిధి,నాయుడుపేట:

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గంలో ని నాయుడు పేట లో కూటమి ప్రభుత్వంలో అవినీతి, అక్రమం రాజ్యమేలు చూడడంతో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేయడం, అక్రమంగా కేసులు పెట్టడం చేస్తూ వస్తున్నారని వీరి అరాచకాలను ఎదుర్కొనేందుకు వైసిపి శ్రేణులంతా ఐక్యమత్యంగా ఉండాలని, పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదని అండగా ఉంటానని సూళ్లూరుపేట నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య భరోసా ఇచ్చారు. శుక్రవారం నాయుడుపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో వివిధ గ్రామాల నుండి తనను కలిసేందుకు విచ్చేసిన పలువురు నాయకులు, కార్యకర్తలు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి అండగా ఉండడం కోసం త్వరలో గ్రామస్థాయి నుండి తన పర్యటన ప్రారంభిస్తానన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకోవడంతో పాటు ఆ సమస్యల పరిష్కారం కోసం అలుపెరగకుండా పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కూటమి ప్రభుత్వంలో చోటు చేసుకుంటున్నా పరిణామాలు , దాడులు, దౌర్జన్యాలు, వ్యవస్థల్లో రాజ్యమేలుతున్న అవినీతిపై ప్రజల్లో ఇప్పటికే తిరుగుబాటు ప్రారంభం అయ్యిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న మోసాలను ప్రజలు ఇప్పటికే తెలుసుకున్నారు అన్నారు. మాట ఇస్తే ఎంత కష్టమైనా కట్టుబడే



తత్వం, ఎన్నికల హామీని పవిత్ర గ్రంధాలుగా భావించి జగనన్న పేదల కోసం అమలు చేసిన నవరత్నాల పథకాలు ఇప్పటికీ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని మరోసారి వైసిపి ప్రభుత్వాన్ని ఆదరించేందుకు, జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని .. అలాంటి ప్రజలకు ఏ కష్టం వచ్చినా తోడుగా నిలిచి ప్రజల పక్షంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేయాలని తెలిపారు. మన నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల్లో లభిస్తున్న ఆదరణ చూసి కూటమి పార్టీల వారికి మతిభ్రమిస్తుందని అందుకే దేవుడి పేరుతో కల్తీ నెయ్య అంటూ పవిత్ర తిరుమల వెంకన్నను అడ్డం పెట్టుకొని కల్తీ నెయ్య రాజకీయాలు చేస్తున్నారన్నారు. జగనన్నను రాజకీయంగా అనగదొక్కేందుకు ఎన్ని శక్తులు ఏకమైనా ప్రజల ఆశీర్వాదం, దేవుని తోడ్పాటు జగనన్నకు మెండుగా ఉన్నాయని, కూటమి పాపాలే ఆ పార్టీలకు శాపంగా మారాయన్నారు. నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని .. అలాంటి వారిని రాబోయే రోజుల్లో గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని నాయకులు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. పలు గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకులు, కార్యకర్తలు ద్వారా తెలుసుకొని జిల్లా అధికారులను కలవనున్నట్లు తెలిపారు.

# డ్రోన్ తో నేరాల కట్టడి నగరిరూరల్ సీఐ భాస్కర్


ప్రసాభూమిప్రతినిధి - నగరి



నింద్ర:నేరాల కట్టడికి డ్రోన్ ఎంతో ఉపయోగ క రంగా ఉంటుందని నగరి రూరల్ రూరల్ సీఐ భాస్కర్ తెలిపారు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు డ్రోన్ కెమెరాను ప్రదర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ భద్రతా వలయంలో నింద్ర మండలం ఉంటుందని ఎక్కడ చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరిగిన వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు సరిహద్దు రద్దీ ప్రాంతాలు నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలు అక్రమ రవాణా మార్గాలు తదితర కార్యక్రమాన్ని డ్రోన్ తో నిగావుంచి ప్రజలకు భద్రత కల్పించడం జరుగుతుందన్నారు ఇసుక గంజాయిఅక్రమ రవాణా వంటి వాటిని గుర్తించడంలో ఈ డ్రోన్ ప్రభావితంగా పనిచేస్తాయన్నారు ఈ కార్యక్రమంలో నింద్ర ఎస్సై మల్లికార్జున సిబ్బంది పాల్గొన్నారు .

# పాపారెడ్డి రాజశేఖర రెడ్డి కి ఘన సత్కారం

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు గ్రామ పంచాయతీ ఉప ప్రథమ పౌరుడు పంచాయతీ అభివృద్ధికి కృషిచే వ్యక్తిగా పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి కి శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో వాకాడు ఎంపీపీ కొడవలూరు అనసూయమ్మ,సీనియర్ రాజకీయ నాయకుడు,వైసిపి ఎస్ ఈ సి సభ్యుడు కొరవలూరు దామోదర్ రెడ్డి,వాకాడు మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి,వైస్ ఎంపీపీ వాటంగారి వెంకట రమణయ్య,తదితరులు ఘనంగా సన్మానించారు రాబోవు రోజుల్లో ను ప్రజాసేవలో కొనసాగుతూ,అత్యున్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

# శ్రీసిటీని సందర్శించిన జపాన్ వాణిజ్య ప్రతినిధుల బృందం

ప్రజాభూమి ప్రతినిధి శ్రీసిటీ, వరదయ్యపాలెం



జపాన్‌లోని ఫుకోకా రాష్ట్రానికి చెందిన ఎఫ్ ఎఫ్ టీ ఐ - ఫుకుక ఫారిన్ ట్రేడ్ అసోసియేషన్ ఏడుగురు సభ్యుల విదేశీ వాణిజ్య ప్రతినిధి బృందం శుక్రవారం శ్రీసిటీని సందర్శించింది. అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలు, పారిశ్రామిక సహకారం బలోపేతం లక్ష్యంగా ఎఫ్ఎఫ్‌టిఏ కార్యదర్శి జనరల్ మసాహిరో నిషియోరి నేతృత్వంలో విచ్చేసిన బృందానికి శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్.శివశంకర్ సాదర స్వాగతం పలికారు. ఫుకోకా రాష్ట్రంతో ఆర్థిక బంధాలను బలపరచడంలో ఈ పర్యటన అత్యంత కీలకమైనదంటూ శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా. రవీంద్ర సన్నారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీసిటీ ప్రస్థానాన్ని వివరిస్తూ 31 దేశాలకు చెందిన 240కు పైగా కంపెనీలు, వాటిలో 35కు పైగా జపాన్ సంస్థలతో శ్రీసిటీ గ్లోబల్ తయారీ కేంద్రంగా మారిందని తెలిపారు. శ్రీసిటీ అధునాతన మౌళిక సదుపాయాలు, విభిన్న రంగ పరిశ్రమలు, సుస్థిర అభివృద్ధి కార్యక్రమాలు, పెట్టుబడి అనుకూల వాతావరణం తదితర అంశాలపై శ్రీసిటీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (బిజినెస్ డెవలప్‌మెంట్) బొడ్గాన్ జార్జ్ ప్రతినిధులకు వివరించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానం, వాటి ప్రయోజనాలను హైలైట్ చేశారు. శ్రీసిటీ ప్రపంచ శ్రేణి మౌళిక వసతులను ప్రశంసించిన ఎఫ్ఎఫ్‌టిఏ కార్యదర్శి జనరల్ మసాహిరో నిషియోరి, ఇటీవల భారత్ లో పెట్టుబడుల అంశంపై జరిగిన సదస్సులో దేశంలో అత్యంత ఆశాజనక పెట్టుబడి గమ్యస్థానంగా శ్రీసిటీ గుర్తింపు పొందిందని తెలిపారు. ఇక్కడ వ్యాపార అవకాశాలను గుర్తించడం, భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలని యోచిస్తున్న సంస్థలకు మద్దతు ఇవ్వడం తమ సందర్శన ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. పర్యటనలో భాగంగా శ్రీసిటీ అధికారులతో సమావేశమైన ప్రతినిధులు, పెట్టుబడి అవకాశాలు, మౌళిక వసతుల విస్తరణ, భాగస్వామ్యాలపై పరస్పర చర్చలు జరిపారు. అనంతరం శ్రీసిటీ పరిసరాలను ప్రత్యక్షంగా పరిశీలించడంతో పాటు ఇసుజు మోటార్స్ కంపెనీని సందర్శించి, సంస్థ సీనియర్ అధికారులతో సమావేశమై చర్చించారు. ఈ పర్యటన జపాన్ చిన్న, మధ్య తరహా సంస్థలకు శ్రీసిటీ వ్యూహాత్మక స్థానంగా భారత్--జపాన్ ఆర్థిక సహకారం మరింత బలోపేతం కావడానికి దోహదపడింది.

# సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి



ప్రజా భూమి ప్రతినిధి :ఏర్పేడు

మండల కేంద్రంలోని పాపా నాయుడు పేట గ్రామంలో ఫిబ్రవరి 12వ తేదీ దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సమ్మె గోడపత్రికను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏర్పాటు సిఐటియు మండల కన్వీనర్ రాంబాబు. రైతు సంఘం జిల్లా నాయకులు రంగయ్య వెంకటాద్రి. వెంకటేష్. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు షేక్ కరీముల్లా ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గంధం గంగమ్మ పార్థివ దేహానికి నివాళు లర్పించిన గాలి మురళి నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి,తొట్టంబేడు

తొట్టంబేడు మండల సీనియర్ పాత్రికేయులు గంధం ముని చంద్ర మాతృమూర్తి గంధం గంగమ్మ శుక్రవారం మృతి చెందారు. ఆమె గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం తుది శ్వాస విడిచారు. ఆమె పార్థివ దేహానికి తొట్టంబేడు మండల మాజీ మండల అధ్యక్షులు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు గాలి మురళి నాయుడు గజ మాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీనియర్ పాత్రికేయులు ముని చంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించారు. మీ కుటుంబానికి అండగా ఉంటానని వాళ్లకు భరోసా కల్పించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు ముని చంద్రను చరవాణి ద్వారా పరామర్శించారు. మీ కుటుంబానికి ఏ కష్టం వచ్చినా తాము అండగా ఉంటామని గాలి బ్రదర్స్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తెలుగుదేశం నాయకులు నివాళులర్పించారు.

# జిల్లా ఎం ఎస్ ఎం ఈ జాయింట్ డైరెక్టర్ చంద్రశేఖర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన చినబాబు

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి



ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమల కార్పొరేషన్ డైరెక్టర్ చినబాబు (మురళీ మోహన్) తిరుపతి జిల్లా కలెక్టరేట్ లో జిల్లా పరిశ్రమల ఎం ఎస్ ఎం ఇ జాయింట్ డైరెక్టర్ చంద్రశేఖర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బోర్డు డైరెక్టరు చినబాబు తిరుపతి జెడి కార్యాలయంలో సిబ్బంది కొరత, ఎంఎస్ఎంఈ కు సంబంధించిన వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు, లబ్ధిదారులకు అందించవలసిన మద్దతు,నారావారిపల్లె లో ప్రింటింగ్ క్లస్టర్, నారాయణవనంలో పవర్లూమ్ క్లస్టర్లు ఏదశలో ఉంది వివరాలు తెలుసుకొని, ఆయా క్లస్టర్ల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయాలని చినబాబు జెడి ని కోరారు.అలాగే భవిష్యత్‌లో ప్రభుత్వ శాఖలు మరియు సంబంధిత సంస్థల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై విస్తృతంగా చర్చించబడింది. ముఖ్యంగా పీఎం విశ్వకర్మ పథకం ద్వారా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టి, గ్రామీణ మరియు పట్టణ ఆర్థికాభివృద్ధికి ఇది కీలకంగా దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ,ఇంజనీరింగ్ కళాశాలలో విస్తృతంగా అవగాహన, ట్రైనింగ్ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్లు రామూర్తి,మురళి,తెలుగుదేశం పార్టీ నాయకులు గుండయ్య,వరప్రసాద్ పాల్గొన్నారు

# చంద్రగిరిలో మండల స్థాయి విద్యాంజలి 2.0శిక్షణ కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మండల విద్యాశాఖ అధికారులు కె. భాస్కర్ బాబు మరియు ఎస్. లలిత కుమారి ఆధ్వర్యంలో మండల స్థాయి "విద్యాంజలి 2.0 శిక్షణ కార్యక్రమం" మండలంలోని అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ భాస్కర్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా విద్యాంజలి 2.0 పోర్టల్ నందు తమ పాఠశాలను నమోదుచేసుకోవాలని ,పాఠశాలకు అవసరమగు విద్యా సంబంధిత సదుపాయాలను ఆ పోర్టల్ నందు ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని సూచించారు. అనంతరం విద్యాశాఖ అధికారి ఎస్. లలిత కుమార్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలోజి ఎఫ్ ఎల్ ఎన్, ఉన్నత పాఠశాలలో ముస్తాబు కార్యక్రమం అమలు చేయాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిఆర్ఎంటి లు పాల్గొనడం జరిగింది.

## ఉగాది నాటికి టిడ్కో గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి-ఏపీ టిడ్కో ఎం డి సునీల్ కుమార్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట పట్టణం



టిడ్కో గృహ నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తి చేయాలని ఏపీ టిడ్కో ఎండి సునీల్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం ఆయన నాయుడుపేట పట్టణ సమీపం లోని బిరదవాడ వద్ద ఉన్న టిడ్కో గృహ సముదాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.టిడ్కో గృహ సముదాయంలో అసంపూర్తిగా ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఉగాది నాడు జరగనున్న టిడ్కో గృహ సముదాయ ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయడం తోపాటు, ప్లాట్లను అర్హులైన లబ్ధిదారులకు అలాట్మెంట్ చేయాలని తెలిపారు.టిడ్కో గృహాల లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు మంజూరయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా,సచివాలయ సిబ్బంది,పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా అశోక్ రెడ్డి జన్మదిన వేడుకలు





ప్రజాభూమిప్రతినిధి:యర్రావారిపాలెం. యర్రావారిపాలెం మండల కూరపర్తివారి పల్లె పంచాయతీ కి చెందిన చంద్రగిరి నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ వంకిరెడ్డి అశోక్ రెడ్డి జన్మదిన వేడుకలు మండలపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అశోక్ రెడ్డి మాట్లాడుతూ నా మీదఅభిమానంతో నాజన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్న నా తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులకు నేను ఎప్పటికి ఋణపడి ఉంటానని తెలిపారు. మన ఎమ్మెల్యే పులివర్తి నాని గారి ఆధ్వర్యంలో పార్టీ కోసం, ప్రజాసేవా చేయడానికి నిరంతరం ముందు ఉంటానని తెలిపారు. జన్మదిన.ఈ కార్యక్రమానికి మండలపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గూడూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ప్రజా దర్బార్

ప్రజాభూమి ప్రతినిధి గూడూరు టౌన్ :-





గూడూరు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొని అధికారుల పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖల అధికారులు విఫలమవుతున్నారని విమర్శించారు. ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అమలయ్యేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. ప్రజా దర్బార్‌లో అర్జీదారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఉంజల్ సేవలో పద్మావతి అమ్మవారు

ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం


మండల కేంద్రమైన నారాయణవనంలో వెలసిన ప్రముఖ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం టిటిడి ఆలయమైన శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం పద్మావతి అమ్మవారికి ఘనంగా ఉంజల సేవ నిర్వహించారు. ఉదయం6 గంటలకు సుప్రభాత సేవతో స్వామి అమ్మవార్లను మేల్కొల్పి, నిత్య పూజా కార్యక్రమాల అనంతరం10 గంటలకు స్వామి అమ్మవార్లకు పాలు పెరుగు నెయ్యి కొబ్బరి నీళ్లు సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. తర్వాత వివిధ పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం పద్మావతి అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై అధిరోహించి ఆలయ ప్రాంగణంలో ఊరేగించి ఉంజల సేవ వేడుకగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి నాగరాజు, అర్జిత్ ఇన్స్పెక్టర్ భరత్, ఆలయ అర్చకులుశ్రీధర్ భట్టాచార్యులు, శ్రీనివాస భట్టాచార్యులు, ఆలయ సిబ్బంది, వాహన మోతగాళ్లు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీసిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రాథమిక చికిత్సలపై ప్రత్యేక శిక్షణ

### - సీపీఆర్ పై ప్రత్యక్ష కృత్యాలతో అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి శ్రీసిటీ, వరదయ్యపాలెం




శ్రీసిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళగిరి ఎయిమ్స్ వైద్య సిబ్బంది సహకారంతో ప్రాథమిక చికిత్సలపై (బేసిక్ లైఫ్ సపోర్ట్ - రెండు రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమం శ్రీసిటీ పరిధిలోని హైస్కూళ్లలో నిర్వహించారు. ఇందులో ప్రాణరక్షణకు సంబంధించిన కీలక అంశాలపై విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. శుక్రవారం ఇరుగుళం జడ్పీ హైస్కూల్, చిన్మయా విద్యాలయ లో ఈ కార్యక్రమం నిర్వహించగా, శనివారం అకార్డ్ స్కూల్, శ్రీసిటీ బిజినెస్ సెంటర్ లలో జరుగనుంది. మంగళగిరి ఎయిమ్స్ కు చెందిన సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ ఎస్.ధనీష్ కృష్ణన్ నేతృత్వంలో వైద్య నిపుణులు శిక్షణలో పాల్గొన్నారు. శిక్షణలో గుండె నొప్పి బాధితులను రక్షించేందుకు చేసే ప్రాథమిక చికిత్స సీపీఆర్ సి పి ఆర్, ముక్కు రక్తస్రావం, ఫిట్స్, ఊపిరి ఆడకపోవడం (చోకింగ్), పక్షవాతం, పాము కాటు, కుక్క కాటు వంటి అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలను ప్రత్యక్షంగా వివరించారు. శుక్రవారం ఉదయం ఇరుగుళం స్కూల్ ఆవరణలో మాదనపాలెం, ఇరుగుళం జడ్పీ హైస్కూల్స్‌కు చెందిన 250 మంది శిక్షణకు హాజరుకాగా, 100 మందికి పైగా విద్యార్థులు ప్రత్యక్ష శిక్షణలో పాల్గొన్నారు. మధ్యాహ్నం చిన్మయ విద్యాలయానికి చెందిన 150 మందికి పైగా విద్యార్థులు శిక్షణ పొందారు. ఎయిమ్స్ బృందాన్ని అభినందించిన శ్రీసిటీ డైరెక్టర్ సి ఎస్ ఆర్ నిరీషా సన్నారెడ్డి, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతతో పాటు అత్యవసర పరిస్థితులపై అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

## తిరుపతి రూరల్ ఎంపీపీగా విడుదల మాదవరెడ్డి

### -- ఎంపీడీఓ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరణ - మర్యాదపూర్వకంగా కలసి సత్కరించిన సిబ్బంది



ప్రజాభూమిప్రతినిధి, తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ మండలపరిషత్ అధ్యక్షులుగా విడుదల మాదవరెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటి వరకు ఎంపీపీగా వున్న మూలం చంద్రమోహన్‌రెడ్డి, మొదటి వైస్ ఎంపీపీ యశోదమ్మలు ఆరు నెలల పాటు సెలవులోకి వెళ్లడంతో రెండవ వైస్ ఎంపీపీగా వున్న విడుదల మాదవరెడ్డి ఎంపీపీ స్థానంను అలంకరించారు. జిల్లా కలెక్టర్ సూచన మేరకు జడ్పీ సీఈఓ రవికుమార్‌నాయుడు ఆదేశాలు జారీ చేయగా విడుదల మాదవరెడ్డి మండల పరిషత్ అధ్యక్ష స్థానాన్ని చేపట్టారు.



తిరుపతి రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఎంపీపీ చాంబర్‌లో ప్రత్యేక పూజలు చేసిన తరువాత ముందుగా నిర్ణయించిన శుభ గడియల్లో ఆయన ఎంపీపీ కుర్చీలో కూర్చుని పదవీ బాధ్యతలను స్వీకరిస్తూ సంతకం పెట్టారు.

**త్వరలో ఆత్మీయ సమావేశం :** ఇప్పటి వరకు తిరుపతి రూరల్ మండల పరిషత్‌కు వైస్ ఎంపీపీ --2గా సేవలు అందించిన విడుదల మాదవరెడ్డి ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించే క్రమంలో తన నిరాడంబరతను చాటుకున్నారు. తన కుటుంబీకులు, బంధువుల సమక్షంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆయనకు ఎంపీడీఓ కార్యాలయ పరిపాలనాధికారి రంగనాథంతో పాటు కార్యాలయ సిబ్బంది, పలువురు మిత్రులు నూతన ఎంపీపీ మాదవరెడ్డికి పుష్పగుచ్ఛాలు, శాలువలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంపీపీ విడుదల మాదవరెడ్డి మీడియాతో మాట్లాడుతూ తమ నాయకుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తాను పదవీ బాధ్యతలు స్వీకరించే సమయానికి అందుబాటులో లేనందున ఆయన వచ్చాక ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరితో కలసి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

## నేడే శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ..!

ప్రజాభూమి ప్రతినిధి ,చంద్రగిరి:

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఫిబ్రవరి 07వ తేదీన అంకురార్పణ జరుగనుంది. ఆలయంలో ఫిబ్రవరి 08 నుండి 16వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా 07వ తేదీ శనివారం సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు పుణ్యాహవాచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ఫిబ్రవరి 8న ధ్వజారోహణం..**

శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు ఫిబ్రవరి 8న ఉదయం 8.15 నుండి 8.35 గంటల మధ్య కుంభ లగ్నంలో ధ్వజారోహణం జరుగనుంది. అంతకుముందు తిరుచ్చి ఉత్సవం నిర్వహిస్తారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు పెద్దశేష వాహనసేవ జరుగనుంది.

**బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం..**

శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయ ఆవరణలో చలువపందిళ్లు ఏర్పాటుచేసి అందంగా రంగవల్లులు తీర్చిదిద్దారు. శ్రీనివాస మంగాపురం పరిసర గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. వాహనసేవల సమయంలో భక్తులకు అన్న ప్రసాదాలు, మజ్జిగ, పాలు, తాగునీరు, వైద్య, పార్కింగ్, క్యూలైన్లు, భద్రత తదితర సేవలను అందించనున్నారు.



**ఆకట్టుకునేలా అలంకరణలు :**

బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి ఆలయం, పరిసర ప్రాంతాల్లో భక్తులను ఆకట్టుకునేలా విద్యుత్, పుష్పాలంకరణలు ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల్లో 9 రోజుల పాటు అలంకరణకు సంబంధించి దాదాపు 10 టన్నుల పుష్పాలనువినియోగించనున్నారు ఇందులో సంప్రదాయ పుష్పాలతో పాటు విదేశీజాతుల పుష్పాలు కూడా ఉన్నాయి. వాహనసేవల్లో స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించనున్నారు. దేవతామూర్తుల విద్యుత్ కటౌట్లు ఆకట్టుకుంటున్నాయి. ఆలయ నేపథ్యం : ఈ ఆలయాన్ని తాళ్లపాక అన్నమాచార్యుల మనుమడు చిన తిరుమలయ్య పునరుద్ధరించినారు. ప్రకృతి వైపరీత్యాలకు యవనుల దండయాత్రలకు లోనై శిథిలమైన ఈ గుడి, గోపురాలను పునర్నిర్మించి శ్రీవేంకటేశ్వర స్వామి వారికి నిత్యపూజా నైవేద్యాలను ఏర్పాటు చేసి ఉత్సవాలు, ఊరేగింపులను చినతిరుమలయ్య నిర్వహించినట్లు 22 మార్చి, 1540 సంవత్సరం నాటి శాసనం చెబుతోంది. అర్చకులు సుందరాజ స్వామివారి నుండి 1967లో తిరుమల తిరుపతి దేవస్థానములు వారు చేపట్టి శ్రీవైఖానస ఆగమోక్తంగా దేవాలయ పునరుద్ధరణ, భక్తులకు వసతులు, నిత్య దిట్టం ఏర్పాటు చేసి శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునే అవకాశం కల్పించారు. 1981 నుండి శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి వారికి నిత్య కళ్యాణం, సాక్షాత్కార, బ్రహ్మోత్సవ వైభవాలను నిర్వహిస్తున్నారు. నవంబర్ 2007లో మహా సంప్రోక్షణ అత్యంత వైభవంగా టిటిడి నిర్వహించింది. బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఉదయం 8 గం.ల నుండి 9 గం.ల వరకు, రాత్రి 7 -- 8 గం.ల వరకు స్వామివారు వాహన సేవలపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఉత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్ట్, అన్నమాచార్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కళాకారులు ప్రతిరోజూ వాహనసేవల ముందు కోలాటాలు, భజన కార్యక్రమాలను, అన్నమయ్య సంకీర్తనలను ఆలపించనున్నారు.



## పాఠశాలల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెంపొందించడానికి విద్యాంజలి 2.0- ఏ ఎల్ ఎస్ ఓ మీనాక్షి



### - విద్యాంజలి 2.0 పై హెచ్ఎం లకు అవగాహన సదస్సు

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ విద్యాంజలి కార్యక్రమం ప్రవేశపెట్టిందని ఏ ఎల్ ఎస్ ఓ మీనాక్షి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశపు మందిరంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యాంజలి 2.0 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాల తప్పనిసరిగా విద్యాంజలి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. విద్యాంజలి వెబ్‌సైట్‌లో పాఠశాలలకు అవసరమైన వందకు పైగా సేవలను ప్రధానోపాధ్యాయులు నమోదు చేస్తే, దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడానికి వీలుంటుంది అన్నారు. విద్యాంజలి ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు సేవలు అందించే స్వచ్ఛంద సంస్థలకు కేంద్ర మంత్రిత్వ శాఖ నుంచి మంచి గుర్తింపు కూడా లభిస్తుంది అన్నారు. పాఠశాలల అభివృద్ధికి భాగస్వాములైన దాతల సేవలను విద్యాంజలి వెబ్సైట్లో నమోదు చేయాలన్నారు. పాఠశాలల్లో వసతుల కల్పనకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యావంతులు భాగస్వాములయ్యేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. విద్యార్థులలో విజ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించడానికి శిక్షణలు, విద్య బోధన, ప్రదర్శనల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీఆర్పీలు పాల్గొన్నారు.



## వాహనంతో సహా 35 లక్షలు విలువచేసే ఎర్రచందనం స్వాధీనం - స్మగ్లరు అరెస్ట్..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

తిరుపతి జిల్లా, అటవీశాఖాధికారి వి.సాయిబాబా వారి ఆదేశాల మేరకు భాకరాపేట రేంజ్ అటవీక్షేత్రాధికారి ఎన్.వెంకటరమణకు 5 వ తేదీ సుమారు 11.00 గంటలకు, ఉస్తికాయలపెంట అడవికి దగ్గరలో ఉన్న పరిసర ప్రాంతాల నుండి వాహనంలో తమిళనాడు రాష్ట్రానికి ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతుందని వచ్చిన అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు రేంజ్ సిబ్బంది, బేస్ క్యాంపు మరియు స్ట్రైక్ ఫోర్స్ ప్రొటెక్షన్ వాచర్స్, ఉస్తికాయలపెంట బీట్ పరిధిలో ప్రసాద్ నగర్ దగ్గర కాపుకాయుచుండగా,6 వ తేదీ తెల్లవారుజామున సుమారు 04.00 గంటలకు అనుమానిత వాహనం రావడం గమనించి, వాహనంను ఆపడానికి ప్రయత్నించగా, డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా యల్లమంద జంక్షన్ వైపుకు అత్యంత వేగముతో వెళ్లగా, వెంటనే ఫారెస్ట్ సిబ్బంది అప్రమత్తమై సినీ పక్కీలో వాహనమును వెంబడించి ఎస్.వై.బి ఎల్లమంద మ్యాంగో మండి దగ్గర ఆపగా డ్రైవర్ వాహనము నుంచి దూకి పారిపోవడానికి ప్రయత్నించగా, సిబ్బంది అత్యంత చాకచక్యంతో డ్రైవర్ ను అరెస్ట్ చేసి, అశోక్ లేలాండ్ దోస్త్ వాహనం మరియు 763 కిలో ల ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడమైనది. స్వాధీనం చేసుకొన్న వాహనం మరియు ఎర్రచందనం దుంగల విలువ సుమారు. రూ.35,00,000/- మతింపు వేయడమైనది.పట్టుబడిన ముద్దాయి చిత్తూరు జిల్లా గుడిపాల మండలానికి చెందిన జే.పవన్ గా గుర్తించడమైనదని భాకరాపేట రేంజ్ అటవీక్షేత్రాధికారి ఎన్. వెంకటరమణ తెలిపారు. పై దాడిలో ఎఫ్.ఎస్.ఓ బి.మునిస్వామి నాయక్, ఎఫ్.బి.ఓ లు కే.లక్ష్మీ ప్రసాద్, ఎం ల్.సదాశివయ్య, వై.రాజేష్ కుమార్, జి. ప్రదీప్ చంద్, జే.బి.నిఖిల్, బేస్ క్యాంప్ మరియు స్ట్రైట్ ఫోర్స్ ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

# భారతీయ విద్యాభవన్ 18వ గొప్ప పుస్తక ప్రదర్శన..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

భారతీయ విద్యాభవన్ తిరుపతి కేంద్ర వారి ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ క్రీడా మైదానమునందు 18వ గొప్ప పుస్తక ప్రదర్శనలో భాగంగా శుక్రవారం



ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వుస్తక పఠనం ద్వారానే జ్ఞానాభివృద్ధి తల్లిదండ్రులు తమ పిల్లలకు పర్యావరణాన్ని అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ ప్రముఖులు, సాహిత్యాభిలాషులు,ప్రిన్సిపాల్,

పర్యావరణ పరిరక్షణ వేదిక జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ అల్లాడి మోహన్అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ పర్యావరణంలో మార్పులు వస్తుంటాయని ,పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని తెలియజేశారు. అనంతరం పుస్తక ప్రదర్శన కన్వీనర్, భారతీయ విద్యా భవన్ సంచాలకులు మరియు కోశాధికారి డాక్టర్









నడింపల్లి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించుకోవాలని, పర్యావరణాన్ని రక్షించుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు జరుపుతుంటామని తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైస్ చైర్మన్ ఆచార్య ఎస్ విజయభాస్కరరావు మాట్లాడుతూ జరగగలదని,పర్యావరణాన్ని నాశనం చేయకూడదని, సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం కార్యక్రమంలో భారతీయ విద్యాభవన్ కమిటీ సభ్యులు,పుర ఉపాధ్యాయ బృందం,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నారాయణవనంను మోడల్ మండల సమైక్యగా చేద్దాం

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం





మహిళల భాగస్వామ్యంతో ఏర్పాటైన అన్ని అభివృద్ధి సూచికలపై దృష్టి ఉంచి గమ్యాన్ని చేరేందుకు ప్రతి మహిళా విజన్ తో అలోచించి నారాయణవణాన్ని మాడల్ మండల సమాఖ్యగా చేద్దామని సెర్ప్ సహయ ప్రాజెక్టు అధికారి టి. ధనంజయ రెడ్డి తెలియజేసారు. విజన్ బిల్డింగ్ లో భాగంగా చివరి నాల్గవరోజు శుక్రవారం ఎం ఎస్ సమావేశం మందిరం లో మోడల్ క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్ మాడ్యూల్ 3 శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి లోని మహిళా సంఘాలు, గ్రామ సంఘాల తయారు చేసిన నివేదికల ఆధారంగా అన్ని కార్యక్రమాలు కలసికట్టుగా ఉండి అమలు చేసి అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. మహిళల సమిష్టి కృషితో సమస్యలు తీరే గమ్యం విధానాలను సభ్యుల భాగస్వామ్యంతో చేయించే విధంగా వి ఓ లీడర్లు చూడాలన్నారు. జాతీయ జీవనోపాదుల మిషన్ కల్పించే అన్ని అవకాశాలను ఎటువంటి పరిస్థితుల్లో కూడా అందిపుచ్చుకోవాలన్నారు. విజన్ బిల్డింగ్ లో భాగంగా ప్రతి మహిళా సంఘం లోని సభ్యురాలు ఐకమత్యంగాను,ఆర్థికంగాను, సామాజికంగానూ, నాయకత్వంగాను, సాంకేతికంగాను పురోగతి సాధించాలని తెలిపారు. సమస్యలపై గెలుపు సాధించాలంటే సమన్వయం, సమతుల్యశీ, ఏకాగ్రత అవసరమని సూచించారు. అందుకోసం ఏర్పాటు చేసుకున్న సూచికలను నెలవారి సమావేశాలలో సాధించిన ప్రగతిని నిరంతరం సమీక్షించుకోవాలన్నారు. మండల సమైక్య అధ్యక్షురాలు పి.రామ తులసి మాట్లాడుతూ మూడు విడతలలో నేర్చుకున్న అన్ని అంశాలను సభ్యులలో మార్పు వచ్చేందుకు ఉపకరిస్తాయన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో సంక్షేమ పథకాలను అందుకునే కార్యక్రమాలను ప్రతి మహిళ తెలుసుకొని గణనీయమైన అభివృద్ధి సాధించాలని తెలిపారు. అందరూ కలిసి ఏర్పాటు చేసుకున్న ప్రణాళికలను నిరంతరం పునఃశ్చరణ చేసుకొని పట్టుదలతో కృషి చేద్దామన్నారు. అందరి పరివర్తనలో మార్పు వచ్చి సమస్యలు పరిష్కరించుకుని సంతోషంగా జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమశీలో ఏపిఎంలు బి. సుదర్శన్ రాజు, టి. ధనంజయ రెడ్డి,ఎం ఎస్ అధ్యక్షులు పి.రామతులసి, కార్యదర్శి శాంతి, కోశాధికారి జ్యోతి, సి సి లు నాగేంద్ర రావు,ఏ.రాజేశ్వరి, అకౌంటెంట్ మల్లిక, ఎం ఎస్ ఈసీ మెంబెర్లు పాల్గొన్నారు.

# అబద్ధాల కరుణాకర్ రెడ్డికి తిరుపతిలో ఉండే అర్హత లేదు

## - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు..!

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , బిజేపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ లు కల్తీ నెయ్యి పై నిజాలు ప్రజలకు తెలపడంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు భయం పట్టుకుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వెల్లడించారు. ఎన్డీఏ కూటమి కల్తీ నెయ్యిపై నిజాలు చెబుతుంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అబద్దాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని ఆయన విమర్శించారు. శుక్రవారం సాయంత్రం తన కార్యాలయంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడారు. శ్రీవారి లడ్డూ ప్రసాదాలకు ఉపయోగించే నెయ్యి కల్తీ జరిగిన మాట నిజమని మాజీ టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఒప్పుకున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. శ్రీవేకంటేశ్వర స్వామే వైవి సుబ్బారెడ్డి చేత నిజం చెప్పించారని ఆయన తెలిపారు. కరుణాకర్ రెడ్డి మాత్రం అబద్దాలను ఇంకా ప్రచారం చేస్తున్నాడని ఆయన చెప్పారు. దేవుడు రాయి అన్న కరుణాకర్ రెడ్డి రెండుసార్లు టిటిడి ఛైర్మన్ గా చేసినా హిందువుల మనోభావాలు దెబ్బతీశాడని ఆయన ఆరోపించారు. శ్రీవారు మంచి బుద్ది కరుణాకర్ రెడ్డికి కలిగించి నిజం త్వరలోనే చెప్పిస్తారన్న నమ్మకం తమకు ఉందని ఆయన తెలిపారు. తన కొడుకు హిందూ ధర్మం ప్రకారం, తన కుమార్తెకు క్రిస్టియన్ పద్దతిలో పెళ్ళి చేసిన కరుణాకర్ రెడ్డికి హిందువుల మనోభావాలు పట్టవని ఆయన అన్నారు. అబద్దాల కరుణాకర్ రెడ్డికి పుణ్యక్షేత్రమైన తిరుపతిలో ఉండే అర్హత లేదని ఆయన చెప్పారు. రాజకీయాల నుంచి కరుణాకర్ గౌరవంగా తప్పుకుని ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ ను కాని చంద్రబాబు నాయుడులపై కరుణకార్ రెడ్డి ఇకపై అవాకులు చవాకులు పేలితే జనశ్రేణులు తగిన బుద్ది చెబుతాయని ఆయన హెచ్చరించారు. కాగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో జరిగింది కల్తీ నెయ్యి కాదని నకిలీ నెయ్యి అని ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ విమర్శించారు. భగవంతుడంటే భక్తి లేని వారికి పాతకాలు చేయడం పెద్ద లెక్క కాదని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి బ్యాచ్ కు భగవంతుని శిక్షతోపాటు చట్టపరమైన శిక్ష తప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ సికే రేవతి, డాక్టర్ వనజ, సుభాషిణి, రాజా రెడ్డి, ఆదం సుధాకర్ రెడ్డి, దూది శివ, తిరుత్తణి వేణుగోపాల్ , ఆముదాల వెంకటేష్, రాజేష్ ఆచ్చారి, పోటుకూరు ఆనంద్, కొండా రాజమోహన్, రమేష్ నాయుడు, హెచ్ డి ఎస్ సభ్యులు మునస్వామి, దిలీప్, లచ్చి, భారత్, శిరీష, రాధ తదితరులు పాల్గొన్నారు

# సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో స్పోర్ట్స్ డే వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం





పుత్తూరు సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో సిల్వర్ జూబ్లీ వేడుకలలో భాగంగా పదవరోజు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం జేఎన్టీయూ రిజిస్టర్ ప్రొఫెసర్ కృష్ణయ్య, ప్రముఖ హీరోయిన్ మీనాక్షి చౌదరి కళాశాల చైర్మన్ అశోక రాజు లు పాల్గొన్నారు. సిల్వర్ జూబ్లీ వేడుకల కోసం విద్యార్థినీ విద్యార్థులకు చెస్, క్యారమ్స్, షాట్ పుట్, రన్నింగ్ దేస్, లాంగ్ జంప్, రిలే రేస్, షటిల్, కబడ్డీ, కోకో,హ్యాండ్ బాల్, వాలీబాల్, క్రికెట్, త్రోబాల్, టెన్నికాయిట్, మొదలగు పోటీలు నిర్వహించి విన్నర్ రన్నర్స్ ను ఎంపిక చేశారు. నాన్ టీచింగ్ కి సిబ్బందికి సెటిల్, లాంగ్ జంప్,షాట్ పుట్, మ్యూజికల్ చైర్స్, పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు. రిజిస్టర్ కృష్ణయ్య, స్టేట్ లెవెల్ బ్యాట్ మెన్, హీరోయిన్ మీనాక్షి చౌదరి చేతులమీదుగా మెడల్స్, షీల్డ్స్, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్ కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశలో విద్యుత్ తో పాటు క్రీడలు అవసరమని తద్వారా శారీరకంగా, మానసికంగా, ఉత్సవంగా ఉంటారని తెలిపారు. విద్యార్థులకు అధ్యాపకులకు కళాశాల యజమానికి సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్ శుభాభినందనలు తెలిపారు. అదేవిధంగా స్పోర్ట్స్ లో రాణించిన విద్యార్థులకు స్పోర్ట్స్ కోటాలో విద్యా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అని తెలుపుతూ వివిధ పార్టీలలో గెలుపొందిన విద్యార్థులకు అధ్యాపకులకు అధ్యాపకతెర సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ హీరోయిన్ మీనాక్షి చౌదరి మాట్లాడుతూ ఈ సిల్వర్ జూబ్లీ వేడుకలకు తనను ఆహ్వానించిన చైర్మన్ అశోక్ రాజుకు ధన్యవాదాలు తెలిపారు. ఇక్కడ విద్యార్థుల ఉత్సాహాన్ని ఆనందాన్ని చూస్తూ ఉంటే తన కాలేజీ జ్ఞాపకాలు గుర్తొస్తున్నాయని నేను మీ మాదే రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్, సిమ్మింగ్స్ క్రీడాకారిణి అని కాబట్టి విద్యార్థులు చదువుతోపాటు కేరళలలో పాలుపంచుకుని తమ విద్యార్థి జీవితాన్ని సంతోషంగా గడపాలని ప్రైజ్ విన్నర్లకు అభినందనలు తెలిపారు. తర్వాత అశోక రాజు రిజిస్టర్ కృష్ణయ్య, హీరోయిన్ మీనాక్షి చౌదరి లను దుస్సాలవ తో సత్కరించి షీల్డ్ లు బహుకరించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో, నాటకాలతో అందరిని ఆనందింపజేశారు. అనంతరం చైర్మన్ అశోక్ రాజు మాట్లాడుతూ శనివారం అలూమిని డే ఆదివారం మెయిన్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు హీరోయిన్స్ నిధి అగర్వాల్, శ్రీ లీల హీరో తేజ సజ్జా సంగీత విభావరి తమన్, నటరాజ డాన్స్ ప్రోగ్రామ్స్ నిర్వహించబడతాయని అందరూ విక్షించి సెలబ్రేషన్ ను ఆస్వాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అశోక్ రాజు, రిజిస్టర్ కృష్ణయ్య, హీరోయిన్ మీనాక్షి చౌదరి, ప్రిన్సిపల్స్ మధు, జనార్దన్ రాజు హెచ్ ఓ డి లు అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు కి ఘన స్వాగతం పలికిన టీడీపీ క్లస్టర్ ఇంచార్జి నిర్మల్ మల్లి నాయుడు

ప్రజా భూమి ప్రజా ప్రతినిధి :వరదయ్యపాలెం



సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలంలో ఎమ్మార్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన బి.జి.ఆర్ కాలనీవాసులకు ఇంటి పట్టాలు పంపిణీ కార్యక్రమనికి తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిధిగా విచ్చేసారు, కలెక్టర్ కి వరదయ్యపాలెం టీడీపీ మండల నాయకులు క్లస్టర్ ఇంచార్జి నిర్మల్ మరియు మల్లి నాయుడు సాధరస్వాగతం పలుకుతూ శాలువాతో సత్కారించి పుష్ప గుచ్చం అందజేసిన మండల నాయకులు కార్యకర్తల సమక్షంలో ఘనంగా స్వాగతం పలికారు..వరదయ్యపాలెం మండలంలో బి జి ఆర్ కాలనీ ప్రజలు లోతట్టు ప్రాంతాలలో ఉండటంవల్ల వర్షాలుకు ప్రతి సంవత్సరం ఇబ్బందులు పడుతున్న విషయం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కలెక్టర్ దృష్టికి తీసుకుపోవడంతో కలెక్టర్ గారు స్పందించి దాదాపు 440 ఇంటి పట్టాలను ఇవ్వాల్సి ఉండగా అందులో 150 ఇంటి పట్టాలను బి జి ఆర్ ఎస్ టి కాలనీ వాసులకు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమానికి వరదయ్యపాలెం మండలంలో విశేష స్పందన లభించడంతో కార్యక్రమం విజయంవంతం జరిగింది,పెద ప్రజలకు ఇంటిపట్టలు అందించిన గౌరవ కలెక్టర్ గారికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు..ఈ కార్యక్రమం లో మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు...


ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 11

శనివారం 07 ఫిబ్రవరి 2025


# ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం

## ఎంపీడీవోకు, డిప్యూటీతాహసిల్దార్ కు గ్రామస్తులు వినత పత్రం

ప్రజాభూమీ ప్రతినిధి,రామచంద్రాపురం



రామచంద్రవురం మండలంలోని ఉప్పిలివంక గ్రామంలో రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను నూర్పిడి చేసుకునేందుకు ఉపయోగపడే కళ్ళాన్ని ధ్వంసం చేసిన ఫీల్డ్ అసిస్టెంట్పై కఠిన చర్యలు తీసుకోవాలని ఉప్పిలి వంక గ్రామస్తులు డిమాండ్ చేశారు. శుక్రవారం



గ్రామస్తులు, రైతులు కలిసి ఎంపీడీవో పులిరామ్ సింగ్, డిప్యూటీ తహశీల్దార్ అన్వర్ బాషాను కలిసి వినతిపత్రం అందజేశారు.

**అక్రమంగా జేసీబీతో ధ్వంసం..** ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. సుమారు 12 ఏళ్ల క్రితం 'వాటర్ షెడ్' పథకం కింద ప్రభుత్వం రైతులకు ఉపయోగపడాలని కళ్ళాన్ని నిర్మించిందని తెలిపారు. అయితే, ఫీల్డ్ అసిస్టెంట్ కొర్లగుంట నరసింహారెడ్డి నిబంధనలకు విరుద్ధంగా జేసీబీతో ఆ కళ్ళాన్ని పూర్తిగా ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

**అడ్డుకుంటే దూషణలు..** ప్రభుత్వ ఆస్తిని పాడుచేయవద్దని తాము అడ్డుకోగా, ఫీల్డ్ అసిస్టెంట్ తమపై దురుసుగా ప్రవర్తించి, అసభ్య పదజాలంతో దూషించారని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన వ్యక్తే ఇలా ధ్వంసం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# భారీగా అన్నదాన కార్యక్రమం

ప్రజాభూమిప్రతినిధి - నగరి



మున్సిపల్ పరిధిలోని ఏకాబరకుప్పం నందనార్ స్వామి ఆలయంలో పంచభూత మహాయాగం ముగింపు పూజలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక హోమపూజలు, గోపూజ నిర్వహించారు. 48 రోజుల పాటు ఈ యాగ పూజలు జరుగుతాయని యాగ నిర్వాహకులు తిరువియార్ రమేష్ స్వామి తెలిపారు. ప్రజాక్షేమం, ప్రపంచ శాంతి కోసం ఈ యాగపూజలు నిర్వహిస్తున్నామన్నారు. ఏకాంబరకుప్పంలో 36వ పంచభూత మహాయాగాన్ని నిర్వహించామన్నారు. ఈ పూజలకు స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. యాగ నిర్వాహకులు మధ్యాహ్నం భక్తులకు ఆలయ ఆవరణలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# వాడి వేడిగా ముగిసిన మండల సర్వసభ్య సమావేశం

## -ఎంపీపీ అనసూయమ్మ అధ్యక్షతన, కొడవలూరు దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో..

ప్రజా భూమి ప్రతినిధి,వాకాడు





తిరుపతి జిల్లా వాకాడు మండల కేంద్రంలో శుక్రవారం రోజున మండల అభివృద్ధి, ప్రజా సమస్యలే ఎజెండాగా మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కొడవలూరు అనసూయమ్మ అధ్యక్షతన ఉదయం 10 గంటలకు ప్రారంభమైనది. మండలంలోని వివిధ శాఖల అభివృద్ధి పనులు, పెండింగ్లో ఉన్న ప్రజా సమస్యలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు మధ్య సమన్వయం పెంచడమే లక్ష్యంగా ఈ భేటీ జరిగింది. ఈ సమావేశంలో వాకాడు మండల సర్పంచ్ సంఘ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి జడ్పిటిసి రామకృష్ణ హౌసింగ్ మరియు ఎన్ఆర్ఈజీఎస్ కాటిల్ షీట్స్ విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశం ముగిసిన అనంతరం,మండల పరిధిలోని జడ్పిటిసిలు,ఎంపీటీసీలు మరియు సర్పంచులను ఎంపీపీ అనసూయమ్మ ని ఘనంగా సన్మానించారు. స్థానిక సంస్థల ప్రతినిధుల సేవలను గుర్తించి, వారిని గౌరవించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలన్నింటినీ సీనియర్ రాజకీయ నాయకులు, వైసిపి ఎస్ ఈ సి సభ్యులు కొడవలూరు దామోదర్ రెడ్డి ప్రజాప్రతినిధులందరికీ ప్రత్యేక ఆత్మీయ విందు ఇవ్వడం జరిగింది. రాజకీయాలకు అతీతంగా అందరినీ ఒకే వేదికపైకి తెచ్చి,స్నేహపూర్వక వాతావరణంలో ఈ విందు ఏర్పాటు చేశారు. మండల అభివృద్ధిలో భాగస్వాములవుతున్న ప్రజాప్రతినిధులందరూ ఈ సమావేశానికి సకాలంలో హాజరై, విజయవంతం చేశారు.

# జిల్లా పట్టు పరిశ్రమ అధికారి కిషోర్ నాయక్ ఆధ్వర్యంలో నీరు-చెట్టు కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

తిరుపతిలోని గ్రంధాలయం వీధి నందు జిల్లా పట్టు పరిశ్రమ అధికారి కిషోర్ నాయక్ వారి బృందంతో కలిసి నీరు-చెట్టు కార్యక్రమంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.వి.బి పురం మండలం, కోటమంగాపురం గ్రామ సచివాలయ పట్టు పరిశ్రమ అధికారి శరవణ,పిచ్చాటూరు మండలం,ముడియూరు గ్రామ సచివాలయ పట్టు పరిశ్రమ అధికారి చంద్ర మరియు జిల్లాలోని పట్టు పరిశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

- ఏఈ జి. సుబ్బరాయుడు



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేసే లైన్ను పక్కకు జరిపే పనులు చేపడుతున్నట్లు ఏఈ జి. సుబ్బరాయుడు తెలిపారు. ఈ లైన్ వర్క్ కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కొత్త గర్ల్స్ హైస్కూల్ ప్రాంతం, బాయ్స్ హైస్కూల్ ఎదురుగా ఉన్న ప్రాంతం, బ్యాంక్ సర్కిల్, అన్నపూర్ణ హోటల్ పరిసరాలు, పాత గర్ల్స్ హైస్కూల్ ప్రాంతం, వివేకానంద డిగ్రీ కాలేజ్, బాలిరెడ్డి సందు తదితర ప్రాంతాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి అధికారులకు సహకరించాలని ఏఈ జి. సుబ్బరాయుడు విజ్ఞప్తి చేశారు.

## మహిళల భద్రత పై అవగాహన కార్యక్రమం

- సీఐ.నరసింహులు



ప్రజాభూమి, వేంపల్లె

మండలంలోని పాములూరు గ్రామంలో మహిళల భద్రత పై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సీఐ. నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు డయల్ 112 సేవలు, శక్తి యాప్ వినియోగం, బాల్య వివాహాల నివారణ, వరకట్న వేధింపులు మరియు కుటుంబ హింసపై చట్టపరమైన చర్యల గురించి వివరించారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేదా వేధింపులు ఎదుర్కొన్నా భయపడకుండా వెంటనే డయల్ 112కు సమాచారం ఇవ్వాలని, పోలీస్ శాఖ తక్షణమే స్పందిస్తుందని సీఐ. తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ద్వారా ఫిర్యాదు చేయడం ద్వారా వేగంగా సహాయం పొందవచ్చని సూచించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. వరకట్న వేధింపులు, కుటుంబ హింస వంటి సమస్యలను మహిళలు సహించకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల్లో చట్టాలపై అవగాహన పెరిగి, తమ భద్రతపై మరింత జాగ్రత్త వహించే అవకాశం ఉంటుందని సీఐ నరసింహులు పేర్కొన్నారు. గ్రామాల్లో శాంతి భద్రతలు, మహిళల రక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు.

## గంగమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి



ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య

ఈనెల 16 17 18 తేదీలలో అనంతపురం గ్రామంలో జరగబోవు గంగమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి సోదరుడు రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక గంగమ్మ దేవాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యుత్, త్రాగునీరు సమస్య ,ఆర్టీసీ బస్సుల ఏర్పాట్లు ,ప్రాథమిక ఆరోగ్య శిబిరం , విద్యుత్ అలంకరణ, వాటిపై సమీక్ష నిర్వహించారు. గంగమ్మ జాతరకు లక్షల సంఖ్యలో భక్తులు హాజరవుతారని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జాతర రోజు ఆర్టీసీ బస్సులకు పార్కింగ్లు త్రాగునీరు సమస్య ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అంతేగాకుండా విద్యుత్ స్తంభాలు చాంధిని బంధకు తగలకుండా ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రసాదాలు తయారులో నాణ్యత పెంచాలని గతంలో కొన్ని ప్రాంతాలు కంటే బాగుండాలన్నారు. జాతర ప్రాంగణంలో ఎక్కడే గాని ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జాతరలో మంచినీటి పథకం బోర్లు మోటార్లు చెడిపోకుండా చూడాలన్నారు. ఉచితంగా ట్యాంకర్ ద్వారా నీరు దాతలు సహకరించాలన్నారు.

మండిపల్లి నాగిరెడ్డి ట్రస్టు ద్వారా గేటు చెల్లిస్తాం

జాతరలోకి వచ్చే వ్యాపార బంధకు వాహనాలకు మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ ద్వారా బోర్డేట్ చెల్లిస్తామని లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. జాతరలోకి వచ్చే చిరు వ్యాపారస్తులు బంధక్కు గతంలో అధిక సంఖ్యలో వసూలు చేస్తున్నారని దీనికి తోడుగా తమ ట్రస్టు ద్వారా అయినాకి 8 నుంచి 10 లక్షలు ట్రస్టు చెల్లిస్తుందన్నారు. అంతేకాకుండా బండలాగు పోటీలలో మొదటి బహుమతి లక్ష పదహారు వేల రూపాయలు ప్రథమ బహుమతి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు తహసిల్దార్ క్రాంతి కుమార్ ఎంపీడీవో రెడ్డయ్య సిఐ కృష్ణంరాజు నాయక్ ఆలయ ఈవో శ్రీనివాసులు ఏపీ ఎస్పీడీఎల్ అధికారి విశ్వనాథ్ సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి టిడిపి నాయకులు చెన్నకేశవరెడ్డి రాజంపేట పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు రమ్య ఆర్టీసీ డిఎం డాక్టర్ రియాజ్ రిజ్వాన్ పంచాయతి సెక్రటరీ వెంకటయ్య వీఆర్వో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ఏపీయూడబ్ల్యూజే కీలక పాత్ర పోషిస్తుంది

- మార్చిలో జర్నలిస్టులకు మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు
- డైరీ ఆవిష్కరణలో మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడి

ప్రజా భూమి, ధర్మవరం

ఏపీయూడబ్ల్యూజే రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా వ్యాపించి జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ముందు ఉండడం ఎంతో ఆనందంగా ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం నందు ఏపీయూడ బ్ల్యూజే అనుబంధ ఎలక్ట్రానిక్ మీడియా (ఏపీ ఈ ఎం జె ఏ) విభాగం 2026 డైరీలను మంత్రి సత్య కుమార్ యాదవ్ అటహాసంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలోని అవినీతిని వ్యక్తులను మంచి మార్గం వైపు నడిపించడంలో పాత్రికేయుల పాత్ర అమోఘం అన్నారు. అంతేకాకుండా 12000 మందికి పైగా సభ్యత్వాలు ఉన్న ఏకైక అతిపెద్ద యూనియన్ అన్నారు. సమస్యల పరిష్కారంలో రాష్ట్ర జాతీయ నాయకత్వం పనిచేస్తుండడం వల్లనే యూనియన్ బలోపేతమైం దనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. జిల్లాలోని జర్నలిస్టులందరికీ మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. మార్చి నెలలో నిర్వహించేందుకు సన్నహాలు చేస్తున్నామని జర్నలిస్టుల కుటుంబ సభ్యులందరూ ఈ మెగా హెల్త్ క్యాంపులో పాల్గొని అన్ని పరీక్షలు నిర్వహించుకోవచ్చు అన్నారు. ఇందుకోసం బెంగళూరు నుంచి పేరుపొందిన డాక్టర్లను సైతం పిలిపిస్తున్నామన్నారు. అవకాశాన్ని జర్నలిస్టు సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవచ్చున్నారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే, ఏపీఈఎంజెఏ నాయకులు పీఎం ప్రసాద్, జీవి నారాయణ, ధర్మవరం డివిజన్ అధ్యక్షులు, కె గురు ప్రసాద్ (గోల్డ్ ప్రసాద్), పసుపులేటి కళ్యాణ్,రమేష్ నాయుడు, పామాల నాగేంద్ర, సంపత్ కుమారి (అమ్ములు) తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల కోసం ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల కోసం ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలపై సంబంధిత శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడు తూ ఈనెల 13, 14, 15వ తేదీలలో గుత్తి మండలం సేవాగఢ్ లో నిర్వహించే శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను సజావుగా నిర్వహించాలన్నారు. వేడుకల కోసం పోలీస్ వారు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు, ట్రాఫిక్, బ్యారికేడ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఆర్టీసీ నుంచి బస్సులు ఏర్పాటు చేయాలని, గుత్తి - గుంతకల్లు మధ్యలో సేవాగఢ్ వద్ద స్టాపింగ్ ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు బస్సులను కేటాయించాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో సేవాలాల్ కు వెళ్లే రోడ్ లో జంగిల్ క్లియరెన్స్ చేయాలని, గుంతలు పూడ్చాలని, పార్కింగ్ ప్రాంతాలను శుభ్రం చేయాలని, అవసరమైనచోట బ్యారికేడింగ్ చేయాలని, శానిటేషన్ జాగ్రత్తగా చేపట్టాలన్నారు. ఎస్పిడిసిఎల్ ఆధ్వర్యంలో నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని, ఆర్డబ్ల్యుఎస్ శాఖ నుంచి తాగునీటిని అందుబాటులో ఉంచాలని, టాయ్ లెట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఫైర్ సేఫ్టీ పాటిస్తూ స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ నుంచి మూడు రోజులపాటు మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని, 104, 108 వాహనాలను కూడా అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని శాఖల అధికారులతో డిటిడబ్ల్యుఓ సమన్వయం చేసుకోవాలని, జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో గుంతకల్లు ఆర్డీఓ ఏబీవీఎస్బి శ్రీనివాస్, గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, శ్రీ సేవాలాల్ మహరాజ్ ట్రస్ట్ అధ్యక్షుడు కేశవనాయక్, ట్రస్ట్ నుంచి అశ్వత్థనాయక్, బాలానాయక్, డీఎల్డిఓ విజయలక్ష్మి, ఆర్డబ్ల్యుఎస్ ఈఈ శ్రీనివాసులు, ఆర్.అండ్.బి డిఈఈ సత్యనారాయణ, గుత్తి, గుంతకల్లు తహసీల్దార్లు పుణ్యవతి, రమాదేవి, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, ఆర్అండ్బి ఎస్ఈ మురళీకృష్ణ, ఏపీఎస్ఆర్టీసీ డిఎం ఖాజావలి, గుత్తి పిఎస్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామారావు, ఎంపీడీవో ప్రభాకర్, పీఆర్ ఏఈఈ మల్లేష్ నాయక్, ఎస్పిడిసిఎల్ డిఈ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



## రైజ్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోండి

- మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగండి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

గుంటుపల్లిలోని రూరల్ ఇంక్యుబేషన్, స్కిల్లింగ్ అండ్ ఆంత్రప్రెన్యూర్షిప్ సెంటర్ (రైజ్)లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ శుక్రవారం గుంటుపల్లిలోని రైజ్ కేంద్రాన్ని సందర్శించి, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడి, అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, బోధనా విధానాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా వన్ ఫ్యామిలీ – వన్ ఆంత్రప్రెన్యూర్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని మహిళలు వ్యాపార అవకాశాలను విస్తృతం చేసుకోవచ్చని సూచించారు. ఇందుకు అవసరమైన శిక్షణ, మార్గదర్శనం, సాంకేతిక సహకారం, మార్కెటింగ్ మద్దతు వంటి సేవలను రైజ్ కేంద్రం ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు.మహిళలు పారిశ్రామికంగా ఎదగడం అనేది కేవలం వ్యక్తిగత విజయమే కాకుండా కుటుంబం, సమాజం మరియు దేశ అభివృద్ధికి కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. స్వయం ఉపాధి అవకాశాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని, దీనివల్ల ఆత్మవిశ్వాసం పెరిగి నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం మెరుగవుతుందని తెలిపారు. కుటుంబ ఆదాయం పెరగడం వల్ల పిల్లల విద్య, ఆరోగ్యం వంటి అంశాలపై మరింత శ్రద్ధ చూపగలుగుతారని, ఫలితంగా కుటుంబ జీవన ప్రమాణాలు మెరుగవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఎ..ఎన్.వి. నాంచారరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## జగన్ మోహన్ రెడ్డి చేయాల్సింది పరామర్శలు కాదు ప్రాయశ్చిత్త దీక్షలు

జగన్ పర్యటనలు 'పరామర్శ' కోసం కాదు, చేసిన తప్పుల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే మంత్రి కందుల దుర్గేష్ ధ్వజం



అమరావతి ప్రజా భూమి ప్రతినిధి

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన పర్యటనలపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ చేస్తున్నవి పరామర్శ యాత్రలు కావని, గత ఐదేళ్లలో చేసిన అరాచకాలకు 'ప్రాయశ్చిత్త దీక్షలు' చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు. జగన్ మోహన్ రెడ్డి తన హయాంలో చేసిన తప్పులు, అక్రమాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే ఈ యాత్రలు చేస్తున్నారని మంత్రి దుర్గేష్ విమర్శించా రు. ఇది పక్కా డైవర్షన్ పాలిటిక్స్ అని స్పష్టం చేశారు. రోడ్లు క్లియర్ గా ఉన్నప్పటికీ, కేవలం 20 కిలోమీటర్ల దూరాన్ని 7 గంటల పాటు నెమ్మదిగా ప్రయాణించడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇది ప్రజలను ఇబ్బంది పెట్టడమే కాకుండా, కృత్రిమమైన హడావుడి సృష్టించే ప్రయత్నమని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అడ్డగోలుగా, అసభ్యకరంగా మాట్లాడిన వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయాల్సింది పోయి, వారికే పరామర్శలు చేస్తూ జగన్ తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని మంత్రి దుర్గేష్ ఆరోపించారు. ఇటువంటి చర్యల ద్వారా వైసీపీ నాయకత్వం సమాజంలో అసభ్యకర భాషను, అరాచక సంస్కృతిని ప్రోత్సహిస్తోందని ధ్వజమెత్తారు. పరామర్శల పేరుతో రాష్ట్రంలో అశాంతిని, అరాచకాలను సృష్టించేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. "డబ్బులు ఇచ్చి జనాలను తరలిస్తూ షో చేస్తున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎప్పుడూ దాడులను ప్రోత్సహించరు, కానీ జగన్ ఎప్పుడూ మంచిని ప్రోత్సహించరు అనేది స్పష్టమవుతోంది" అని ఆయన వ్యాఖ్యానించారు. వైసీపీ ఎన్ని డ్రామాలు ఆడినా, ప్రజలు ఆ పార్టీని నమ్మే స్థితిలో లేరని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. "ఏం చేసినా వైసీపీ జీవితంలో మళ్ళీ అధికారంలోకి రాదు. ప్రజలు వారి పాలనలోని చీకటి రోజులను ఇంకా మర్చిపోలేదు" అని మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో ఘాటుగా విమర్శించారు.

## స్వర్ణాంధ్రకు అక్షరాంధ్ర సౌరభాలు- కార్యక్రమం విజయవంతానికి నిరంతర పర్యవేక్షణ

- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ;

అక్షరాంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని నిరక్ష్యరాస్యులు అక్షరాస్యులుగా మారి.. బంగారు భవితకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా విజయవాడ అర్బన్ పరిధిలోని రామలింగేశ్వరనగర్లో నిర్వహిస్తున్న అక్షరాంధ్ర కేంద్రాన్ని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శుక్రవారం సాయంత్రం సందర్శించారు. అక్షర జ్ఞానాన్ని పొందుతున్న మహిళలతో మాట్లాడి, వారి అభ్యసన సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమానికి హాజరైన మహిళలతో ముచ్చటించి, బోధనా పద్ధతులను పరిశీలించారు. వాలంటీర్లు అందిస్తున్న శిక్షణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో వయోజనులైన దాదాపు 96 వేల మంది నిరక్షరాస్యులను గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా గుర్తించడం జరిగిందని, వీరందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. అక్షర జ్ఞానం ద్వారా వ్యక్తిగతంగా, కుటుంబపరంగా, సామాజికంగా పొందే లాభాలను కలెక్టర్ వివరించారు. చదువు అనేది కేవలం అక్షరాలకే పరిమితం కాకుండా, ఆత్మవిశ్వాసం పెంపొందించి, ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ప్రస్తుతం మొబైల్ ఫోన్ ద్వారా ఎన్ని సౌకర్యాలు పొందుతున్నామో మరోవైపు అంతే ప్రమాదం పొంచి ఉందని.. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండా లని సూచించారు. అందుకే డిజిటల్ లిటరసీ కూడా పెంపొందించుకోవాలని సూచించారు.



### పట్టాదారు పాస్ పుస్తకంలోని

## క్యూఆర్ కోడ్ ద్వారా భూమి వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు: కలెక్టర్ నిశాంత్ కుమార్

### కుర్నూతల గ్రామం, వెంకట్ రాజు గారి పల్లెలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.....

ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య


పట్టాదారు పాసుపుస్తకం లోని క్యూఆర్ కోడ్ ద్వారా భూ యజమాని మరియు భూమి వివరాలు సులభంగా తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం లక్కిరెడ్డి పల్లి మండలం కుర్నూతల గ్రామం వెంకట్ రాజు గారి పల్లెలో నిర్వహించబడిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో నిర్వహించబడుతున్న రెవెన్యూ గ్రామ సభలలో... రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో కలిగిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రిసర్వే కార్యక్రమంలో అధునాతన సాంకేతికత ద్వారా భూ సమస్యలను మరియు వివాదాలను పరిష్కరించగలుగుతామన్నారు. ఈ అధునాతన సాంకేతికతతో సెంటీమీటర్ కూడా తేడా జరగకుండా రి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. అధునాతన సాంకేతికత ద్వారా రైతుకు ఎంత భూమి ఉంది, ఎక్కడ ఉంది తదితర అంశాలను చాలా స్పష్టంగా మరియు సులభంగా గుర్తించగలుగుతామన్నారు. రెవెన్యూ గ్రామ సభలను సచివాలయ స్థాయిలో నిర్వహిస్తున్నామని ప్రజలందరూ ఈ కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్.. పలువురు లబ్ధిదారులతో... పట్టాదారు పాసుపుస్తకం లో సరైన వివరాలు నమోదు చేసి ఉన్నారా లేక ఏమైనా తప్పులు ఉన్నాయా, ఆధార్ నెంబరు సరిగా ఉందా వంటి పలు ప్రశ్నలను అడగగా సరైన వివరాలను చేర్చి ఉన్నారని లబ్ధిదారులు సమాధానం ఇచ్చారు. పట్టాదారు పాస్ పుస్తకాలలో తప్పులు దొర్లితే వెంటనే పరిష్కరించాలని మండల తాసిల్దారును ఆదేశించారు. మండల తాసిల్దార్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ... రిసర్వే పూర్తయిన గ్రామాలలో ప్రజల కోసం నిర్వహిస్తున్న పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నూతన పట్టాదారు పాసుపుస్తకం లోని క్యూఆర్ కోడ్ను ఏ విధంగా వినియోగించుకోవాలి అనే అంశంపై పాసుపుస్తకాలు తీసుకోవడానికి వచ్చిన లబ్ధిదారులకు కూలంకషంగా వివరించారు. ఆధార్ నెంబరు ఫోన్ నెంబరు మరియు ఇతర వివరాల్లో తప్పులుంటే వెంటనే అర్జీ పెట్టుకొని పరిష్కరించుకోవచ్చని సూచించారు.



## జీ తెలుగు ఆట కొత్త సీజన్ ఫిబ్రవరి 7న ప్రారంభం, ప్రతి శని, ఆదివారాల్లో రాత్రి 9 గంటలకు.. టీవీ కంటే 48 గంటల ముందుగానే ప్రతి గురు, శుక్రవారాల్లో జీ5లో!

కర్నూలు ప్రజా భూమి ప్రతినిధి

తెలుగుప్రేక్షకులకు ఎప్పటికప్పుడు సరికొత్త కార్యక్రమాలని అందిస్తూ వినోదం పంచుతున్న జీతెలుగు ప్రతిభావంతులను వెలుగులోకి తీసుకురావడంలోనూ ముందుంటుంది. తెలుగు టెలివిజన్చరిత్రలో అత్యంత ఆదరణ పొందిన డాన్స్ రియాలిటీ షో జీ తెలుగు 'ఆట'. ఈకార్యక్రమంతో ఎందరో ప్రతిభావంతులైన డాన్సర్లను




వెలుగులోకి తీసుకొచ్చిన జీ తెలుగుఆట సరికొత్త సీజన్తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. బుల్లితెర పాపులర్డాన్స్ షో 'ఆట' సరికొత్త సీజన్ ఫిబ్రవరి 7న ప్రారంభం, ప్రతి శని, ఆదివారాల్లోరాత్రి 9గంటలకు, మీజీ తెలుగులో.. ఫిబ్రవరి 5 నుంచి ప్రతి గురు, శుక్రవారాల్లో కొత్త ఎపిసోడ్స్ టీవీ కంటే 48 గంటల ముందే మన జీ5లో!ఎందరోప్రతిభావంతులను వెండితెరకు పరిచయం చేసిన ఆట సరికొత్త సీజన్కి ఎనర్జిటిక్ యాంకర్సుధీర్ వాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. ఆట టైటిల్ కోసం నలుగురు మెంటర్స్ కావ్య, విష్ణుప్రియ, వంశీ, సమీరాభరద్వాజ్ మార్గదర్శకత్వంలో 16మంది ప్రతిభావంతులు పోటీపడనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటి రాధికాశరత్కుమార్, కొరియోగ్రాఫర్జానీ మాస్టర్, మెగాడాటర్ నిహారికా కొణిదెల న్యాయనిర్ణేతలుగా వ్యవహరించనున్నారు. ఆటసరికొత్త సీజన్ ప్రారంభ ఎపిసోడ్లో అద్భుతమైన ప్రదర్శనలతో కంటెస్టెంట్స్పోటీపడనున్నారు. ఇటీవల బ్లాక్బస్టర్ హిట్ సాంగ్స్ 'సూసేకి అగ్గిపుల్ల', 'చుట్టమల్లే', 'గిర గిర గిర'వంటి పాటలకు అద్భుతమైన కొరియోగ్రఫీతో కంటెస్టెంట్లు, మెంటర్లు డాన్స్ చేసి అలరించనున్నారు. అంతేకాదు, యాంకర్సుధీర్ ప్రస్థానంపై కంటెస్టెంట్ అక్షత ప్రదర్శన అందరినీ ఆకట్టుకోనుంది.కొరియోగ్రాఫర్గా రాణిస్తున్న రాప్టర్ యువరాజ్ కంటెస్టెంట్గా ఆట టైటిల్ పోరులోదిగనున్నారు. అద్భుతమైన ప్రదర్శనలు,భావోద్వేగ క్షణాలతో ఆద్యంతం ఆసక్తికరంగా సాగనున్న ఈ కార్యక్రమం ప్రేక్షకులనుఅలరించేందుకు జీ తెలుగు వేదికగా ప్రసారం కానుంది.


Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

ప్రజాభూమి
జనరల్ 13
శనివారం 7, ఫిబ్రవరి 2026

# జిల్లా యాన్యువల్ క్రైమ్ రివ్యూ 2026 : రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్





ప్రజా భూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

ఏలూరు రేంజ్ పరిధిలో మాన్యువల్ క్రైమ్ రివ్యూ 2026 సంబంధించిన సమీక్ష సమావేశం జిల్లా పోలీసు అధికారులు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏలూరు రేంజ్ ఐజి జి వి జి అశోక్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్ మాట్లాడుతూ అధికారులు గతంలో మాదిరిగా శాంతి భద్రతల పరిరక్షణ చేస్తుంటే సరిపోతుంది అనుకుంటున్నారేమో గానీ అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఎప్పటి కప్పుడు కింద స్థాయిలో ఏం జరుగు తుంది అనే విషయాలపై పై స్థాయి అధికారు లు గమనిస్తున్నారని సీసీటీఎన్ఎస్ ప్రాజెక్ట్ లో ప్రతి విషయాన్ని న్యూ క్రిమినల్ లను అమలు పరిచే విషయాలపై అధికారులు ప్రతిది గమనిస్తున్నారని ఎక్కడి నుండి అయినా డేటాను పరిశీలన చేసేటటు వంటి సౌలభ్యం కలిగి ఉన్నదని అధికారులు ఒక్కడ చేస్తే సరిపోతుంది అని అంటే సరిపోదని సిసిటిఎన్ఎస్ ప్రాజెక్టులో రకరకాల పారా మీటర్స్ పై అవగాహన కలిగి ఉండాలని అందరూ సీసీటీఎన్ఎస్ ప్రాజెక్ట్ లో అప్లోడ్ చేయాలని ఎన్ని ఓపెన్ చేస్తున్నారు ఎన్ని అప్లోడ్ చేస్తున్నారన్న విషయాలను పై అధికారులు ఎప్పటి కప్పుడు గమనిస్తున్నా రని ప్రతి ఒక్కరు సాంకేతిక పరిజ్ఞానాల్లో అందిపుచ్చుకొని ఉద్యోగ నిర్వహణ చేయాలని ఈ సందర్భంగా తెలియజేసినారు ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రీ సెల్వి పాల్గొని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏలూరులో జరిగిన జాతర మహోత్సవంలో లెక్కకు మించినటువంటి జనాభా జాతరకు వచ్చిన ఎటువంటి చిన్న సంఘటనలు జరగకుండా ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా కష్టపడి పనిచేసిన పోలీస్ సిబ్బందిని అందరిని అభినందిస్తూ ఇంతటి మహత్కారాన్ని కార్యానికి ఎస్పీ గారు పోలీస్ సిబ్బందిని వినియోగించి ఎటువంటి డిస్ప్యూటీ లేకుండా టెక్నాలజీ పరంగా వారు వినియోగించారని దానివలన జాతర మహోత్సవాలను ఏలూరు జిల్లాలో నిర్వహించడం ఎంతో అభినందించదగినటువంటి విషయం అని పోలీస్ డిపార్ట్మెంట్ చేసిన సేవలను కొనియాడినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కలెక్టర్, పోలీస్ డిపార్ట్మెంట్ కి ఎనలేని సహాయ సహకారాలను అందించడం వలన ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉద్యోగ నిర్వహణ చేస్తున్నారని జిల్లా కలెక్టర్ కారుణ్య నియామకాలకు అనుమతులు ఇవ్వడం కేసులలో ఉన్న బాధితులకు పరిహారం చెల్లించే విషయాలలో వారు చూపించినటువంటి చొరవ ఎంతో ఆనందదాయకమని అలాగే ఒక పెద్ద చెరువుకు గండిపడి 33 మంది ప్రవాహంలో చిక్కుకొనగా హెలికాప్టర్ మీద పెంచి వారు వేరే రాష్ట్రమైనా సరే ముందుగా జిల్లా కలెక్టర్ చొరవ చూపించి వారిని రక్షించిన విషయంలో తెలంగాణ గవర్నమెంట్ వారు కూడా అభినందించినారని కలెక్టర్ యొక్క సహాయ సహకారాలతో ఇప్పటివరకు చేసిన సేవలు కంటే మెరుగైనటువంటి సేవలను అందించుట కొరకు పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందని, జిల్లాలో 100% సీసీటీవీలు అమర్చడం జరిగిందని వారి యొక్క చరవతో మరింత మెరుగైన సేవలను ప్రజలకు అందింప చేస్తామని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జంగారెడ్డి గూడెం ాూాా సుస్మిత, ట్రైనీ ఐపీఎస్ జయ శర్మ, ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ హబీబ్ భాష, డిఎస్పీ డి శ్రావణ్ కుమార్, పోలవరం డీఎస్పీ ఎం వెంకటేశ్వర రావు, నూజివీడు డిఎస్పి కె వి వి ఎన్ వి ప్రసాద్, ఏ ఆర్ డీఎస్పీ చంద్ర శేఖర్, ఏ పి. పి లు, ఇన్స్పెక్టర్లు ఎస్సైలు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డును తలపిస్తున్న వైనం

**మమ్మల్ని కాపాడండి మహా ప్రభో అంటూ అధికారులను వేడుకుంటున్న ప్రజలు.**






ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

ఏలూరు పాండురంగ థియేటర్ దగ్గర నుండి చాటపర్రు వంతెన వరకు ఉన్న కాలువలో వ్యర్థాలను వేయడం వల్ల ఇది డంపింగ్ యార్డ్ లేక కాలువల అని అర్థం కాని పరిస్థితిలో అక్కడ ప్రజలు జీవనం సాగిస్తున్నారు. ఈ ప్రాంతానికి కొద్ది దూరంలో ఉన్న మున్సిపల్ అధికారుల అలసత్వమే ఇందుకు ప్రధాన కారణం. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇక్కడ ఈ ప్రాంతం డంపింగ్ యార్డ్ ల తయారయింది. ఇక్కడ ఉన్న ప్రజలకు దోమల బెరడుదా ఎక్కువగా ఉంది అలాగే కాలువ ప్రవహించక దుర్వాసన వస్తుందని, రకరకాల అంటూ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది అని ప్రజలు వేదన వ్యక్తపరుస్తున్నారు. ఈ రహదారి పక్కన ప్రయాణం చేసేవారు ముక్కు మూసుకోవాల్సిందే ఎందుకంటే అక్కడ నుంచే వచ్చే ఆ విధంగా ఉంటుంది. మున్సిపల్ అధికారులుఇప్పటికైనా డంపింగ్ యార్డ్ కానీ డంపింగ్ యార్డ్ను పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

## బాల్య వివాహాలు నిరోధ చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

**ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు**



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ అమరావతి వారి ఆదేశాలు దెందులూరు మండలం గోపాన్నపాలెంలో శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు గుడ్–టచ్, బ్యాడ్–టచ్, బాల్య వివాహాలు నిరోధం చట్టాలుపై ఉమ్మడి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాదు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు మాట్లాడుతూ బాలబాలికలు సమాజంలో అప్రమత్తంగా ఉండా లని, అపరిచిత వ్యక్తులకు కాకుండా తెలిసిన వ్యక్తులు కూడా వేధింపులకు గురి చేస్తున్నారని ఇది బాధాకరం అన్నారు. ప్రతి విద్యా సంస్థలలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై పూర్తి అవగాహన కలిగిం చాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు మనందరిపై ఉందని అన్నారు. బాలికలు ఎదుటి వ్యక్తితో సంభాషించేటపుడు జాగ్రత్తగా వ్యవహరించాలని, వ్యక్తిగత విషయాలను అపరిచితులతో పంచుకోరాదని సూచించారు. అలాగే సెల్ ఫోన్లు ఉపయోగించే టప్పుడు జాగ్రత్త వహించాలని, నేడు సమాజంలో సైబరు నేరాలు పెరిగిపోయాయని అన్నారు. నేటి సమాజంలో బాల్య వివాహాలు సమస్య ఒకటిని, వీటిని నివారించడానికి సమాజంలో ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని సూచించారు. ఎవరి దృష్టికి అయినా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసినను 1098 లేదా 15100 సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి యొక్క పేర్లను వివరాలు గోప్యంగా ఉంచుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ పి.రత్నరాజు, మండల విద్యాశాఖ వరప్రసాదు, హెచ్యం పి.సుభాషిని, పారా లీగల్ వాలంటీరు యం.మోహనరావు, ఉపాధ్యాయులు, నాన్ టీచింగు సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొక్కిరపాడులో పంట నమోదు కార్యక్రమం



ప్రజా భూమిప్రతినిధి – పెదపాడు

పెదపాడు మండలంలోని కొక్కిరపాడు గ్రా మంలో ఏలూరు జిల్లా వ్యవసాయ అధికారి షేక్ హబీబ్ బాషా ఈ పంట నమోదు, నాచురల్ ఫామింగ్ మట్టి నమూనా సేకరణ కార్యక్రమాలను పరిశీలించారు. జిల్లా వ్యవ సాయ అధికారి హబీబ్ భాషా రైతులతో మాట్లాడుతూ తగిన మోతాదులో ఎరువుల వాడకం చేపట్టాలని కోరారు అతి ముఖ్యంగా యూరియాను అధికంగా వాడడం వల్ల చీడ పీడల సమస్యలు అధికమవుతాయని తద్వారా పెట్టుబడి ఖర్చు తెలిపారు. సిఫార్సు మేరకు యూరియా ని వాడడం వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గి నాణ్యమైన పంట దిగుబడులను పొంద వచ్చని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ ఇమామ్ ఖాసీం, అధికారులు పాల్గొన్నారు.

## సామూహికంగా ఎలుకల నివారణతో నష్టాన్ని నివారించండి

**వ్యవసాయ అధికారి అశోక్**



ప్రజాభూమి ప్రతినిధి – కాజులూరు

వరి చేలల్లో పంట నష్టాన్ని కలుగజేస్తున్న ఎలుకల నివారణకు రైతులందరూ సామూహికంగా నివారణ చేపడితే పంట నష్ట బారి నుండి బయటపడవచ్చునని కాజులూరు మండలం వ్యవసాయ అధికారి విత్తనాల అశోక్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం కాజులూరు మండల పరిధిలో గల 21 రైతు సేవా కేంద్రాలలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వి. అశోక్ మాట్లాడుతూ కాజులూరు మండలానికి రాష్ట్ర ప్రభుత్వం వారు 100 శాతం రాయితీ పై ఇచ్చే 84 కేజీల బ్రోమోడయోలోన్ ఎలుకల మందు కేటాయిం చిందని ఆమందును మండలంలో అన్ని రైతు సేవా కేంద్రాలలో ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. రైతులందరూ సామూహికంగా ఎలకల నివారణ చేపడితేనే సమర్థవంతంగా ఎలుకల నివారణ జరుగుతుందని తద్వారా రైతులు ఎలుకల వల్ల కలిగే నష్టాన్ని నివారించ వచ్చునని తెలియజేశారు. ఈ సందర్భంగా బ్రోమోడయోలోన్ మందును ఉపయోగించి ఎలుకల ఎరను తయారు చేసుకునే విధానాన్ని రైతులకు చేసి చూపించారు. కార్యక్రమంలో ఎక్కువ మంది రైతులు పాల్గొని ఎలుకల మందును తీసుకోవడం జరిగిందని అశోక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమశీ లో మండల వ్యవసాయ అధికారి వి.అశోక్, వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, తదితరులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ట్రైకార్ చైర్మన్ బొరగం

ప్రజాభూమి – బుట్టాయగూడెం



అనారోగ్యంతో వైద్య చికిత్స పొందిన పలువురికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన నిధుల చెక్కులను ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పంపిణీ చేశారు. మండలంలోని బుసరాజుపల్లిలో గల నియోజవర్గం తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయంనందు శుక్రవారం జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యవంతమైన వ్యక్తులతోనే ఆనందమయ సమాజం రూపొందుతుందని అన్నారు. ఆరోగ్యవంతమైన వ్యక్తులతోనే అభివృద్ధి సాధించగలం అన్నారు. ప్రతి ఒక్కరరూ శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా జీవించి, జీవితాన్ని సాఫల్యం చేసుకోవాలన్నారు. కుటుంబంలో ఏ ఒక్కరు అనారోగ్యం పాలైనా ఆ ప్రభావం కుటుంబం పై ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు పోతులూరి వెంకటేశ్వరరావు, ఉండవల్లి వెంకట సత్యవతి, దున్నేల్లి శకుంతల, గోపిశెట్టి గోపాలకృష్ణ, రెల్లి వినయ్ బాబు, వర్రీ అప్పారావు, పోతుల చిరంజీవి రావు, షేక్ షబీనా, తాడి సాయిరాం, షేక్ షకీల, కణితి నాగ దుర్గ, సవలం కన్నయ్య, బచ్చల వెంకటేశ్వరరావు, మర్రి రమాదేవి, మేని వీర్రాజులకు రూ. 816555/– చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు,మాజీ మండల పార్టీ అధ్యక్షులు పారెపల్లి నరేష్, ాూవీజ డైరెక్టర్ మరియు జిల్లా అధికారప్రతినిధి జారం చాందిని, మండల ఉపాధ్యక్షులు కేరం వెంకటేశ్వరావు,వాడపల్లి రాధాకృష్ణ,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మనెల్లి బాలు, కొండ్రెడ్డి పూర్ణ, సుదగాని సత్యనారాయణ,పి. వెంకటేశ్వరావు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గతంలో నడిచే ఉపాధి హామీనే కొనసాగించాలి



ప్రజాభూమి – కుకునూరు

కొత్తగా తీసుకొచ్చిన విబి గ్రామ జి స్కీమ్ వల్ల పేదలకు ఎటువంటి ఉపయోగం లేదని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి నాగేంద్రరావు డిమాండ్ చేశారు శుక్రవారం నాడు కుకునూరు మండలం దాచారం కుక్కునూరు నెమలిపేట అర్వపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ యాత్ర దళనాయకులు పి రామకృష్ణ సిఐటియు నాయకులు వై సాయికిరణ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వై నాగేంద్రబాబు మాట్లాడుతూ గతంలో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి కొత్తగా విబి గ్రామ జి పథకాన్ని తీసుకొచ్చారని దీనిలో వ్యవసాయ కార్మికులకు కానీ రాష్ట్రాలకు గాని ఎటువంటి హక్కులు లేవని ఉన్నవి కూడా పాక్షికంగానే ఉన్నాయని తెలిపారు గతంలో కనీసం వందరోజుల పని పేరుతో 50 రోజులన్న వ్యవసాయ కార్మికులకు పేదలకు ఉపాధి లభించేదని ఇప్పుడు కేంద్ర దయాదాక్షిన్యాలపై ఉండేలా చేశారని తెలిపారు ఉపాధి హామీ పథకం వ్యవసాయ పనులకు ఆటంకం అని చెబుతున్నారని అలాంటిదేమీ లేదని అనేక నివేదికలు పరిశోధనలు బయటపెట్టేయని తెలిపారు కూలి రేట్లు పెరిగాయని చెప్తున్నారు అని ఆచరణలో కూలి రేట్లు వేతనాలు తగ్గాయని పేర్కొన్నారు ఉపాధి కల్పనలో ఆలస్యం అయితే గతంలో కేంద్రమే నిరుద్యోగ భృతి చెల్లించాలని ఇప్పుడు ఆ బాధ్యతను రాష్ట్రం మీదకు నెట్టేసారని పేర్కొన్నారు దీనిపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి మాట్లాడటం లేదని ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ కూడా గట్టిగా ప్రశ్నించడం లేదని అన్నారు సెలెక్ట్ కమిటీకి పంపించాలని చెప్పి వైసిపి చేతులు ముడుచుకోనీ కూర్చుందన్నారు రెండు పార్టీలు మోడీని చూసి భయపడుతున్నాయని విమర్శించారు రాష్ట్రంలో ఉన్న మూడు పార్టీలు మోడీతో అనుసరిస్తున్న తీరు వల్ల రాష్ట్రానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు రాబోయే కాలంలో సమస్యల పైన ఫిబ్రవరి 12న జరుగుతున్న జాతీయ సమ్మలో కార్మికులు వ్యవసాయ కూలీలు పేదలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ యాత్రలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి ముత్యాలమ్మ మండల కార్యదర్శి కాసిం నాయకులు దుర్గ పోతురాజు మాధవ్ సిఐటియు నాయకులు షేక్ వలీపాష సురేష్ గిరిజన సంఘం నాయకులు కే ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతిభకు పట్టాభిషేకం వేలిముద్రల నిపుణుడు శ్రీనివాసరావును ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ



ప్రజా భూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

వృత్తి పట్ల నిబద్ధత, అంకితభావం కలిగిన అధికారులే పోలీస్ శాఖకు నిజమైన ఆభరణాలని ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, కొనియాడారు. గతంలో ఏలూరు జిల్లా ఫింగర్ ప్రింట్ యూనిట్లో ఎస్ఐ గా పనిచేసి, ప్రస్తుతం ఇన్స్పెక్టర్గా కాకినాడకు బదిలీ అయిన శ్రీనివాసరావుని ప్రతిభను గుర్తిస్తూ నేడు జిల్లా ఎస్పీ ఘనంగా సత్కరించారు. శ్రీనివాసరావు ఏలూరు జిల్లాలో పనిచేసిన కాలంలో తన వేలిముద్రల విశ్లేషణ నైపుణ్యంతో అనేక క్లిష్టమైన కేసులను ఛేదించడం లో కీలక పాత్ర పోషించారు అని, 100 ఆస్తి సంబంధిత కేసులలో నిందితులను గుర్తించి, నేరస్తుల ఆట కట్టించడంలో కీలకపాత్ర వహించారు అన్నారు. 2024వ సంవత్సరంలో 45 కేసులు, 2025వ సంవత్సరంలో 75 కేసులలో నేరస్తుల అరెస్టుకు తన సాంకేతిక పరిజ్ఞానంతో తోడ్పడినట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శ్రీనివాసరావులో ఉన్న ప్రత్యేక లక్షణాలను ప్రస్తావించారు. బాధ్యతా యుతమైన విధి నిర్వహణ: చెబితే చేసేవారు కొందరైతే, చెప్పకుండానే తమ బాధ్యతను గుర్తించి చేసేవారు ఉత్తములు అని శ్రీనివాసరావు రెండో కోవకు చెందిన అధికారి అని ఎస్పీ ప్రశంసించారు. ఇన్స్పెక్టర్ గా బదిలీపై కాకినాడ వెళ్ళిన శ్రీనివాసరావుకి ఎస్పీ దుశ్శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన ఎన్ సూర్య చంద్రరావు, జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత ఆర్ ఐపీఎస్ వారు ట్రైనింగ్ ఐపిఎస్ జయ శర్మ, ఎస్బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు,డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హబీబ్ బాషా, జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొని శ్రీనివాసరావుని అభినందించారు.

## యువ ఇంజనీర్లు దేశ సేవకు ముందుకు రావాలి.. ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాలలో డిఫెన్స్ కాంక్లేవ్

ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి సమీపంలోని ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం అకాడమీ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్, హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో డిఫెన్స్ కాంక్లేవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నీతి ఆయోగ్ సభ్యుడు, జేఎన్యూ ఛాన్సలర్, మాజీ డీఆర్డీఓ చైర్మన్ డా. విజయకుమార్ సరస్వతి ప్రారంభించి యువ ఇంజనీర్లు రక్షణ రంగంలో తమ ప్రతిభను వినియోగించి దేశ సేవకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డా. డీఎన్ రెడ్డి మాట్లాడుతూ భారత రక్షణ సాంకేతికతను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. డీఆర్డీఓ శాస్త్రవేత్తలు సాంకేతిక ఉపన్యాసాలు అందించగా యంగ్ రీసర్చ్ సైంటిస్టులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, కళాశాల అధికారులు పాల్గొన్నారు.



## మాకు మొదటగా కేటాయించిన ఆర్ అండ్ ఆర్ కాలనీ మాకు ఇప్పించండి

ప్రజాభూమి – కుకునూరు



**కివ్వక గ్రామ నిర్వాసితులు**
**ఎమ్మెల్యే చిర్రీ బాలరాజుకు వినతి**

మండలంలో గల కివ్వక గ్రామం పోలవరం నిర్వాసిత మొదట కాంటూరులో పునరావాసం కల్పించే గ్రామం నిర్వాసిత గ్రామాల ప్రజలకు జంగారెడ్డిగూడెంలో తాడువాయి పంచాయతీలో పోలవరం నిర్వాసితులకు భారీ ఎత్తున అన్ని గ్రామాలకు అక్కడ పునరావస్ కాలనీలు నిర్మిస్తున్నారు అందులో భాగంగా కివ్వక గ్రామానికి మొదటిగా తాడువాయి కాలనీలో ప్రధాన రహదారి పక్కన ఎత్తైన మేరక సమీపంలో కేటాయించి ఆ గ్రామ వాసులకి ఇదే మీ కాలనీ అని కట్టిన గృహాలు చూపారు దానికి కివ్వక గ్రామ నిర్వాసితులు కూడా బావుంది అని ఒప్పుకొని సంతకాలు కూడా పెట్టారు కానీ ఆ తరవాత గత వైసిపి ప్రభుత్వం హయాంలో ఇవ్వకు మొదటి కేటాయించిన కాలినీ ను మార్చి వేరే గ్రామాలకు అప్పగించారు ఈ నిర్ణయంతో కివ్వక గ్రామం నిర్వాసితులు అప్పట్లోనే వ్యతిరేకించి నిరసనలు చేపట్టిన వైసిపియాయంలో అప్పటి వైసిపి నాయకులు అధికారులు వారి మొర ఆలకించలేదు ఇప్పటికీ వారి ప్రయత్నం ఆపకుండా ప్రస్తుతం కూటమి ప్రభుత్వం లో కూడా శుక్రవారం నాడు స్థానిక ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిర్రీ బాలరాజును కలిసి వారు నాకు కేటాయించిన కాలిని మాకు కావాలని ప్రస్తుతం ఇస్తున్న కాలనీ వద్దు అని అది పూర్తిగా ప్రధాన రహదారికి దూరంగా ఉండి బాగా పల్లంగా ఉండటం వల్ల చినుకు పడితే అన్ని కాలనీల నీరు అక్కడికే చేరి చెరువును తలపిస్తుంది అని అందుకే మాకు మొదటిగా చూపిన మా కాలనీ మాకే కావాలి అని ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు ముందు గోడు వెళ్ళబుచ్చుకున్నారు సమస్య విన్న ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు స్పందిస్తూ మీ నిర్వాసితులకు ఎంత ఇచ్చిన అది తక్కువ అవుతుందని మీకు కివాక గ్రామ నిర్వాసితులకు నివాసయోగ్యమైన మంచి కాలనీ ఇప్పించడానికి కృషి చేస్తాను అని కివ్వక గ్రామ నిర్వాసితులకు ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జనసేన ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ జనసేన నాయకులు చల్ల కోటి టిడిపి గ్రామ కన్వీనర్ దండా బత్తుల నరసింహారావు గ్రామస్తులు చిలకాల మల్లయ్య కొల్లు సూర్యారావు కానీనీ దుర్గయ్య లక్ష్మణరావు శ్రీను వెంకటేశ్వరరావు ఇనుముల గోపరాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాభూమి

జనరల్ 14

శనివారం 7, ఫిబ్రవరి 2026


## ఆపదలో ఉన్న వారికి అండగా లైన్స్ క్లబ్ సేవలు



**ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి**

ఆపదలో, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకుంటూ భరోసా కల్పించడం తమ ఎం.వి.డి.ట్రస్ట్ ధ్యేయమని కొవ్వూరు నియోజక వర్గ టీడీపీ నాయకులు, మలకపల్లి సోసైటీ అధ్యక్షులు, ఎం.జె.ఎఫ్.లయన్స్ జొన్నలు గడ్డ సుబ్బరాయ చౌదరి పేర్కొన్నారు. గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలకు ఆర్థికపరమైన భరోసా కల్పించే కార్యక్రమాన్ని మలకపల్లి ఫంక్షన్ హాల్ లో చేపట్టారు. లక్ష్మీ అనే మహిళకు క్రోనిక్ డీసీజ్ గా మారిన స్కిన్ డీసీజ్ తో భాధ పడుతున్న ఆమె కు ఆరోగ్య ఖర్చులకు లక్షరూపాయలను లయన్స్, ఎం.వి.డి.టి కమిటీ అద్వర్యం లో బాధితురాలికి అంద చేశారు. ఆమె కు అవకాశం ఉన్న వారు సహకారం అందించాలని జొన్నల గడ్డ పేర్కొన్నారు. అలాగే గ్రామానికి చెంది, భర్త ఆటో యాక్సిడెంట్ కు గురై న భర్త తో కుటుంభం పోషణ లేక వైద్యం చేయించు కోలేక ఇబ్బంది పడుతున్న పట్నాల వీర నాగ లక్ష్మీ కి పది వేల రూపాయలు అందచేశారు. కాగా ఆమెకు మరో ఆరువేల రూపాయలు అందించేందుకు మానవత తాళ్లపూడి శాఖ ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమం లో జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరితో పాటు, ఎం.వి.డి.టి ప్రతినిధి మార్ని రామ్మూర్తి, మద్దిపాటి ప్రకాశం, సర్పంచ్ రాపాక రాజేశ్వరి, ఉప సర్పంచ్ మద్దిపాటి రామారావు, తాళ్లపూడి లయన్స్ క్లబ్ చైర్మన్ నామన పరమేశ్వరరావు, జోన్ చైర్మన్ యనమదల సుబ్రహ్మణ్యం, చెరుకూరి వెంకట్రావ్, మానవత తాళ్లపూడి అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్, మలకపల్లి కి చెందిన నాయకులు పాల్గొన్నారు.

## కిమ్స్‌లో పాత్రికేయులును పరామర్శించిన పాత్రికేయులు బృందం

**ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం**

గుండె పోటుకు గురై అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విలేకరి వాకపల్లి వెంకన్న (లాడెన్ )ను పలువురు పాత్రికేయులు బృందం పరామర్షించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని తన కుటుంబానికి ధైర్యం చెప్పారు, ఆరోగ్య విషయంలో హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడుతామని ఆధర్యం పడవద్దని కష్టకాలంలో ఆదు కుంటామని ఈ సందర్భంగా తెలిపారు. గౌరవాధ్యక్షులు ఆంధ్రప్రభ బ్యూరో ఇంచార్జ్ మండేల బాబి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు. కే సత్యనారాయణ. వైకె టీవీ స్పెషల్ కరస్పాం డెంట్ దొమ్మేటి వెంకట్, మెగా 9 రిపోర్టర్ ఆసు భరత్ రామ్, మెట్రో టీవీ స్టాప్ రిపోర్టర్ పచ్చిమల్ల విజయ్, బిగ్ టీవీ రిపోర్టర్ మట్టపర్తి రమేష్. మిత్రా శ్రీనివాస్, గిడ్ల శ్రీను,గంటి శ్రీధర్, వెంకటేశ్వర కాలేజ్ అధినేత కరాటం ప్రవీణ్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## రేపటి నుండి ఇర్రిపాకలో కన్నుల పండుగగా జరగనున్న కళ్యాణ మహోత్సవాలు

### కళ్యాణ ఏర్పాట్లలో నిమగ్నమైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### హాజరై భక్తులు కనులారా తిలకించాలని ఎమ్మెల్యే నెహ్రూ పిలుపు



**ప్రజా భూమి ప్రతినిధి–జగ్గంపేట**

కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఈ నెల 7 ,8 ,9 తేదీలలో జరప తల పెట్టిన దైవ కార్యక్రమాల్లో భాగంగా నేటి నుండి అనగా శనివారం సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి కళ్యాణం,ఆదివారం ఉదయం సామూహిక సత్యదేవుని వ్రతాలు,సాయంత్రం 6గంటల నుండి శ్రీ సత్యదేవుని కళ్యాణం,సోమవారం సాయంత్రం 6 గంటల నుండి శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారి మహోత్సవములకు భక్తులు భారీగా హాజరై కనులారా తిలకించాలని జగ్గంపేట శాసనసభ్యులు,టిటిడి బోర్డు మెంబెర్ జ్యోతుల నెహ్రూ యావన్మంది భక్తులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ తన స్వగ్రామైన ఇర్రిపాకలో ఏలేరు నది తీరాన సుమారు 8 ఎకరాల ప్రాంగణంలో స్వామి వార్ల దివ్య కళ్యాణానికి ప్రసిద్ధ వేదపండితులు వస్తున్నారని,ఈ కళ్యాణ కార్యక్రమాలు ఎంతో భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుగుతాయన్నారు

# బీసీల సంక్షేమానికి, మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

- మంత్రి కందుల దుర్గేష్
- డి.ముప్పవరంలో రూ. 20 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనం ప్రారంభం
- నిర్మాణంలో ఉన్న బీసీ కమ్యూనిటీ హాల్ పనుల పరిశీలన
- మహిళలు, బీసీల ఆర్థిక ప్రగతియే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని వెల్లడి



**ప్రజా భూమి ప్రతినిధి–నిడదవోలు**

కూటమి ప్రభుత్వం బీసీల సంక్షేమానికి, మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శుక్రవారం నిడదవోలు రూరల్ మండలం డి.ముప్పవరం గ్రామంలో ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.
తొలుత పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో డి.ముప్పవరం గ్రామంలో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన మహిళా స్వయం సహాయక సంఘాల సమాఖ్య భవనాన్ని మంత్రి దుర్గేష్ కొబ్బరికాయ కొట్టి ఘనంగా ప్రారంభించారు. అనంతరం భవనాన్ని పరిశీలించి, డ్వాక్రా మహిళలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ప్రభుత్వం మహిళల ఉపాధికి, ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తోందని తెలిపారు. అనంతరం అదే గ్రామంలో రూ. 25 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బీసీ కమ్యూనిటీ హాల్ పనులను మంత్రి దుర్గేష్ స్వయంగా పరిశీలించారు. నిర్మాణ నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, పనులను అత్యంత వేగంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. బీసీలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు. పర్యటనలో భాగంగా మంత్రి స్థానిక చెరువును సందర్శించారు. చెరువు పరిస్థితిని గమనించి, దాని ఆధునికీకరణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్ఎంసి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6 నుంచి మార్చి 6 వరకు 'స్వచ్ఛోత్సవ్' కార్యక్రమాలు

## గోడప్రతులను ఆవిష్కరించిన మంత్రి కందుల దుర్గేష్

**ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం**

నగర ప్రజలందరూ సమిష్టి కృషితో స్వచ్ఛ రాజమహేంద్రవరం కలను సాకారం చేసుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరితో కలిసి రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'రాజమహేంద్రవరం స్వచ్ఛోత్సవ్' కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ మరియు బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 6 నుంచి మార్చి 6 వరకు నెల రోజులపాటు రాజమహేంద్రవరం నగరపాలక



సంస్థ చేపట్టనున్న స్వచ్ఛత, అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. నగర ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం కల్పించే దిశగా వారానికో లక్ష్యాన్ని నిర్దేశించుకుని కార్యాచరణ రూపొందించడాన్ని ప్రశంసించారు. మొదటి వారం 'సంకల్ప్ సపథ్', రెండో వారం 'ప్లాస్టిక్ ఫ్రీ క్రూసేడ్', మూడో వారం 'ది యూత్ ఫర్ వేస్ట్ మూవ్‌మెంట్', నాల్గవ వారం 'ది శానిటేషన్ షీల్డ్ సిరీస్', ఐదవ వారం 'ది గ్రాండ్ ఫినాలే ఫెస్టివల్' కార్యక్రమాల ద్వారా స్వచ్ఛత ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.

# రాష్ట్రంలో సరికొత్త సాంకేతిక విప్లవానికి శ్రీకారం

## కేంద్రమంత్రితో కలిసి 'క్వాంటం వ్యాలీ'కి రేపు సీఎం చంద్రబాబు శంకుస్థాపన

**ప్రజాభూమి ప్రతినిధి–అమరావతి**

భారతదేశ భవిష్యత్ సాంకేతిక రంగాన్ని మలుపుతిప్పే చారిత్రక ఘట్టానికి అమరావతి శనివారం వేదికగా నిలవనుంది. ప్రపంచ క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో రూపొందించిన 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి పునాదిరాయి పడుతోంది. దీని ద్వారా భారతదేశం క్వాంటమ్ విప్లవానికి నాయకత్వం వహించే అవకాశం రాష్ట్రానికి రానుంది. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖా మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెం గ్రామంలో 'క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. దీని కోసం ప్రభుత్వం 50 ఎకరాలు కేటాయించింది. మధ్యాహ్నం 2.45 గంటలకు క్యాంప్ ఆఫీస్ నుంచి ముఖ్యమంత్రి బయలుదేరి 3.00 గంటలకు ఉద్దండరాయునిపాలెం చేరుకుంటారు. సాయంత్రం 6.00 గంటల వరకు జరిగే క్వాంటమ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని, అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తారు.

**రాష్ట్రానికి, దేశానికి మైలురాయి**

అమరావతిలో రూపుదిద్దుకుంటున్న క్వాంటమ్ వ్యాలీ రాష్ట్రానికి, దేశానికి మైలురాయిగా నిలవనుంది. భారతదేశపు మొదటి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతికి తీసుకురావడానికి ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టి సంస్థలు కీలకంగా వ్యవహరిస్తున్నాయి. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, క్వాంటమ్ సెన్సార్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్‌కేర్, ఫైనాన్స్ వంటి కీలక రంగాల్లో పరిశోధన, ఆవిష్కరణలు, ఉత్పత్తి, నైపుణ్యాభివృద్ధికి ఇక్కడ చోటు దక్కనుంది. ప్రపంచంలోనే అత్యాధునిక క్వాంటమ్ హబ్‌ల సరసన అమరావతిని నిలపాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్టును ముఖ్యమంత్రి చంద్రబాబు తలపెట్టారు. క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుతో ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాలు, గ్లోబల్ టెక్నాలజీ సంస్థల పెట్టుబడులు, స్టార్టప్ ఎకోసిస్టం విస్తరణ, లక్షలాది యువతకు నైపుణ్య శిక్షణ, పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు సాధ్యం కావాలని ముఖ్యమంత్రి ఆశిస్తున్నారు.

**సామాన్యుడికి ఎంతో ఉపయోగం**

క్వాంటమ్ టెక్నాలజీతో సామాన్యుడి జీవితంలో మార్పు వస్తుంది. క్వాంటమ్ టెక్నాలజీ ద్వారా ఫార్మా రంగంలో పరిశోధనలు వేగవంతం కావడం, వ్యాధుల నిర్ధారణ మెరుగుపడడం, వ్యవసాయంలో వాతావరణ అంచనాలు, నీటి వినియోగం, దిగుబడి అంచనాలు కచ్చితత్వంతో ఉండడం, బ్యాంకింగ్–డిజిటల్ లావాదేవీల భద్రత పెరగడం వంటి అనేక ప్రయోజనాలు సామాన్య ప్రజలకు అందనున్నాయి. ఆగస్టు నాటికి క్వాంటమ్ వ్యాలీ భవనం సిద్ధం చేసి, డిసెంబర్ కల్లా క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. సిలికాన్ వ్యాలీ ఐటీ విప్లవానికి నాయకత్వం వహించినట్లే..., అమరావతి క్వాంటమ్ వ్యాలీ ప్రపంచంలోని బోస్టన్, సింగపూర్, షాంఘై వంటి క్వాంటమ్ కేంద్రాలతో సమానంగా నిలుస్తుంది. భవిష్యత్‌లో అమరావతి క్వాంటమ్ కంప్యూటర్ల తయారీకి ప్రపంచ కేంద్రంగా మారుతుంది.

# గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్ మెంట్ అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష

- వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్,ఇతర అభివృద్ధి పనులు వేగవంతం చేయడంపై సమీక్ష
- జీవీఎంసీ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై చర్చించిన మంత్రి
- వెలంపేట మురికివాడలో నివసిస్తున్న 177 మందికి ఇళ్లు నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మంత్రి
- విశాఖపట్నం సమగ్ర నీటి రక్షణ ప్రణాళికపై చర్చించిన మంత్రి నారాయణ

**ప్రజాభూమి ప్రతినిధి–అమరావతి**

విశాఖపట్నం పూర్ణా మార్కెట్ సమీపంలో ఉన్న వెలంపేట మురికివాడ బాధితులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది...ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో పురపాలక శాఖ మంత్రి నారాయణ ఇటీవలే ఈ మురికివాడలో పర్యటించి అక్కడ నివసిస్తున్న వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు...తాము ఇళ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని...తమకు ఇళ్లు కట్టించాలని వారు కోరారు...దీంతో వెలంపేటలో నివసిస్తున్న 177 కుటుంబాలకు ఇళ్ల నిర్మాణానికి మంత్రి నారాయణ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు..అయితే ఇళ్ల నిర్మాణంలో ఆర్థిక పరమైన అంశాల్లో ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నారు. అమరావతిలోని మున్సిపల్ శాఖ ప్రధాన కార్యాలయంలో గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్,విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్ మెంట్ అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష చేసారు..ఈ సమీక్షకు టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత,జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్,వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్,ఇతర అధికారులు హాజరయ్యారు. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్ నోటిఫికేషన్ ఇప్పటికే విడుదల చేసి ప్రజల నుంచి అభ్యంతరాలు,సూచనలు తీసుకున్నారు..పెద్ద ఎత్తున వచ్చిన సూచనలతో మరోసారి నోటిఫికేషన్ విడుదల చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు..మాస్టర్ ప్లాన్ లో మొత్తం 15 రోడ్లు నిర్మించాల్సి ఉండగా...మొదటి దశలో 7 రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు విశాఖపట్నంలో కైలాసగిరి, కంభాలకొండ, జూపార్క్ లను కలిపి టూరిజం సర్క్యూట్ గా అభివృద్ధి చేయడంపై చర్చించారు...టూరిజం శాఖ అధికారులతో కలిసి పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాలని మంత్రి నారాయణ వీఎంఆర్డీఏ కమిషనర్ కు సూచించారు...వీఎంఆర్డీఏ పరిధిలో అక్రమ భవనాలు,లే అవుట్ల ను క్రమబద్ధీకరించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు...అలాగే పీపీపీ విధానంలో చేపట్టే ప్రాజెక్ట్ లపైనా మంత్రి చర్చించారు...వీఎంఆర్డీఏ,జీవీఎంసీ అధికారులు సమన్వయంతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలని మంత్రి నారాయణ అధికారులకు సూచించారు. మరో వైపు విశాఖ పూర్ణామార్కెట్ సమీపంలోని వెలంపేట మురికివాడలో నివసిస్తున్న 177 మందికి ఇళ్లు నిర్మించేందుకు మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు...ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ప్లాన్ ను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంత్రికి వివరించారు...విశాఖపట్నం సమగ్ర నీటి రక్షణ ప్రణాళికపై కూడా ఈ సమావేశంలో మంత్రి నారాయణ అధికారులతో చర్చించారు..విశాఖపట్నం చుట్టుపక్కల పరిశ్రమలకు నీటి సరఫరాకు ఇప్పటికే డీపీఆర్ లు సిద్ధం చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడంతో పాటు ఆర్థికంగా కూడా బలోపేతం కావడంపై జీవీఎంసీ,వీఎంఆర్డీఏ దృష్టి పెట్టాలని మంత్రి నారాయణ అధికారులకు సూచించారు.

# గోదావరి పుష్కరాలను విజయవంతం చేయాలి

- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌లి
- రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లో గోదావరి పుష్కరాల సన్నద్ధతపై తొలి ప్రాథమిక సమీక్ష
- కుంభమేళా తరహాలో 'టెంట్ సిటీలు', 'హోమ్ స్టే'ల ఏర్పాటుకు ప్రాధాన్యత
- ఏ ఘాట్‌లో స్నానం చేసినా పుణ్యఫలం ఒకటే -- భక్తులలో అవగాహన కల్పించాలని నిర్ణయం
- రూ. 97 కోట్లతో 'అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు' పనులు వేగవంతం చేస్తున్నామని వెల్లడి

**ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం**

సమిష్టి కృషితో 2027 జూన్ 26న ప్రారంభమై 12 రోజులపాటు కొనసాగి జులై 7న ముగిసే గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా, విజయవంతంగా నిర్వహించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కలెక్టరేట్ కార్యాలయంలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ప్రజాప్రతినిధులు, అధికారులతో ఆయన ప్రాథమిక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. జనవరి 23న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అమరావతిలో జరిగిన కేబినెట్ సబ్ కమిటీ భేటీకి అనుసంధానంగా ఈ రోజు జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పుష్కరాల నిర్వహణలో పోలీస్, మున్సిపల్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, త్వరలోనే జిల్లా అధికారులతో పాటు హెచ్ వోడీలను కూడా భాగస్వామ్యం చేస్తూ పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధం చేస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు. పుష్కరాలపై సమగ్ర పర్యవేక్షణ తప్పనిసరి అని సూచించారు.భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక టెంపుల్ సర్క్యూట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. నవ జనార్ధన పారిజాతం (వైష్ణవ ఆలయాలు), ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాలను అనుసంధానిస్తూ పర్యాటక ప్యాకేజీలు రూపొందిస్తామన్నారు. పాపికొండల పర్యాటకాన్ని కూడా ఇందులో భాగం చేస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు.కోట్లాది మంది భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కుంభమేళా తరహాలో అత్యున్నత ప్రమాణాలతో 'టెంట్ సిటీలు' ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు 'హోమ్ స్టే' పాలసీని ప్రోత్సహిస్తున్నామని, ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాల్లోని మండువా లోగిళ్లకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.గోదావరి పరివాహక ప్రాంతంలో ఎక్కడ స్నానం చేసినా పుణ్యఫలం లభిస్తుందని, ఒకే ఘాట్ వద్ద రద్దీ పెరగకుండా ప్రముఖ ప్రవచన కర్తలు చాగంటి కోటేశ్వరరావు, గరికపాటి నరసింహారావు ల ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తామన్నారు.కేంద్ర ప్రభుత్వ శాస్కి స్కీమ్ క్రింద రూ. 97 కోట్లతో చేపట్టిన అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు పనులు పుష్కరాల నాటికి పూర్తి చేస్తామన్నారు. ఇందులో భాగంగా పుష్కర్ ఘాట్ అభివృద్ధి, హేవలాక్ వంతెన ఆధునికీకరణ, బ్రిడ్జిలంక వద్ద వాటర్ స్పోర్ట్స్, కడియంలో ఎక్స్ పీరియన్స్ సెంటర్, నిడదవోలు కోటసత్తెమ్మ ఆలయ అభివృద్ధి, శెట్టిపేట వద్ద బోట్ షికారు పనులు వేగవంతం చేస్తామన్నారు. రోడ్ల కనెక్టివిటీ పెంపు కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో సుమారు రూ. 1000 కోట్లకు పైగా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. శాంతి భద్రతల విషయంలో ఎస్పీ నరసింహ కిషోర్ కు తగిన సూచనలు చేస్తూ, పార్కింగ్ స్థలాల ఎంపికపై దృష్టి సారించాలన్నారు.సమీక్షా సమావేశంలో ఎమెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే లు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, వేగుళ్ళ జోగేశ్వర రావు, బత్తుల బలరామకృష్ణ, జ్యోతుల నెహ్రూ, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డి నరసింహ కిషోర్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, ఆర్డీవోలు రాజమహేంద్రవరం కే. భాస్కర్ రెడ్డి (ఇంచార్జి) , కొవ్వూరు రాణి సుస్మిత, కార్పొరేషన్ డైరెక్టర్లు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు

